بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ


దైవ ఏకత్వం

సంపాదకులు:
సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు:
ముహమ్మద్ అక్బర్


వార పత్రిక
# బదర్
ఖాదియాన్

Weekly
**BADAR** Qadian

సంపుటి
5
సంచిక
52-53
వార్షిక చందా
500/- రూ॥


24-31 డిసంబర్ 2020 | 24-31 ఫతహ్ 1399 హి|జ్రి శంసీ | 8-15 జమాదిఉల్ అవ్వల్ 1442 హి|జ్రి ఖమ్రి


## అల్లాహ్ తాలా




قُلِ ادۡعُوا اللّٰہَ اَوِ ادۡعُوا الرَّحۡمٰنَ ؕ اَیًّامَّا تَدۡعُوۡا فَلَہُ الۡاَسۡمَآءُ الۡحُسۡنٰی (బనీఇస్రాయీల్ :111)

నీవు ఇట్లనుము: "మీరు అల్లాహ్‌ను గాని, రహమాన్‌ను గాని పిలువుడు. ఏ నామముతో మీరు పిలిచినను అన్ని మంచి నామములు అతనివే."






దివి: 9 ఆగష్టు 2020న నిర్వహించిన జల్సా సాలాన ఇంగ్లాండ్ నందర్భమున వేదికపై ఆశీనులైన మరియు దుఆ చేస్తున్న హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్.



దివి: 9 ఆగష్టు 2020న నిర్వహించిన జల్సా సాలాన ఇంగ్లాండ్ నందర్భమున సభికులను ఉద్దేశించి హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ప్రసంగిస్తున్న దృశ్యం.



దివి: 15 డిసంబర్ 2019 నాడు ఇంగ్లాండ్‌కు చెందిన జామిఅ అహ్మదియ్య విద్యార్థులతో హుజూర్ అన్వర్ గారి సమావేశ దృశ్యం.



దివి: 31 అక్టోబర్ 2020 నాడు ఇండోనేషియాకు చెందిన జామిఅ అహ్మదియ్య విద్యార్థులకు హుజూర్ అన్వర్ ఆన్‌లైన్ ద్వారా బోధనలు చేస్తున్న దృశ్యం.



దివి: 12 సెప్టెంబర్ 2020 నాడు ఆస్ట్రేలియాకు చెందిన మజ్లిస్ ఆమిలా మరియు ఖుద్దాముల్ అహ్మదియ్య ఖాయిదీన్‌లతో హుజూర్ అన్వర్ ఆన్‌లైన్ సమావేశ దృశ్యం.



దివి: 25 అక్టోబర్ 2020 నాడు మారిషెస్‌కు చెందిన మురబ్బీలు మరియు జాతీయ స్థాయి కార్యనిర్వాహక సభ్యులు మరియు ఉపశాఖల సభ్యులతో హుజూర్ అన్వర్ ఆన్‌లైన్ సమావేశ దృశ్యం.

EDITOR: SYED RASOOL NIYAZ

SUB-EDITOR: MUHAMMAD AKBAR
Mobile: +9199486 92101

e-mail : badarqadian@gmail.com
www.alislam.org/badr

REGISTERED WITH THE REGISTRAR OF THE NEWSPAPERS FOR INDIA AT NO PUNTEL/2016/68817

Weekly BADAR Qadian

వార పత్రిక బదర్ ఖాదియాన్

Qadian - 143516 Distt. Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2020-2022 Vol-5 Thursday 24-31 December, 2020, Issue No. 52-53

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
SUBSCRIPTION
ANNUAL: Rs.500/-

**సయ్యదినా హ్రజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఒక దైవ ప్రవచన కథనము ఆధారముగా అల్లాహ్ తాలా విశిష్టతల ప్రత్యేకతను గూర్చి ఈ విధముగా తెల్పుచున్నారు:**

హ్రజ్రత్ అబూజర్ రజియల్లాహు తాలా అన్హు ఇలా ఉల్లేఖించారు: ఆc హ్రజ్రత్ సల్ల ల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ తాలాను ఆధారము చేసికొని అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినట్లుగా వివరించారు: ఓ నా దాసులారా! మీపై మీరు దౌర్జన్యం చేసుకోవడాన్ని నేను నిషేదించాను. నేను సన్మార్గమును చూపవనంత వరకు మీరందరు దుర్మార్గంలో నడుచువారే. కావున మీరు స న్మార్గం కొరకు నన్ను యాచించండి, నేను మీకు సన్మార్గమును చూపెదను. ఓ నా దాసులారా! నేను ధనధాన్యములను అనుగ్రహించనంత వరకు మీరందరు ఆకలితో అలమటించువారే, కావున ధనధాన్యములు కావాలని మీరు నన్నే యాచించండి, నేను తప్పకుండా మీకు ధనధాన్యములను అనుగ్రహిస్తాను. ఓ నా దాసులారా! నేను మీకు వస్త్రములు అందించనంత వరకు మీరందరు నగ్నులుగానే ఉంటారు. కావున వస్త్రముల కొరకు కూడ మీరు నన్నే యాచించండి, నేను మీకు వస్త్రములను ప్రసాదిస్తాను. ఓ నా దాసులారా! మీరు రాత్రింభవళ్ళు తప్పులు చేసిన కూడ నే ను వాటిని క్షమించగలను. కావున మీరు నా నుండే క్షమాపణలు కోరుకోండి, ఫలితముగా నేను మిమ్ములను క్షమిస్తాను. ఓ నా దాసులారా! మీరు నాకు ఎదైన నష్టాన్ని చేకూర్చలని నిశ్చయించుకున్నను మీరు నాకు ఎలాంటి నష్టాన్ని చేకూర్చలేరు. మీరు నాకు ఏదైన లాభమును చేకూర్చాలని భావించినను మీరు నాకు ఎ లాంటి లాభమును చేకూర్చలేరు. ఓ నా దాసులారా! ఒకవేళ మీరందరు, మీ పూర్వికులు, మీ రాబోవు తరాలవారు మానవులు, జిన్నాతులు అందరు అత్యున్నత స్థాయి ధార్మికులుగా, నిష్టావరులుగా మారినను, లేక మీ అందరిలో అత్యున్నత ధార్మికత గల వ్యక్తి స్థాయికి చేరుకున్నను నా అధికారంను ఒక్క అణువంత కూడ పెంచలేరు. ఓ నా దాసులారా! ఒకవేళ మీరందరు, మీ పూర్వికులు, మీ రాబోవు తరాలవారు మానవులు, జిన్నాతులు అందరు దుష్టులుగా, దుర్మార్గులుగా మారిపోయినను నా అధికారంను ఒక్క అణువంత కూడ తగ్గించలేరు. ఓ నా దాసులారా! ఒకవేళ మీరందరు, మీ పూర్వికులు, మీ రాబోవు తరాలవారు మానవులు, జిన్నాతులు అందరు ఒక మైదానంలో ఏకమై, మీ మీ అవసరాలను గూర్చి నన్ను యాచించినను నేను మీలో ప్రతి ఒక్కరి అవసరాలన్నింటిని తీర్చివేసినను సముద్రములో సూదిని ముంచి బయటికి తీసినచో సూది బె జ్జంలో వచ్చిన నీటిచుక్కంత తగ్గుదల కూడ నా ఖజానలో రాదు.

(ముస్లిం కితాబుల్ బిర్రు వస్సిల్లతి బాబ్ తహ్రీమి జ్జుల్మి)

## నిజమైన దైవ ఏకత్వం:

హ్రజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పుచున్నారు:

“దేవుడు మన నుండి కోరుకుంటున్న మరియు మనకు మోక్షమార్గముగా నిలచిన నిజమైన దైవ ఏకత్వం ఏమిటనగా, మీ వ్యక్తిత్వంలోని అన్ని రకాల అన్యారాధనలు అనగా విగ్రహాలు, మానవులు, సూర్య చంద్రులు, స్వార్థం, వ్యూహాలు, ఎత్తుగడలు, మోసాలు, దగాల వంటి వాటి నుండి దేవున్ని పరమ పవిత్రుడి గా భావించాలని గుర్తుంచుకోవాలి. అంతేగాకా అతనికి భిన్నముగా ఇతరులను సర్వశక్తివంతులుగా, ధనధాన్యములను అనుగ్రహించువాడిగా, గౌరవనీయుడిగా భావించకూడదు. అంతేగాకా దేవున్ని కించపర్చు విధముగా వ్యవహరించ కూడదు. ఇతరులే పూర్తి స్థాయి సహాయకులు, సన్నిహితులని భావించకూడదు. రెండవ విషయమేమనగా, మీ ప్రేమాభివానాలను కేవలం దేవునికే అంకితం చేయాలి. మీ ఆరాధనలు దేవునికే ప్రత్యేకమైపోవాలి. మీ భక్తి శ్రద్ధలు, మీ నమ్మకాలు, విశ్వాసాలు, మీ భయాందోళనలు అన్ని దేవునిపై మాత్రమే ఉండాలి. అదే విధముగా ఈ మూడు రకాల ప్రత్యేకతలు లేనిచో దైవ ఏకత్వం సంపూర్ణం కాజాలదు. వాటిలో ప్రథమం: ఉనికి పరమైన దైవ ఏకత్వం అనగా దేవుని ఉనికి ముందు ఇతర ఉనికిలన్నియు అస్థిత్వ రహితమని భావించడం. సకల అస్థిత్వాలు వినాశనమయ్యేవే అని, వాస్తవరహితమని భావించవలెయును. రెండవది విశిష్టతల పరమైన దైవ ఏకత్వం: అనగా సంరక్షణ మరియు ఆరాధన విశిష్టతలు కేవలం దేవునికి తప్ప మరెవరికి ఆపాదించకూడదు. బాహ్యముగా కనిపించు పోషణ మరియు అనుగ్రహ మాధ్యమాలు కూడ అతని వ్యవస్థీకృత భాగములుగానే విశ్వసించవలెయును. మూడవది ప్రేమా, స్వచ్ఛత, స్వాభిమాన పరమైన దైవ ఏకత్వం: అనగా అభిమానం మరియు సాన్నిహిత్య పరంగా ఇతరులను దేవునికి సాటిగా చేయకూడదు. ఇతరులలోనే లీనమై పోకూడదు.

(సిరాజొద్దీన్ ఈసాయికే చార్ సవాలోంకే జవాబ్, రుహాని ఖజాయిన్ సంపుటి 12, పుట 349)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Hafiz Syed Rasool Niyaz

సత్పురుషుల నాయకుడు,అరబ్ దేశ తేజస్సు ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించారు. వీరే గాకుండా ఇంకా అనేక మంది సత్పురుషులు వివిధ సమయాలలో, వివిధ ప్రాంతాలలో అవతరించారు. వారందరు ముక్తకంఠంతో దేవుడు అనేవాడు ఒకడు ఉన్నాడు అని సాక్ష్యమిచ్చారు. కేవలం సాక్ష్యమివ్వడమే గాకుండా మేము అతనిని చూశాము, అతనితో సంభాషించాము అని కూడ ప్రకటించారు.

అదే విధముగా పవిత్ర ఖుర్ఆన్ ద్వారా తెలియునదేమనగా, స్వయముగా మానవ స్వభావం కూడ దైవ ఉనికికి ఒక నిదర్శనం. ఎందుకనగా కొన్ని పనులను మానవ స్వభావం చేయుటకు ఏ మాత్రం అంగీకరించదు. ఉదా॥ తల్లి, చెల్లి, కూతురు వంటి వారి పట్ల నిసిగ్గుగా వ్యవహరించడం, మలిన, విసర్జనాల నుండి దూరంగా ఉండడం వంటివి. ఇవియే గాకా ఒక నాస్తికుడు కూడ అబద్ధమాడుటకు దూరంగా ఉంటాడు, ఎందుకు?. పాపాల నుండి దూరముగా ఉండడం, వాటిని గూర్చి సంభాషించకుండా ఉండటానికి గల కారణం తమ కంటే ఉన్నతమైన ఒక అస్థిత్వానికి సమాధానం ఇవ్వవలసి ఉంటుందనే భయం అతని హృదయంలో ఉండడం వలనే. కావున అతడు బహిర్గముతగా దేవున్ని తిరస్కరించినప్పటికి లోన భయపడుతుంటాడు. ఇవన్నియు కూడ ఒక ఆధారమే. అదే విధముగా దైవ ఉనికికి మరొక ఆధారమేమనగా, ప్రతి పనికి ఒక కర్త ఉంటాడు.

సాధారణముగా చెప్పుకొను విషయమేమనగా, ఒక నాస్తికుడు ఒక నిరక్ష్యరాస్యుడిని దేవుడు ఉన్నాడని నీవు ఎలాచెప్పగలవు? అని ప్రశ్నించగా, ఆ నిరక్ష్యరాసుడు అడవిలో ఒంటెల పేడ పడిఉన్నచో దానిని చూసి అక్కడి నుండి ఒంటె వెళ్ళినది అని అర్థం చేసుకోగలము, అలాంటప్పుడు ఇన్ని రకాల ప్రాణులను చూసి కూడ వీటిని సృష్టించినఒక సృష్టికర్త ఉన్నాడని ఎందుకు అర్థం చేసుకోలేము అని సమాధానం ఇచ్చాడు. నిజానికి ఈ సమాధానం ఎంతో అమూల్యమైనది, మానవ స్వభావానికి హత్తుకునేలా ఉన్నది.

కొందరు ఈ సృష్టి యాదృశ్చికముగా వెలుగులోకి వచ్చిందని భావిస్తుంటారు. అందుకు అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లోని అల్ ములక్ అధ్యాయపు 2 నుండి 5 సూక్తులలో సమాధానం ఇచ్చాడు. యాదృశ్చికముగా వెలుగులోకి వచ్చే ఏ అంశంలో కూడ ఒక క్రమబద్ధత, ఒక వ్యవస్థ ఉండదు, అన్ని అసంబద్ధముగానే ఉంటాయి. రాజ్యాల సవరణకు వేలాది మంది నిపుణులు రాత్రింభవళ్ళు శ్రమిస్తూనే ఉంటారు. అయినా కూడ వారు చేసే చిన్నపాటి తప్పిదము వలన పెద్ద పెద్ద సామ్రాజ్యాలే భయంకరమైన నష్టాన్ని చవిచూస్తాయి. కొన్ని సందర్భాలలో ఆ సామ్రాజ్యాలే నేలకూలిపోతాయి. అలాంటప్పుడు మరి ఈ సృష్టిలోని వ్యవస్థ ఎందుకు పొరపాట్లు చేయడం లేదు. వాస్తవమేమనగా, ఈ లోకానికి ఒక సృష్టి కర్త ఉన్నాడు. అతడు సర్వజ్ఞనుడు, సర్వాధికారి, వైభవోపేతుడు. ఒకవేళ అతడు లేనిచో ఈ వ్యవస్థ కొనసాగేది కాదు.

మరల పవిత్ర ఖుర్ఆన్ ద్వారా తెలియునత్యమేమనగా దైవ తిరస్కరులు ఎల్లప్పుడు అవమానించ బడుతారు, నాశనమైపోతారు. దైవ తిరస్కరులు ఏ విధముగా అవమానించబడుతారు, ఎలా నాశనమైపోతారో తెలియ జేయుటకు ఫిర్ఔన్‌యే ఒక గొప్ప నిదర్శనం.

దైవ ఉనికిని ఆమెదింపజేయుటకు అన్ని దేశాలలో దైవ జనులు అవతరించారు. వారిని వ్యతిరేకించినంతగా మరెవరిని కూడ ఈ ప్రపంచీకులు వ్యతిరేకించలేదు. కాని ఈ ప్రపంచీకులు వారిని వ్యతిరేకించి ఏమి సాధించారు?. అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధముగా తెల్పుచున్నాడు: وَمَنْ يَّتَوَلَّ اللّٰهَ وَرَسُوْلَهٗ وَالَّذِيْنَ اٰمَنُوْا فَاِنَّ حِزْبَ اللّٰهِ هُمُ الْغٰلِبُوْنَ (మాఇదాఅ: 57). అనగా అల్లాహును అతని ప్రవక్తను విశ్వాసులను మిత్రులుగా చేసుకొనువారు అల్లాహ్ వర్గీయులే, వారు తప్పక జయమును పొందుతారు.

మరల పవిత్ర ఖుర్ఆన్ ద్వారా తెలియునదేమనగా, అల్లాహ్ తాలా దుఆలను స్వీకరిస్తాడు. దుఆల స్వీకరణ కూడ తనతో పాటు ఒక నిదర్శనంను కల్గిఉంటుంది. కావున మన ప్రియతమ ప్రవక్త దానులు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం దైవ ఉనికి నిదర్శనం కొరకు ఒక గొప్ప ఆధారముగా ఈ క్రింది ప్రక్రియను ప్రవేశపెట్టారు. అనగా తీవ్ర అనారోగ్యానికి గురి అయినా కొందరు రోగులను ఎంచుకొని వారిని పంచుకోవాలి. వారిలో కొందరికి డాక్టర్లు చికిత్స చేస్తారు, మరి కొందరి స్వస్థత కొరకు నేను దుఆలు చేస్తాను. ఆ తరువాత ఏ రోగులు పూర్తి స్థాయిలో స్వస్థత పొందారో పరీక్షించి చుద్దాం అని పిలుపునిచ్చారు. ఇలాంటి పరీక్షలో ఏమైన సం దేహాలు ఉంటాయా?. ఈ క్రమంలోనే ఒక వ్యక్తిని ఒక పిచ్చి కుక్క కరిచింది. అతనికి చికిత్స చేయడానికి పిచ్చి ఆసూపత్రి డాక్టర్లు కూడ నిరాకరించారు. అంతేగాకా అతనికి చేయడానికి ఎలాంటి చికిత్సయే లేదని వ్రాతపూర్వకముగా తేల్చి చెప్పారు. ఆ తరువాత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆ వ్యక్తి కొరకు దుఆ చేశారు. ఫలితముగా అతడు స్వస్థత పొందాడు. వాస్తవానికి పిచ్చి కుక్క కరిచినచో పిచ్చి ఎక్కిన వ్యక్తి జీవితంలో ఎన న్నడు సాధారణ మనిషిగా మారడు. కాని ఈ వ్యక్తి స్వస్థత పొందాడు. కావున దుఆల ఆమోదం కూడ అల్లాహ్ ఉనికికి ఒక సత్య నిదర్శనం. అతడు అన్ని కాలలో దుఆలను ఆమోదిస్తుంటాడు.

అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధముగా తెల్పుచున్నాడు. నా కొరకు అన్వేషణ కొనసాగించు వారికి తప్పకుండా నేను నా మార్గమును చూపిస్తాను. ఒకవేళ ఒకవ్యక్తి స్వచ్ఛమైన మనస్సుతో నాలుపై రోజుల వరకు ఏకాగ్రతతో దుఆల పరంపరను కొనసాగించినచో అతడు ఏ మతములో, ఏ దేశంలో జన్మించినను సకల లోకాల సంరక్షకుడైన అల్లాహ్ అతనికి తన మార్గమును చూపించును. ఆపై అల్లాహ్ తాలా అతని మనుస్సులో ఉన్నటువంటి అనుమానములు, కల్మషాలను దూరం చేయునట్లుగా అతనిపై తన ఉనికి ప్రభావంను ప్రదర్శించును.

కావున నేడు ప్రపంచమంతయు స్వర్థపరంగా మరిపోయింది. మతాచారాల నుండి దూరంగా వెళ్ళి తన సృష్టికర్తను పూర్తిగా మరిచి పోయింది. ఈ పరిస్థితులలో ప్రతి అహ్మదీయుడు అల్లాహ్ ఉనికికి చెందిన ఆధారాలను నేర్చుకోవాలి. అంతేగాక అల్లాహ్‌తో అనుబంధాన్ని పెంచుకోవాలి. జీవనాధ రమైన ఈ నగ్న సత్యాన్ని ప్రపంచ మంతటికి తెలియజేయాలి. అల్లాహ్ తాలా మీ అందరికి ఇందుకు అవకాశంను కల్పించుగాకా! - ఆమీన్.


ఇట్లు

(మిర్జా మస్రూర్ అహ్మద్)

ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్.



హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం (1835-1908)



శాంతి దూత హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్

## విషయ సూచిక


| | |
|---|---|
| సంపాదకీయం | 1 |
| పవిత్ర ఖుర్ఆన్ సూక్తుల ఆధారముగా దైవ ఉనికి | 2 |
| హదీస్ | 3 |
| హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశములు: | 4 |
| దైవ ఉనికి నిదర్శనానికి పది ఆధారములు: సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి. | 5 |
| మన ఆరాధ్య దైవం: హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం. ఏ రజి, | 12 |
| దైవ ఉనికి యొక్క గొప్ప అభిమాని ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వ్యాసకర్త : లయాఖ్ అహ్మద్ నాయక్ మురబ్బి సిల్‌సిలా | 16 |
| దేవుని ప్రత్యేక నామములు ఖుర్ఆన్ మరియు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశాల ఆధారముగా వ్యాస కర్త : మమూన్ రషీద్ తబ్రేజ్, తారీఖే అహ్మదియ్యత్ విభాగం ఖాదియాన్ | 20 |
| దైవ ఏకత్వం ప్రపంచ మతాలు | 26 |
| అల్లాహ్ తాలా ఉనికి దుఆల ఆమోద రూపంలో | 29 |


## అల్లాహ్ తాలా పట్ల ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఉన్నటు వంటి సాటి లేని ప్రేమాభిమానాలు:

ముసల్మానుడిగా గుర్తింపబడుటకు అన్నింటికన్న ముందుగా **లా ఇలాహ్ ఇల్లల్లాహు** అనగా అల్లాహ్ తప్ప మరే ఆరాధ్య దైవం లేదు అని ప్రకటించాలి. ఆపై కేవలం ఈ ఒక్క అస్థిత్వమే ఆరాధనకు అర్హుడు. మానవులు మోకరిల్లుటకు కూడ ఇతడు ఒక్కడే అర్హుడు. అతనినే యాచించవలెయును, అతనికే తమ అవసరాలను గూర్చి విన్నవించుకోవలెను. ఎందుకనగా అల్లాహ్‌యే మన సృష్టికర్త, మన యజమాని. అల్లాహ్‌యే మన సంరక్షకుడు. అతడు రహ్మానుడు అనగా అపార దయామయుడు. అడుగనిదే ఇచ్చువాడు. అతడు రహీముడు. అనగా అతనిని యాచించినచో అనుగ్రహించును. పైగా పదే పదే కరుణించు వాడని విశ్వసించాలి. అల్లాహ్ తాలాకు తన ఏకేశ్వరత్వం, ఆరాధనలు ఎంత ప్రియమైనవి, ఇష్టమైనవి అనగా అతడు అన్యారాధనను చాలా పెద్ద దౌర్జన్యంగా పేర్కొన్నాడు. వైభవోపేతుడైన అల్లాహ్ పాపములన్నింటిని క్షమించగల సమర్థుడు. కాని అన్యారాధనను అతడు క్షమించరాని పాపముగా ప్రకటించాడు. కావున అల్లాహ్ తాలా ఇలా తెల్పుచున్నాడు: **ఇన్నల్లాహ్ లా యఘ్ఫిరు అన్ యుష్‌రిక బిహి వ యఘ్ఫిరు మా దూన జాలిక లిమన్ య్యషాఉ** (నిసా: 117)

అనగా: అల్లాహ్‌కు భాగస్వామిని (పాపమును) చేయుటను అతడు ఎన్నడు క్షమించడు. అంతకన్న తక్కువ (పాపము)ను అతడు కోరిన వారిని క్షమించును. అల్లాహ్‌కు భాగస్వామిని చేసినవాడు నిశ్చయముగా సుదూర దుర్మార్గము నందు పడినవాడే.

మరొక చోట అల్లాహ్ తాలా అన్యారాధనను తీవ్రముగా ఖండిస్తు ఈ క్రింది పదాలతో హెచ్చరించాడు:

**వఖాలుత్తఖజ ర్రహ్మాను వలదన్ లఖద్ జిఇతుమ్ షైయిఅన్ ఇద్దా తకాదు స్సమావాతు యతపత్తర్‌నా మిన్‌హు వ తన్‌షఖ్ఖుల్ అర్‌జు వ తఖిర్రుల్ జిబాలు హద్దన్ అన్ దఅవా లిర్రహ్మాని వలదన్.**

అనగా : వారిట్లందురు: దయామయుడు కుమారుడిని చేసుకొని యున్నాడు. నిశ్చయముగా మీరు ఒక పెద్ద నిరుపయోగ మాటను సృష్టించి తెచ్చారు. దీని వలన అతి త్వరలోనే ఆకాశములు పగిలి పడవచ్చును. భూమి ముక్కలు చెక్కలు కావచ్చును. పర్వతములు కంపించవచ్చును. ఇవన్నియు వారు దయామయుడికి కుమారుడు ఉన్నాడని ప్రకటించినందులకే.

ఇవియే గాకుండా అన్యారాధన స్థితిలో ఎవరైన మృతి చెందినచో వారి కొరకు దేవుని సన్నిధిలో క్షమాపణ యాచించుటకు కూడ దేవుని అనుమతి లేదు. ఇందుకు గల కారణమేమనగా, జీవితమంతయు దేవునికి మరొకరిని సాటి కల్పించి తిరిగి ఏ ముఖముతో మరల అతనినే క్షమించమని కోరుకోగలము.

ఈ క్రింది పుటలలో సయ్యదినా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లంకు తమ ప్రియమైన సంరక్షకుడి పట్ల ఉన్నటు వంటి అసాధారణమైన ఏకేశ్వరాభిమానం మరియు ప్రచారం, వ్యాప్తి కొరకు చేసిన సాటి లేని త్యాగాలు, ప్రయత్నాలను గూర్చి సంక్షిప్తముగా మీ ముందు ప్రస్తావించుటకు ప్రయత్నిస్తాము.

అరబ్ దేశమంతయు విగ్రహారాధనలతో నిండిఉన్నది. ఏకేశ్వరత్వంనకు మూలమైన మరియు మొట్ట మొదటి గృహమైన ఖాన కాబాలో కూడ స్వయముగా 360 విగ్రహాలు ప్రతిష్టించబడ్డాయి. అలాంటి వాతవరణంలో అన్యారాధన నుండి తమను తాము కాపాడుకోవడం సాధ్యం కాని పని. కాని అల్లాహ్ తాలా హుజూర్ (స)ను అన్ని రకాల అన్యారాధన సాంప్రదాయాల నుండి పూర్తిగా దూరముగా పెంచాడు. మానవ జాతి స్వభావంలోనే అల్లాహ్ తాలా తన ఆరాధనల కొరకు ఒక ప్రత్యేక ఆసక్తిని మమేకం చేశాడు. ఆ ఆసక్తి మన ప్రియతమ నాయకులు, ఇరులోకాల అధిపతి అయినా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వభావంలో అత్యధికముగా పెంచి పోషించాడు. ఫలితముగా వారు (స) దేవుని అన్వేషణలో హిరా గుహలోకి వెళ్ళి ఎన్నో ఎన్నెన్నో రోజుల వరకు నిరంతరంగా ఆరాధనలు చేసేవారు. ఇంటికి కూడ వచ్చేవారు కాదు. ఆ వాస్తవాన్ని గుర్చి అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినాడు: **వ వజదక జ్వాల్లన్ ఫహదా** అల్లాహ్ తాలా అన్వేషణలో నిన్ను నీవు మరచి ప్రపంచంలో ఎం జరుగుతుందో తెలియనంతగా లీనమైపోయిన స్థితిలో నిన్ను పొందాడు. కావున అతడు నీకు తన మార్గమును చూపినాడు.

ప్రవక్తుత్వంను స్వీకరించిన తరువాత ఏకేశ్వరత్వంను వ్యాపింప జేయడం కోసం వారు చేసి ప్రచారం కొరకు అనే రకాల బాధలను, ఇబ్బందులను, కష్టాలను ఎదుర్కొన్నారు. ఈ అంశం వర్ణణాతీతం. మక్కావారు హుజూర్ (స)పై మట్టి పోసేవారు, హుజూర్ (స) నడిచే బాటలో ముళ్ళను పరిచేవారు, నమాజ్ సల్పుచూ సిజ్దా (సాష్టాంగం) చేయుచున్నప్పుడు హుజూర్ (స) వీపుపై ఒంటె ప్రేగులను వేసేవారు, అంతేగాకా ప్రతి రోజు తిట్టేవారు, హుజూర్ (స)ను తమ లక్ష్యసాధనలో సఫలీకృతులు కాకుండా అడ్డుకోవడం కోసం రకరకాల దౌర్జన్యాలు చేశారు. అన్ని రకాల ఎత్తుగడలను వేసుకున్నారు. చివరికి హుజూర్ (స)ను అంతమొందించుటకు కూడ ప్రణాళికను సిద్ధం చేసుకున్నారు. తాయిఫ్ నగరానికి హుజూర్ (స) ప్రచారం కొరకు వెళ్ళినప్పుడు అక్కడి ఆవారా యువకులందరు కలసి హుజూర్ (స)ను తీవ్రముగా గాయపర్చారు. హుజూర్ (స) తాయిఫ్ నగర నాయకుడు అబ్దు యా లైల్‌కు ప్రచారం చేయగా, వారు హుజూర్ (స) పట్ల అవహేళన చేయడమే గాకుండా, అతడు హుజూర్ (స)ను చిత్రహింసలకు గురి చేయుటకు వెనుకాల ఆ నగరపు ఆవార యువకులను పంపాడు. హుజూర్ (స) నగర సరిహద్దులను దాటగానే ఈ యువకులు అల్లరి చేస్తూ హుజూర్ (స) వెనకాల అనుసరించసాగారు. ఆపై హుజూర్ (స) పై రాళ్ళు రువ్వసాగారు. ఫలితముగా హుజూర్ (స) శరీరమంతయు రక్తంతో నిండిపోయింది. అలా మూడు మైళ్ళ వరకు ఆ ఆవార యువకులు తిట్టుచూ, రాళ్ళు రువ్వుచూ అనుసరించారు. ” (సీరత్ ఖాతమున్నబియ్యీన్, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజి పుట 204).

**దేవుడు ఒక్కడే, అతడు తప్ప మరే దేవుడు లేదు. ఎల్లప్పుడు సజీవంగా ఉండువాడు, సుస్థిర అస్థిత్వం గలవాడు.**

**దైవ ఉనికి గూర్చి పవిత్ర ఖుర్ఆన్ సూక్తులు.**

**దేవుడు ఒక్కడే, అతడు తప్ప మరే దేవుడు లేదు.**

وَاِلٰهُكُمْ اِلٰهٌ وَّاحِدٌ ۚ لَآ اِلٰهَ اِلَّا هُوَ الرَّحْمٰنُ الرَّحِيْمُ ○ (سورۃ البقرہ آیت:164)

అనువాదం: మీ దేవుడు ఒకే ఒక్క దేవుడు. అతడు తప్ప మరే దేవుడు లేదు. అతడే దయామయుడు, పరమ కారుణ్యామూర్తి. (అల్ బఖ్రహ్: 164)

**అల్లాహ్ భూమ్యాకాశములకు జ్యోతిర్మయుడు.**

اَللّٰهُ نُوْرُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ (سورہ نُور آیت:36)

అనువాదం: అల్లాహ్ భూమ్యాకాశములకు జ్యోతిర్మయుడు. (అల్ నూర్: 36)

**జీవన్మరణాలు అల్లాహ్ వైపు నుండే వచ్చును.**

كَيْفَ تَكْفُرُوْنَ بِاللّٰهِ وَكُنْتُمْ اَمْوَاتًا فَاَحْيَاكُمْ ۚ ثُمَّ يُمِيْتُكُمْ ثُمَّ يُحْيِيْكُمْ ثُمَّ اِلَيْهِ تُرْجَعُوْنَ ○ (سورۃ البقرہ آیت:29)

అనువాదం: మీరెట్లు అల్లాహ్‌ను నిరాకరిస్తారు?. మీరు మృతులుగా ఉన్నప్పుడు మిమ్ములను అతడు బ్రతికించెను. మిమ్ములను అతడు మరల చంపును. మిమ్ములను మరల బ్రతికించును. అప్పుడు మీరు అతని వద్దకే తిరిగి చేరుకుంటారు. (అల్ బఖ్రహ్ : 29)

**ప్రతిది నాశనమగును. కేవలం నీ ప్రభుఉ వైభవము మాత్రమే మిగిలి యుండును.**

كُلُّ مَنْ عَلَيْهَا فَانٍ ○ وَّيَبْقٰى وَجْهُ رَبِّكَ ذُو الْجَلٰلِ وَالْاِكْرَامِ ○

అనువాదం: దీనిపై ఉన్న ప్రతి వస్తువు నాశనమగును. శక్తి మంతుడు, సర్వవరప్రదాత అయిన నీప్రభువు వైభవము మిగిలి యుండును. (అల్ -రహమాన్:27-28)

**ఎల్లప్పుడు సజీవంగా ఉండువాడు, సుస్థిర అస్థిత్వం గలవాడు.**

اَللّٰهُ لَآ اِلٰهَ اِلَّا هُوَ ۚ اَلْحَيُّ الْقَيُّوْمُ ۚ لَا تَاْخُذُهٗ سِنَةٌ وَّلَا نَوْمٌ ؕ لَهٗ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي الْاَرْضِ ؕ مَنْ ذَا الَّذِيْ يَشْفَعُ عِنْدَهٗٓ اِلَّا بِاِذْنِهٖ ؕ يَعْلَمُ مَا بَيْنَ اَيْدِيْهِمْ وَمَا خَلْفَهُمْ ۚ وَلَا يُحِيْطُوْنَ بِشَيْءٍ مِّنْ عِلْمِهٖٓ اِلَّا بِمَا شَآءَ ۚ وَسِعَ كُرْسِيُّهُ السَّمٰوٰتِ وَالْاَرْضَ ۚ وَلَا يَئُوْدُهٗ حِفْظُهُمَا ۚ وَهُوَ الْعَلِيُّ الْعَظِيْمُ ○ (سورۃ البقرہ آیت:256)

అనువాదం: అల్లాహ్! అతడు తప్ప మరే ఆరాధ్యదైవము లేదు. అతడు సంపూర్ణ జీవనుడు, స్వయంభువు, సర్వ స్థితి కారుణ్యుడు, అతనికి కునుకురాదు, నిద్దర ఆవహించదు. ఆకాశమునందున్న దంతయు, భూమియందున్న దంతయు అతనిదే. అతని ఆజ్ఞ లేనిదే అతని ముందు మధ్యవర్తిత్వము వహించుటకు ఎవడు సాహసించును?. వారి ముందున్నదంతయు, వారి వెనుక యున్నదంతయు అతడెరుగును. అతడు కోరినది తప్ప అతని జ్ఞానమును ఎవరు ఊహించలేరు. అతని రాజ్యము భూమ్యాకాశములను ఆవరించి యున్నది. ఆ రెండింటి సంరక్షణములో అతనికి అలసట రాదు. అతడు ఉన్నతుడు, మహావైభ వోపేతుడు. (అల్ బఖ్రహ్: 256).

**అల్లాహ్ స్వయంభువు, అతనికి సాటి ఎవరు లేరు.**

قُلْ هُوَ اللّٰهُ اَحَدٌ ○ اَللّٰهُ الصَّمَدُ ○ لَمْ يَلِدْ ۙ وَلَمْ يُوْلَدْ ○ وَلَمْ يَكُنْ لَّهٗ كُفُوًا اَحَدٌ ○ (سورۃ الاخلاص)

అనువాదం: నీవు ఇట్లనుము. అల్లాహ్, అతడొక్కడే. అల్లాహ్ స్వయంభువు. అతడు ఎవడిని ప్రసవించలేదు. అతడు ప్రసవించ బడలేదు. అతనికి ఎన్నడూ ఎవ్వడు సమానుడు కాలేదు. (అల్ ఇఖ్లాస్).

تُسَبِّحُ لَهُ السَّمٰوٰتُ السَّبْعُ وَالْاَرْضُ وَمَنْ فِيْهِنَّ ؕ وَاِنْ مِّنْ شَيْءٍ اِلَّا يُسَبِّحُ بِحَمْدِهٖ وَلٰكِنْ لَّا تَفْقَهُوْنَ تَسْبِيْحَهُمْ ؕ اِنَّهٗ كَانَ حَلِيْمًا غَفُوْرًا ○

అనువాదం: సప్తాకాశములు, భూమి, వాటిలో నున్నదంతయు అతనినే స్తుతించుచున్నది. అతనిని ప్రశంసిస్తూ స్తుతించని వస్తువేలేదు. వాటి స్తుతించుటను అర్థము చేసుకొనే పరిస్థితి కాదు మీది. నిశ్చయముగా అతడు పరమ సహనశీలుడు, పరమ వర ప్రదాత. (బని ఇస్రాయీల్: 45)

لَا تُدْرِكُهُ الْاَبْصَارُ ۫ وَهُوَ يُدْرِكُ الْاَبْصَارَ ۚ وَهُوَ اللَّطِيْفُ الْخَبِيْرُ ○

అనువాదం: కన్నులు అతనిని పొందలేవు. కాని అతడు స్వయముగా కన్నుల వరకు వచ్చును. అతడు సూక్ష్మదృష్టి గలవాడు. జాగరూకుడు. (అన్ఆమ్:104)

وَلَقَدْ خَلَقْنَا الْاِنْسَانَ وَنَعْلَمُ مَا تُوَسْوِسُ بِهٖ نَفْسُهٗ ۖ وَنَحْنُ اَقْرَبُ اِلَيْهِ مِنْ حَبْلِ الْوَرِيْدِ ○ (سورہ قٓ آیت 17)

అనువాదం: నిశ్చయముగా మానవున్ని మేము పుట్టించితిమి. అతని వాంఛలు అతనిని ఎటువంటి అనుమానములలో పడవేయునో మే మెరుగుదుము. మేమతనికి (అతని) ప్రాణ ధమని కంటే దగ్గరగా ఉన్నాము. (ఖాఫ్ : 17)

قُلِ اللّٰهُمَّ مٰلِكَ الْمُلْكِ تُؤْتِي الْمُلْكَ مَنْ تَشَآءُ وَتَنْزِعُ الْمُلْكَ مِمَّنْ تَشَآءُ ۫ وَتُعِزُّ مَنْ تَشَآءُ وَتُذِلُّ مَنْ تَشَآءُ ؕ بِيَدِكَ الْخَيْرُ ؕ اِنَّكَ عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرٌ ○ (سورہ آل عمران آیت:27)

అనువాదం: నీవు ఇట్లనుము: " ఓ నా అల్లాహ్! సార్వభౌమా! అధినాథ! నీకు ప్రీతి పాత్రుడైన వానికి నీవు సార్వభౌమత్వమును ప్రసాదింతువు. కోరిన వాని నుండి సార్వభౌమత్వమును లాక్కొందువు. నీవు కోరిన వానికి గౌరవమును ప్రసాదింతువు. కోరిన వానికి అవమాన పరుతువు. మంచితనమంతయు నీ చేతులలోనే వున్నది. నిశ్చయముగా నీవు ప్రతిది చేయు శక్తి గలవాడవు. (ఆలే ఇమ్రాన్: 27).

**నేను స్వయంభువును. అనగా ఎవరి అవసరం లేనివాడను. నాకు ఎలాంటి కుమారుడు లేడు, నేను పట్టించబడ లేదు. అనగా నేను ఒకరికి కుమారుడను కాను. నాకు సమానులుగా మరెవ్వరు లేరు" అని అల్లాహ్ తాలా తెల్పినాడు. దైవ ఉనికి అంశంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు:**

عَنْ هَمَّامِ بْنِ مُنَبِّهٍ قَالَ هٰذَا مَا حَدَّثَنَا بِهٖ اَبُوْ هُرَيْرَةَ رضی اللہ عنہ عَنْ رَسُوْلِ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ اللهُ عَزَّوَجَل كَذَّبَنِىْ عَبْدِىْ وَلَمْ يَكُنْ لَّهٗ ذٰلِكَ، وَشَتَمَنِىْ وَلَمْ يَكُنْ لَّهٗ ذٰلِكَ. تَكْذِيْبُهٗ اِيَّاىَ اَنْ يَّقُوْلَ فَلَنْ يُّعِيْدَنَا كَمَا بَدَأَنَا، وَاَمَّا شَتْمُهٗ اِيَّاىَ يَقُوْلُ اِتَّخَذَ اللهُ وَلَدًا، وَأَنَا الصَّمَدُ الَّذِىْ لَمْ اَلِدْ وَلَمْ اُوْلَدْ، وَلَمْ يَكُنْ لِّىْ كُفُوًا اَحَدٌ۔

అనువాదం: హజ్రత్ అబూహురైరహ్ రజి ఈ విధముగా ఉల్లేఖించారు: "నా దాసుడు నన్ను తిరస్కరిస్తున్నాడు, వాస్తవానికి అతడు అలా చేయకూడదు. అతడు నన్ను దూషిస్తుంటాడు, నిజానికి అలా దూషించే హక్కు అతనికి లేదు. దైవాన్ని తిరస్కరించడం అనగా, అల్లాహ్ తాలా ఏ విధముగానైతే ఇప్పుడు మమ్ములను సృష్టించినాడో ఆ విధముగా మరల సృష్టించడు అని భావించడం. దూషించడమనగా, దేవుడు ఒకరిని తన కుమారుడిగా దత్తత తీసుకున్నాడు అని నమ్మడం. వాస్తవానికి నేను స్వయంభువును. అనగా ఎవరి అవసరం లేనివాడను. నాకు ఎలాంటి కుమారుడు లేడు, నేను పుట్టించబడ లేదు. అనగా నేను ఒకరికి కుమారుడను కాను. నాకు సమానులుగా మరెవ్వరు లేరు" అని అల్లాహ్ తాలా తెల్పినట్లుగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు.

(మస్నద్ అహ్మద్, హదీఖతుస్స్వాలిహీన్, హదీస్ సంఖ్య 11).

عَنْ اَبِىْ ذَرٍّ رَضِىَ اللهُ عَنْهُ عَنِ النَّبِىِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ فِيْمَا يَرْوِىْ عَنِ اللهِ تَبَارَكَ وَتَعَالٰى اَنَّهٗ قَالَ يَا عِبَادِىْ اِنِّىْ حَرَّمْتُ الظُّلْمَ عَلٰى نَفْسِىْ وَجَعَلْتُهٗ بَيْنَكُمْ مُحَرَّمًا فَلَا تَظَالَمُوْا ، يَا عِبَادِىْ كُلُّكُمْ ضَالٌّ اِلَّا مَنْ هَدَيْتُهٗ فَاسْتَهْدُوْنِىْ اَهْدِيْكُمْ ، يَا عِبَادِىْ كُلُّكُمْ جَائِعٌ اِلَّا مَنْ اَطْعَمْتُهٗ فَاسْتَطْعِمُوْنِىْ اُطْعِمْكُمْ ، يَا عِبَادِىْ كُلُّكُمْ عَارٍ اِلَّا مَنْ كَسَوْتُهٗ فَاسْتَكْسُوْنِىْ اَكْسُكُمْ، يَاعِبَادِىْ اِنَّكُمْ تُخْطِئُوْنَ بِاللَّيْلِ وَالنَّهَارِ وَاَنَا اَغْفِرُ الذُّنُوْبَ جَمِيْعًا فَاسْتَغْفِرُوْنِىْ اَغْفِرْلَكُمْ، يَاعِبَادِىْ اِنَّكُمْ لَنْ تَبْلُغُوْا ضُرِّىْ فَتَضُرُّوْنِىْ وَلَنْ تَبْلُغُوْا نَفْعِىْ فَتَنْفَعُوْنِىْ، يَاعِبَادِىْ لَوْ اَنَّ اَوَّلَكُمْ وَاٰخِرَكُمْ وَاِنْسَكُمْ وَجِنَّكُمْ كَانُوْا عَلٰى اَتْقٰى قَلْبِ رَجُلٍ وَاحِدٍ مِّنْكُمْ مَا زَادَ ذٰلِكَ فِىْ مُلْكِىْ شَيْئًا، يَاعِبَادِىْ لَوْ اَنَّ اَوَّلَكُمْ وَاٰخِرَكُمْ وَاِنْسَكُمْ وَجِنَّكُمْ كَانُوْا عَلٰى اَفْجَرِ قَلْبِ رَجُلٍ وَاحِدٍ مِّنْكُمْ مَا نَقَصَ ذٰلِكَ مِنْ مُلْكِىْ شَيْئًا، يَاعِبَادِىْ لَوْ اَنَّ اَوَّلَكُمْ وَاٰخِرَكُمْ وَاِنْسَكُمْ وَجِنَّكُمْ قَامُوْا فِىْ صَعِيْدٍ وَاحِدٍ فَسَاَلُوْنِىْ فَاَعْطَيْتُ كُلَّ اِنْسَانٍ مَسْاَلَتَهٗ مَا نَقَصَ ذٰلِكَ مِمَّا عِنْدِىْ اِلَّا كَمَا يَنْقُصُ الْمِخْيَطُ اِذَا اُدْخِلَ الْبَحْرَ، يَاعِبَادِىْ اِنَّمَا هِىَ اَعْمَالُكُمْ اُحْصِيْهَا لَكُمْ ثُمَّ اُوَفِّيْكُمْ اِيَّاهَا فَمَنْ وَجَدَ خَيْرًا فَلْيَحْمَدِ اللهَ وَمَنْ وَجَدَ غَيْرَ ذٰلِكَ فَلَا يَلُوْمَنَّ اِلَّا نَفْسَهٗ۔

అనువాదం: హజ్రత్ అబూ జర్ రజి ఇలా ఉల్లేఖించారు: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ తాలాను ఆధారము చేసుకొని ఈ విధముగా తెల్పినారు: అల్లాహ్ తాలా ఇలా ఆదేశించాడు: ఓ నా దాసులారా! మిమ్ములను మీరే బాధించుకోవడాన్ని నేను నిషేధించాను. నేను దారి చూపనంత వరకు మీరందరు తప్పుడు మార్గంలో నడుచువారే. కావున మీరు సన్మార్గం కొరకు నన్ను యాచించండి, నేను మీకు సన్మార్గమును చూపెదను. ఓ నా దాసులారా! నేను ధనధాన్యములను అనుగ్రహించనంత వరకు మీరందరు అలమటిస్తారు. కావున మీరు ధనధాన్యములు కావాలని నన్నే యాచించండి, నేను మీకు తప్పకుండా ధనధాన్యములను అనుగ్రహించెదను. ఓ నా దాసులారా! నేను మీకు వస్త్రములు అందించనంత వరకు మీరందరు నగ్నముగానే ఉంటారు. కావున మీరు వస్త్రముల కొరకు కూడ నన్నే యాచించండి, నేను వస్త్రములను ప్రసాదించెదను. ఓ నా దాసులారా! మీరు రాత్రింభవళ్ళు తప్పులు చేసిన కూడ నేను వాటిని క్షమిస్తాను. కావున మీరు నా నుండి క్షమాపణలు కోరుకోండి. నేను మిమ్ములను క్షమించెదను. ఓ నా దాసులారా! మీరు నాకు ఎదైన నష్టాన్ని చేకూర్చలని నిశ్చయించుకున్నను మీరు నాకు ఎలాంటి నష్టాన్ని చేకూర్చలేరు. మీరు నాకు ఏదైన లాభమును చేకూర్చాలని భావించినను మీరు నాకు ఎలాంటి లాభమును చేకూర్చలేరు. ఓ నా దాసులారా! ఒకవేళ మీరందరు, పూర్వికులు రాబోవు తరాలవారు మానవులు, జిన్నాతులు అందరు అత్యున్నత స్థాయి ధార్మికులుగా, నిష్టాపరులుగా మారినను, లేక మీ అందరిలో అత్యున్నత ధార్మికత గల వ్యక్తి స్థాయికి చేరుకున్నను నా అధికారంను ఒక్క అణువు అంత కూడ పెంచలేరు. ఓ నా దాసులారా! ఒకవేళ మీరందరు, పూర్వికులు రాబోవు తరాలవారు మానవులు, జిన్నాతులు అందరు దుష్టులుగా, దుర్మార్గులుగా మారిపోయినను నా అధికారంను ఒక్క అణువు అంత కూడ తగ్గించలేరు. ఓ నా దాసులారా! ఒకవేళ మీరందరు, పూర్వికులు రాబోవు తరాలవారు మానవులు, జిన్నాతులు అందరు ఒక మైదానంలో ఏకమై, మీ మీ అవసరాలను గూర్చి నన్ను యాచించినను నేను మీలో ప్రతి ఒక్కరి అవసరాలన్నింటిని తీర్చివేయుదును. అయినా కూడ సముద్రములో సూదిని ముంచి బయటికి తీసినచో సముద్రముపు నీటిలో వచ్చినంత తగ్గుదల కూడ నా ఖజానలో రాదు. ఓ నా దాసులారా! ఇవి మీ కర్మలు. వీటిని నేను లెక్కించెదను. ఆ కర్మల ప్రతిఫలములను నేను తప్పకుండా మీకు ఇస్తాను. కావున ఎవరి ప్రతిఫలములు ఉత్తమముగా వెలువడునో వారు అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలియజేయవలెను. ఒకవేళ ఎవరైన ఇందుకు భిన్నముగా పొందినచో అనగా అపజయమును చూసెదరో వారు తమను తామే నిందించుకోండి. ఎందుకనగా ఇది వారి చెడు కర్మల ఫలితమే. (ముస్లిం కితాబుల్ బిర్రు వస్సిల్లతి బాబ్ తహ్‌రీమి జ్జుల్మి, ఆధారం: హదీఖతుస్స్వా లిహీన్, హదీస్ సంఖ్య 12).

عَنْ اَبِىْ هُرَيْرَةَ رَضِىَ اللهُ عَنْهُ قَالَ : قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُوْلُ اللهُ تَعَالٰى اَنَا عِنْدَ ظَنِّ عَبْدِىْ بِىْ وَاَنَا مَعَهٗ حِيْنَ يَذْكُرُنِىْ فَاِنْ ذَكَرَنِىْ فِىْ نَفْسِهٖ ذَكَرْتُهٗ فِىْ نَفْسِىْ وَاِنْ ذَكَرَنِىْ فِىْ مَلَاٍ ذَكَرْتُهٗ فِىْ مَلَاٍ خَيْرٍ مِنْهُمْ وَاِنِ اقْتَرَبَ اِلَىَّ شِبْرًا اِقْتَرَبْتُ اِلَيْهِ ذِرَاعًا وَاِنِ اقْتَرَبَ اِلَىَّ ذِرَاعًا اِقْتَرَبْتُ اِلَيْهِ بَاعًا وَاِنْ اَتَانِىْ يَمْشِىْ اَتَيْتُهٗ هَرْوَلَةً۔ (ترمذی ابواب الدعوات، بحوالہ حدیقۃ الصالحین حدیث نمبر 80)

అనువాదం: హజ్రత్ అబూహురైరహ్ (రజి) ఇట్లు ఉల్లేఖించారు: అల్లాహ్ తాలా ఇలా తెల్పినట్లుగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారు: " నేను మానవుని ఊహానుసారముగా అతనితో వ్యవహరించెదను. నా దాసుడు నన్ను గుర్తు చేసుకున్న సమయంలో నేను అతని వెన్నంటి ఉంటాను. ఒకవేళ అతడు నన్ను మనస్సులో తలచుకున్నచో నేను కూడ అతనిని మనస్సులోనే తలుచుకుంటాను. ఒకవేళ అతడు నా గురించి ఏదేని సమావేశంలో మాట్లాడినచో నేను కూడ అతని గూర్చి అంత కన్న గొప్ప సమావేశంలో మాట్లాడుతాను. ఒకవేళ అతడు నా వైపు ఒక జాన దూరం వచ్చినచో నేను అతని వైపు ఒక మూర దూరం వచ్చెదను. ఒకవేళ అతడు నా వైపు ఒక మూర దూరం వచ్చినచో నేను అతని వైపు రెండు మూరల దూరం వచ్చెదను. ఒకవేళ అతడు నా వైపు నడుచుకుంటూ వచ్చినచో నేను అతని వైపు పరుగెత్తుకుంటూ వస్తాను. (తిర్మిజి, అబూవాబు ద్దావత్, హదీఖతుస్స్వాలిహీన్, హదీస్ సంఖ్య 80).

**దేవుని ఉనికి నిర్ధారణ కోసం ప్రతి నాస్తికుడు సిగ్గుపడునట్లు మరియు సమాధాన రహితుడను చేయునట్టి ఆధారం ఇది. అల్లాహ్ తాలా మాకు కొన్ని వేల సంకేతాలను అనుగ్రహించాడు. వాటి వలన అల్లాహ్ తాలా ఉనికిపై విశ్వాస మకరందం లభిస్తుంది.**

## ఉపదేశములు : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: " భాగ్యము అనగా ప్రపంచములోని ప్రతి వస్తువు ఒక క్రమంతో, ఒక చట్టానికి అనుగుణముగా కొనసాగడం మరియు జటిలంగా ఉండడంను చూసినచో వాటికి ఒక భాగ్యప్రధాత అనగా క్రమంగా కొనసాగింపజేయువాడు తప్పక ఉన్నాడనే ఆధారం మనకు లభిస్తుంది. ఒకవేళ ఒక ఖచ్చిత ప్రామాణికంతో గడియరాన్ని తయారు చేయనిచో అది ఎందుకు ఒక క్రమంలో నిరంతరం తన కదలికలను కొనసాగిస్తూ, మనకు ప్రయోజనకరంగా ఉంటుంది?. అదే విధముగా మనము ఆకాశ కాలమానమును చూసినచో దాని వరస క్రమము, దాని క్రమబద్ధీకరణ, దాని పటిష్ట వ్యవస్థ కూడ ఒక ప్రత్యేక లక్ష్యముతో, ప్రత్యేక ప్రయోజనం, లాభము కొరకు ఏర్పాటు చేయబడిందనే విషయం అర్థమవుతుంది. అలా మానవుడు క్రియలను చూసి కర్తను, భాగ్యమును చూసి భాగ్యప్రధాతను గుర్తిస్తాడు.

కాని అల్లాహ్ తాలా తన ఉనికి నిర్ధారణ కోసం వీటన్నింటిని మించి మరొక విధానంను ఏర్పాటు చేశాడు. ఆ విధానం ఏమిటనగా, సమయాని కంటే ముందే అతడు తన మహోన్నత దాసుడికి, ఫలాన రోజు, ఫలాన సమయంలో నేను ఫలాన పనిని పూర్తి చేస్తాను అని ముందుగానే సమాచారంను అందిస్తాడు. కావున ఈ క్రమంలో అతడు తన కార్య సాధన కోసం ఎవరినైతే ఎంచుకుంటాడో, అతడు ప్రజలకు ఫలాన రోజున ఫలాన పని అలా జరుగుతుందని ముందుగానే తెలియ జేస్తాడు. చివరికి అతడు తెల్పినట్లుగానే ఆ పని పూర్తి అవుతుంది. దేవుని ఉనికి నిర్ధారణ కోసం ప్రతి నాస్తికుడు సిగ్గుపడునట్లు మరియు సమాధాన రహితుడను చేయునట్టి ఆధారం ఇది. అల్లాహ్ తాలా మాకు కొన్ని వేల సంకేతాలను అనుగ్రహించాడు. వాటి వలన అల్లాహ్ తాలా ఉనికిపై విశ్వాస మకరందం లభిస్తుంది. (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 286, ప్రచురణ ఖాదియాన్, 2018).

సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: తనకంటూ ఒక దేవుడు ఉన్నాడని ఇంత వరకు గుర్తించని మానవుడు ఎంతటి దురదృష్టవంతుడు. అతడు సర్వాధికారములు గలవాడు. మన దైవమే మన స్వర్గం. మన సర్వానంధములు మన దేవునిలోనే ఉన్నాయి. ఎందుకనగా మేము అతడిని చూశాము. అన్ని సౌందర్యములను మేము అతనిలో పొందాము. ఈ సంపద పొందవలసినది. ఇందుకై ఒకవేళ ప్రాణాలు అర్పించవలసి వచ్చినను అర్పించవలెను. సర్వం కోల్పోవలసి వచ్చినను ఈ రత్నంను కొనవలసినదే. ఓ నిర్భాగ్యులారా! ఈ చెలిమ వైపు పరుగిడుము. అది మీ సేద తీర్చును. ఇది జీవితాన్నిచ్చు చెలిమ. ఇదియే మిమ్ము కాపాడును. నేను ఏమి చేయాలి?, ఏ విధముగా నేను ఈ శుభవార్తను వారి హృదయాలకు హత్తుకునేలా చేయాలి?. మీకంటూ ఒక దేవుడు ఉన్నాడని నేను ఏ విధముగా నలువైపులలో చాటింపు వేయాలి?. ఫలితముగా ప్రజలు ఆలకించెదరు. నేను ఏ మందుతో వారి చెవులను బాగు చేయాలి?. తద్వారా ఆలకించుటకు వారి చెవులు తెరుచుకొనును.

ఒకవేళ నీవు దేవుని వాడవైనచో నిశ్చయముగా దేవుడు కూడ నీ వాడే అని అర్థం చేసుకొనుము. నీవు నిద్రపోవుచున్నప్పుడు అతడు నీ కొరకు మేల్కొనును. నీవు నీ శత్రువుల పట్ల ఎమరుపాటుగా ఉండవచ్చును కాని అతడు వారిని గమనిస్తూనే ఉంటాడు. వారి ఎత్తుగడలను చిత్తు చేస్తాడు. నీ దేవునిలో ఎలాంటి శక్తులు ఉన్నాయో ఇప్పటి వరకు నీకు తెలియదు. ఒకవేళ నీకు తెలిసినచో నీవు ప్రపంచం కొరకు అంతగా బాధపడేవాడివి కావు. ఎవరైన ఖజానాను తన వద్ద దాచుకొని కొన్ని అణాల కోసం ఏడ్వడంను, గగ్గోలు పెట్టడంను, తనను తాను నాశనం చేసుకోవడంను నీవు ఎప్పుడైనా చూశావా?. మరల నీకు ఆ ఖజానా గూర్చి తెలిసినప్పుడు అనగా దేవుడు నీ ప్రతి అవసరంలో సహకరించును అని తెలిసినప్పుడు మరి ఈ ప్రపంచం కోసం ఎందుకు అంతగా తహతహలాడుచున్నావు?. దేవుడు ఒక ప్రియమైన ఖజాన. ఆ ఖజానను గౌరవించుము. నీ ప్రతి అడుగులో అతడు నీకు సహకరించును. అతని సహకారం లేకుండా నీవు ఏమి చేయలేవు. నీ సామాగ్రి, నీ వ్యూహారచనలు ఎలాంటి ప్రయోజనాన్ని చేకూర్చవు.

(కిస్తియే నూహ్, రుహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 21-22).

సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: "శ్రద్ధగా వినుడు! అల్లాహ్ మీతో ఏమి కోరుచున్నాడు? మీరు అతనినే విశ్వసించండి మరియు భూమ్యాకాశాలలో అతనికి ఎవ్వరిని సమానులుగా చేయకండి. మన అల్లాహ్ పూర్వం లాగా ఇప్పుడు కూడ సజీవముగానే ఉన్నాడు. అతడు గతంలో మాట్లాడినట్లుగా ఇప్పుడు కూడ మాట్లాడును. అతడు పూర్వము వినునట్లుగా నేడు కూడ వినును. ఈ కాలంలో అతడు వింటాడే తప్ప మాట్లాడనే భావన వ్యర్థమైనది. నిజానికి అతడు వింటాడు మరియు మాట్లాడుతాడు కూడా. అతని సర్వ లక్షణాలు శాశ్వతమైనవి. ఏ లక్షణము భగ్నము కాలేదు. ఎన్నడు కాదు కూడా. అతనికి భాగస్వామి ఎవరు లేరు. అతనికి సంతానమే లేదు. సతీమణి లేదు. అతడు నిరుపమానమైనవాడు. అతడికి సాటి ఎవ్వరు లేరు. అతనలా ఏ ఒక్కరు విశేషమైన లక్షణముతో ప్రత్యేకించ బడలేదు. అతనికి సమానం ఎవ్వడూ లేడు. అతనికి గల లక్షణాలు మరెవ్వరికి లేవు. అతడు ఏ శక్తిలో బలహీనుడు కాడు. అతడు దూరంగా ఉన్నప్పటికి సమీపంలో గలడు. అతడు సమీపంగా ఉన్నప్పటికి దూరం గలడు. అతడు సామ్యరూపములో తన అస్థిత్వాన్ని మహాత్ములపై బహిరంగపర్చును. కాని అతనికి ఎలాంటి శరీరము, ఆకారము లేదు. అతడు అందరి కంటే ఉన్నత స్థాయి గలవాడు. అయినా అతని క్రింది స్థాయిలో మరొకరు గలరని చెప్పడానికి వీలులేదు. అతడు ఆకాశంలో సింహాసనాన్ని అధిష్టించి వున్నాడు. అయినా భూ ఉపరితముపై లేడని చెప్పలేము. సంపూర్ణ లక్షణాలన్ని అతనిలో గలవు. ప్రశంసా పాత్రములైన సద్గుణాలన్ని అతనిలో మూర్తిభవించి వున్నవి. శ్రేష్టత్వములకు అతడే మూలము. అతడు సర్వ శక్తుల సముదాయము, సర్వ అనుగ్రహములకు నిలయము. అతడే ప్రతిదానికి నిలయము. ప్రతి దేశానికి అధికారి అతడే. ప్రవీణ్యతలన్ని అతనిలో ఇమిడి వున్నవి. అతడు నిష్కలంకుడు, ఏ దౌర్భల్యము లేనివాడు. భూమ్యాకాశములలో నివసించు వారందరు అతడినే ఆరాధించడము ప్రత్యేకమైన విషయము. అతని ముందు అసాధ్యమైనది ఏది లేదు. అన్ని ఆత్మలు, వాటి శక్తులు, సర్వ గ్రహములు, వాటి శక్తులు అతడు ఏర్పర్చినవే. తన సామర్థ్యముల ద్వారా, తన శక్తి ద్వారా, తన చిహ్నముల ద్వారా తన అస్థిత్వాన్ని తానే ప్రదర్శింపజేయును. మనము వీటి ద్వారనే అతడిని పొందగలము. అతడు నిరంతరము సత్యవాదులపై తన ఉనికిని ప్రదర్శించుచుండును. తన శక్తి వారికి చూపిస్తాడు. దీని ద్వారనే అతడు గుర్తించబడుతాడు. దీని ద్వారనే అతనికి ఇష్టమైన మార్గము గుర్తించబడుతుంది. కనులు లేనిదే అతడు చూడును. చెవులు లేనిదే వినును. నాలుక లేనిదే అతడు మాట్లాడును. అదే విధముగా శూన్యము నుండి సృష్టిని తెచ్చుట అతని పనే. మీరు స్వప్న దృశ్యాలలో చూసే విధముగనే ఏ పదార్థము లేకుండానే ఒక ప్రపంచాన్ని సృష్టిస్తాడు. ప్రతి నాశనమైన దానిని నిర్మలమైన దానిని ఉన్నట్లుగా చూపంచును. అతని శక్తులన్ని ఇదే విధముగా నుండును. అతని శక్తులను నిరాకరించువాడు అజ్ఞాని. అతడి అగాధమైన శక్తులను ఎరుగని వాడు అంధుడు. అతడు తన వైభవానికి వ్యతిరేకమైన, వాగ్ధానములకు విరుద్ధమైన అంశములు అప్ప అన్ని నెరవేర్చును, నెరవేర్చగలడు. అతడు తన స్వభావములో, సద్గుణములలో, తన కార్యములలో, తన శక్తులలో అద్వితీయుడు. అతడిని చేరుటకు పవిత్ర ఖుర్ఆన్ చూపిన మార్గము తప్ప అన్ని మార్గములు మూసి ఉన్నాయి. ఇంతకు పూర్వము గల ప్రవక్తృత్వముల, గ్రంథముల ప్రత్యేక అనుసరణ అవసరము లేదు. ఎందుకనగా ముహమ్మదియ్య ప్రవక్తృత్వము వాటన్నింటిని కలుపుకొని, ఆవరించి యున్నది. ఇది తప్పఅన్ని మార్గాలు మూసియున్నాయి. అల్లాహ్ సన్నిధిలో చేర్చు సర్వ యదార్థములు ఇందులో గలవు. దీని తరువాత మరొక నూతన యదార్థము ఆవిర్భవించదు, ఇంతకు ముందుగల యదార్థములన్ని ఇందులో గలవు. ఈ ప్రవక్తృత్వము రావడం వలన అన్ని ప్రవక్తృత్వములు అంతమైనవి. తప్పక ఇలా జరుగవలసిందే.

(అల్ వసియ్యత్, రుహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 309).

# దైవ ఉనికి నిదర్శనానికి పది ఆధారములు:

## సయ్యదినా హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహ్మూద్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహు స్సాని రజియల్లాహు తాలా అనుహు.

**అఫిల్లాహి షక్కున్ ఫాతిరిస్సమావాతి వల్ అర్జి.**

నేటి కాలంలో సిద్ధాంతాలు, విశ్వాసాలపై ఆవిష్కరణ వేత్తలు చేయు ఆరోపణలలో అన్నింటికన్న పెద్ద ఆరోపణాత్మక సమస్య దేవుని ఉనికిని తిరస్కరించడం. అన్యారాధులు దేవుని సాటిగా ఇతరులను ప్రతిష్టించు కున్నప్పటికి ఏదో ఒకరకముగా దేవుడు ఉన్నాడని నమ్ముతారు. కాని నాస్తికులు మాత్రం పూర్తిగా తిరస్కరిస్తారు. నేటి శాస్త్రజ్ఞులు పర్యవేక్షణనే ప్రతి వస్తువుకు ఆధారముగా నిర్ధారించారు. అందుకే నాస్తికులు ఒకవేళ దేవుడు ఉన్నట్లైతే మాకు చూపించండి, మేము అతనిని చూడకుండా ఎలా విశ్వసించాలి? అని ప్రశ్నిస్తుంటారు. మొత్తానికి నేటి కాలపు వాతావరణం అనేక మంది నవయువకుల మనస్సులో నుండి పరిశుద్ధ దైవపు ఆనవాళ్ళను చెరిపివేసింది. కాలేజీలలో చదువుచున్న వందలాది విద్యార్థులు, వకీల్ వంటి వారు దేవుని ఉనికిని ప్రశ్నిస్తున్నారు. అలాంటి వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతూ పోతుంది. వేలాది మంది మనస్సులో నిజానికి దేవుని పట్ల ఖచ్చితమైన నమ్మకం లేనప్పటికి వారి జాతి, కుల పెద్దల భయంతో ఆ విషయాన్ని బయట పెట్టడం లేదు. అందుకే అల్లాహ్ తాలా నాకు అనుగ్రహమును ప్రసాదించినచో ఈ అంశంపై నేను ఒక చిన్న సంచికను ప్రచురించాలని నిశ్చయించుకున్నాను. బహుశా అది స్వచ్ఛమైన మనస్సు గలవారికి ప్రయోజనం చేకూర్చవచ్చును.

(1) నాస్తికుల మొదటి ప్రశ్న: ఒకవేళ దేవుడిని చూపించినచో మేము అతడిని నమ్ముతాము.

ఇలాంటి ప్రశ్నలను నేను అనేక సందర్భములో విన్నాను. కాని విన్న ప్రతిసారి ఆశ్చర్యము వేస్తుంది. మానవుడు వివిధ వస్తువులను వివిధ విధానాల ద్వారా గుర్తుపడుతాడు. కొన్నింటిని చూస్తూ, మరి కొన్నింటిని తాకుచూ, కొన్నింటిని వాసన ద్వారా, కొన్నింటిని వాటి అలికిడి ద్వారా, కొన్నింటిని రుచి చూసి ద్వారా గుర్తుపట్టవచ్చును. రంగులను చూడడం ద్వారా తెలుస్తుంది. అంతేగాని వాసన చూడడం లేదా పట్టుకోవడం, రుచి చూడడం వలన తెలియదు. అలాంటప్పుడు ఎవరైన రంగు అలికిడి వినిపిస్తేనే నేను దానిని రంగు అని ఒప్పుకుంటాను అని వాదించినచో అతడు మూర్ఖుడా? కాదా?. అదే విధముగా అలికిడి వినబడుతుంది. అలాంటప్పుడు ఒక వ్యక్తి నాకు ఫలాన వ్యక్తి శబ్దాలను నాకు చూపించినప్పుడే అది శబ్దం అని ఒప్పుకుంటాను అని వాదించినచో అతన్ని తెలివి తక్కువ వాడు అని అంటారా? లేదా?. అదే విధముగా సువాసనను పీల్చుడం వలన తెలుస్తుంది. అలాంటప్పుడు ఒక వ్యక్తి మీరు నాకు గులాబి వాసనను రుచి చూపించినప్పుడే ఒప్పుకుంటాను అని అనినచో అలాంటి వాడిని వివేకవంతుడని అనగలరా?. అందుకు భిన్నముగా రుచి చూసి పసిగట్టే పదార్థాలను అనగా పుల్లని, తీయని, చేదు, ఉప్పు వంటి వాటిని ఎవరైన వాసన ద్వారా వాటిని పసిగట్టాలని చూసినచో అలా ఎన్నడు పసిగట్టలేడు. మనకు కనిపించిన వాటినే నమ్మాలని, కనిపించని వాటిని నమ్మకూడదనే విషయం సరైనది కాదు. అలా అయినచో గులాబి వాసన, నిమ్మకాయల పులుపు, తేనే యొక్క తియ్యదనం, ఇనుము యొక్క గట్టిదనం, మాటల ప్రత్యేకతలను అన్నింటిని తిరస్కరించవలసి ఉంటుంది. ఎందుకనగా ఇవన్నియు మనకు కనిపించవు. అవి కేవలం వాసన చూడడం, రుచి చూడడం, పట్టుకోవడం, వినడం వలన తెలుస్తుంది. అలాంటప్పుడు దేవుడిని చూపిస్తేనే మేము విశ్వసిస్తాము అని అనడం ఎంతటి తప్పుడు ఆరోపణయో ఆలోచించండి. ఇలాంటి ఆరోపకులు గులాబి పూల సువాసనను లేదా తేనే యొక్క తియ్యదనాన్ని కళ్ళతో చూచియే నమ్ముతారా?. అలాంటప్పుడు దేవుడిని చూపించినప్పుడే నమ్ముతాము అని నిబంధన పెట్టడానికి గల కారణమేమిటి?.

ఇవియే గాకుండా మానవుని శరీరంలో ఎన్నో అవయవాలను చూడకుండానే ఉన్నాయని నమ్మవలసి ఉంటుంది. మానవులందరు తమ హృదయాన్ని, ఉపిరితిత్తులను, కాలేయాన్ని, మేదడును, ప్రేగులను తన కళ్ళతో చూచియే నమ్ముతున్నాడా?. చూడకుండానే నమ్ముచున్నాడా?. ఒకవేళ ఆ అవయవాలను అతడికి చూపించడానికి అతని శరీరంలో నుండి తీసినచో అతడు అక్కడికక్కడే మరణించును. చూసే భాగ్యమే లభించదు.

కంటితో చూసిన కూడ కనబడని వస్తువులు ఎన్నో ఉంటాయి అని తెలుపడానికి నేను ఈ ఉదాహరణలను ఇచ్చాను. ఐదు రకాల జ్ఞానేంద్రియాలతో వాటిని మనము తెలుసుకోవచ్చును. ఈ జ్ఞానేంద్రియాల ద్వారా కూడ తెలుసుకోలేని వస్తువులు కూడ ఉంటాయి. వాటిని గూర్చి ఇప్పుడు నేను మీకు తెలియజేయుదును. వాటిని గూర్చి తెలుసుకోడానికి మరో విధానమును ఉపయోగించవలసి ఉంటుంది. ఉదా॥ తెలివి తేటలు లేదా జ్ఞాపక శక్తి లేదా మేధస్సు. వీటిని ప్రపంచంలో ఏ వ్యక్తి కూడ తిరస్కరించడు. కాని ఎవరైన తెలివి తేటలను చూశారా?. దాని గురించి విన్నారా?. దానిని రుచి చూశారా?, దానిని వాసన చూశారా?. దానిని ఎప్పుడైన ముట్టుకున్నారా?. లేదు. అలాంటప్పుడు తెలివి తేటలు అనేవి ఉంటాయనే విషయం మనకు ఎలా తెలిసింది?. జ్ఞాపకశక్తి అనేది కూడ ఒకటి ఉన్నది అని ఎలా తెలిసింది?. మరల చూసుకున్నచో శక్తి సామార్థ్యములు, ప్రతి మానవునిలో ఎంతో కొంత శక్తి ఉంటుంది. బలహీనుడైనను, బలవంతుడైనను ఇరువురిలో కొంతనైన శక్తి ఉంటుంది. కాని ఆ శక్తిని నేటి వరకు ఎవరైన చూశారా?. దానిని గూర్చి విన్నారా?. దాన్ని పట్టుకున్నారా?, దాని రుచి చూశారా?. అలాంటప్పుడు శక్తి అనేది ఒకటి ఉన్నదని మనకు ఎలా తెలిసింది?. వాటిని మనం మన జ్ఞానేంద్రియాలతో తెలుసుకోలేమనే విషయాన్ని మూర్ఖుడి కంటే మూర్ఖుడు కూడ అర్థం చేసుకోగలడు. కేవలం వాటి ప్రభావాలను చూసి వాటిని మనం అర్థం చేసుకోగలము. ఉదా॥ మానవుడు అనేక సమస్యలలో చిక్కుకున్నాడని తెలిసినప్పుడు, కొంత సమయం ఆలోచించి అట్టి సమస్యలలో నుండి బయట పడుటకు కొన్ని మార్గాలను అన్వేషించును. అలా మానవుడు అట్టి సమస్యల నుండి బయట పడినప్పుడు ఇలాంటి కష్ట సమయాలలో సహకరించుటకు ఏదో అద్భుత శక్తి మానవునిలో ఉన్నదని చూసే వారు అర్థం చేసుకోగలరు. ఆ అద్భుత శక్తికే మనం తెలివి తేటలు అని పేరు పెట్టుకున్నాం. మొత్తానికి మనం తెలివి తేటలను మన జ్ఞానేంద్రియాలలో ఏ ఒక్కదానితో గుర్తుపట్టలేదు. కేవలం దాని అద్భుత ఫలితాలను చూసి, అలాంటి ఒక శక్తి ఉన్నదని మనం గ్రహించాము. అదే విధముగా మానవుడు పెద్ద పెద్ద బరువులను ఎత్తుచుండగా మనం చూస్తూంటాము. తద్వారా అతనిలో బరువులు ఎత్తుటకు కావలసిన ఏదో ప్రత్యేకత ఉన్నదని మనం గ్రహిస్తాము. తన కన్న బలహీనముగా ఉన్న వాటిని ఆధీనపర్చుకుంటాడు అని అర్థం చేసుకుంటాము. దానికే మనం శక్తి లేదా సామర్థ్యం అని పేరు పెట్టుకున్నాం.

అదే విధముగా అతి సూక్ష్మ పదార్థాలను తీసుకున్నచో, అవి మానవుని కంటికి కనిపించవు. కాని అవి చూపే ప్రభావాల వలన వాటి ఉనికిని నమ్ముతాము. అంతేగాని వాటిని చూసిగాని, పట్టుకొని గాని, రుచి చూసి గాని, వాసన చూసి గాని తెలుసుకోలేము.

అలాంటప్పుడు అతి సూక్ష్మమైన మహోన్నత దైవాన్ని కంటితో చూస్తేనే విశ్వసిస్తాము అని నిబంధనలు పెట్టడం ఎంతవరకు సమంజసం అవుతుంది. విద్యుత్‌ను ఎవరైన ఎప్పుడైన కళ్లారా చూశారా?. విద్యుత్ సహాయంతో టెలిగ్రాంను పంపిస్తుంటారు, యంత్రాలును నడిపిస్తుంటారు, వెలుతురును సృష్టిస్తారు. అలాంటప్పుడు విద్యుత్‌ను ఎవరైన తిరస్కరిస్తారా?. ఎథర్ చేసిన పరిశోధనలు జీవశాస్త్ర ప్రపంచములో ఒక విప్లవాన్ని సృష్టించాయి. కాని వాటిని నేటి వరకు ఏ శాస్త్రవేత్త అయినా కళ్లతో చూడడానికి, పట్టుకోవడానికి, వాసన చూడడానికి, రుచి చూడడానికి ఏదైన మార్గాన్ని కనుగొన్నాడా?. ఒకవేళ వాటిని తిరస్కరించినచో సూర్యకిరణాలు భూమిపై ఎందుకు పడుతున్నాయి అనే విషయం తెలుసుకోవడం సాధ్యంకాదు. ఇలాంటి ఎన్నో ఉదాహరణలు ఉన్నప్పటికి కేవలం దేవుని విషయంలోనే మేము దేవున్ని చూస్తేనే విశ్వసిస్తాము అని మాట్లాడడం ఎంతటి దౌర్జన్యం అవుతుందో ఆలోచించరా!. అల్లాహ్ తాలా కూడ కనిపిస్తాడు, కాని అతడు కనిపించే కన్నులతోనే మనం చూడాలి. అం ఒకవేళ ఎవరైన దేవున్ని చూడాలనుకున్నచో వారు ప్రపంచంలో ఉన్నటు వంటి అతని శక్తి, సమార్థ్యములను చూసినచో

అతడు గోప్యముగా ఉన్నప్పటికి మీపై బహిర్గమతగును. ఈ అంశంను అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఎంతో సంక్షిప్తముగా అసాధారణమైన రీతిలో ఇలా తెల్పినాడు: లా తుద్‌రికుహుల్ అబ్‌సారు వహువ యుద్‌రికుల్ అబ్‌సార వహువల్ ల్లతీఫుల్ ఖబీర్. (అన్ఆమ్: 104) అనగా కన్నులు అతనిని పొందలేవు. కాని అతడు స్వయముగా కన్నుల వరకు వచ్చును. అతడు సూక్ష్మదృష్టి గలవాడు, జాగరూకుడు. ఈ సూక్తిలో అల్లాహ్ తాలా మానవునితో నీ కన్నులు దేవున్ని చూచునట్టి అర్హతను కల్గి లేవు. ఎందుకనగా అతడు సూక్ష్మ ఉనికిని కల్గి యున్నవాడు. అతి సూక్ష్మాలు సాధారణముగా కంటికి కనిపించవు అనే అంశంను గూర్చి తెలియజేశాడు. ముందుగా తెల్పినట్లుగా శక్తి, సామర్థ్యము, వివేకం, ఆత్మ, విద్యుత్ వంటివి మనషి కంటికి కనిపించవు. అలాంటప్పుడు దేవుని అతి సూక్ష్మ ఉనికి వరకు మానవుని కన్నులు ఎలా చేరుకోగలవు?. మరి మానవులు దేవున్ని ఏ విధముగా చూడగలరు?. అతని ఉనికిని గూర్చి తెలుసుకొనుటకు గల మార్గమేది? అని చూసినచో అందుకు సమాధానం వహువ యుద్రికుల్ అబ్‌సార అనగా స్వయముగా అతడే కన్నులకు కనిపించును. మానవుని దృష్టి బలహీనముగా ఉన్నప్పటికి, దేవుని వరకు కనుచూపు చేరనప్పటికి దేవుడే స్వయముగా తన శక్తి సామర్థ్యములను బహిర్గత పర్చుటకు తన సంపూర్ణ లక్షణాలతో ప్రత్యక్షమై తన ఉనికిని మానవునికి చూపించును. మానవ కన్నులు దేవున్ని చూడలేకున్నను దేవుడే తన ఉనికిని తన అవదులులేని శక్తి, సామర్థ్యములతో అనేక కోణాలలో ప్రదర్శిస్తుంటాడు. కొన్ని సందర్భాలలో ప్రకృతి వైపరిత్యాలతో, కొన్ని సందర్భాలలో ప్రవక్త ద్వారా, కొన్ని సందార్భలలో కరుణాప్రపూర్ణతో, మరి కొన్ని సందర్భాలలో దుఆల ఆమోదంతో తన ఉనికిని తానే చాటుకుంటాడు.

దేవున్ని విశ్వసించడానికి “కన్నులతో చూడడం”ను ఆధారము చేసుకోవడం సమంజసం కాదని నిరూపించిన తరువాత, అందుకు కారణం ఒకవేళ చూడకుండా దేనిని నమ్మలేమని చెప్పినచో ఈ ప్రపంచంలో 4/5 భాగం వస్తువులను మనం తిరస్కరించవలసి ఉంటుంది. కొంత మంది శాస్త్రవేత్తల అభిప్రాయము మేరకు అన్నింటిని తిరస్కరించవలసి వస్తుంది. ఎందుకనగా వారి దృష్టిలో ప్రపంచములో ఏది కూడ దాని అసలు రూపంలో కనిపించడం లేదు. కేవలం ప్రతి రూపాలలోనే కనిపిస్తుంది. దేవుని ఉనికిని గూర్చి తెలుసుకోవడం కోసం ఎలాంటి ఆధారాలు ఉన్నాయి?, నన్ను నేనే పుట్టించుకోలేదు, నన్ను పుట్టించిన వాడు మరొకడు ఉన్నాడు అని మానవుడు విశ్వసించుటకు కావలసిన అంశంను గూర్చి ఇప్పుడు నేను ప్రస్తావించెదను.

**మొదటి ఆధారం:**

పవిత్ర ఖుర్ఆన్ ఆధ్యాత్మిక నిబంధనలన్నింటిని ఎంతో అద్భుతమైన మార్గాలను చూపిందనే అభిమతంతో నేను దైవ ఉనికికి చెందిన ఆధారము లన్నింటిని పవిత్ర ఖుర్ఆన్ సూక్తుల ద్వారానే ప్రవేశపెట్టెదను. వ మినల్లాహి తౌఫీఖు. మానవుడు ఈ ప్రపంచములోకి రాగానే మొట్ట మొదట వినికిడి ద్వారానే జ్ఞానంను తెలుసుకుంటాడు. కావున నేను కూడ మొదట వినికిడి ఆధారమునే ప్రస్తావించెదను.

అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఒక చోట ఈ విధముగా తెల్పినాడు: **ఖద్ అఫ్లహ మన్ తజక్కా ం వజకరస్మ రబ్బిహి ఫసల్లా ం బల్ తుఉసిరూనల్ హయాతద్దునియా ం వల్ ఆఖిరతు ఖైరున్ వ అబ్‌ఖా ం ఇన్ని హాజాలఫి స్సుహుఫిల్ ఊలా ం సుహుఫి ఇబ్రాహీమ వ మూసా ం** అనగా పవిత్రుడైనవాడు నిశ్చయముగా విజయుడైనవాడు. తమ ప్రభువు నామమును స్తుతించెను. ప్రార్థన (నమాజ్) సలిపెను. వాస్తవమునకు మీరు ప్రపంచ జీవితమునకు ప్రాధాన్యత నిత్తురు. నిజమునకు పరలోకము ఉత్తమమైనది. సదా ఉండునది. నిశ్చయముగా ఇది పూర్వపు గ్రంథములలో కూడ ఉన్నది. ఇబ్రాహీమ్ మూసా గ్రంథములలో కూడ.

ఈ సూక్తులలో అల్లాహ్ తాలా ఖుర్ఆన్‌ను వ్యతిరేకించు వారికి తర్కము చేసెను. అనగా తమ మనోవాంచలను అణగత్రొక్కుకున్న వారు, దేవుని ఉనికిని విశ్వసించువారు, ఆపై అతని స్వచ్ఛమైన విధేయులుగా కొనసాగువారు మాత్రమే ఎల్లప్పుడు సఫలీకృతులు అవుతారు, పవిత్రులవుతారు. ఈ బోధనల సత్యతకు నిదర్శనమేమనగా, ఈ బోధనలు పూర్వపు ధార్మిక గ్రంథాలలో కూడ లభించును. కావున ఆ కాలపు ప్రముఖ ధర్మాలైన క్రైస్తవం, యూదులు, మక్కా అవిశ్వాసులతో తర్కించుటకు హజ్రత్ ఇబ్రాహీం (అ) మరియు హజ్రత్ మూసా (అ) ఉదాహరణలు ఇవ్వబడ్డాయి. వారిని మీరు విశ్వసిస్తారు కదా, వారు కూడ ఈ బోధనలనే బోధించారు. కావున పవిత్ర ఖుర్ఆన్ దేవుని ఉనికి కోసం ఒక గొప్ప ఆధారమును ప్రవేశపెట్టడం జరిగింది. అదే మనగా అన్ని మతాలు ఈ బోధనలను బోధించాయని ఏకాభిప్రాయాన్ని కల్గియున్నారు. కావున ఈ ఆధారమును పరిశీలించినచో దాని స్వచ్ఛత, స్పష్టత మనకు అర్థమవుతుంది. వాస్తవానికి ప్రపంచములో ఉన్నటు వంటి అన్ని మతాలు ఈ సకల లోకాలను సృష్టించిన ఒక సృష్టి కర్త ఉన్నాడనే ఏకాభిప్రాయాన్ని కల్గి యున్నాయి. వివిధ దేశాలు మరియు పరిస్థితుల పరివర్తనం వలన ఆలోచనలు మరియు అభిప్రాయాలలో బేధాలు ఉండవచ్చును. కాని ఈ బేధాభిప్రాయాలు ఉన్నప్పటికి చారిత్రాత్మక మతాలన్నియు దేవుడు ఉన్నాడనే భావాన్ని కల్గి యున్నాయి. దేవుడి లక్షణాల విషయంలో కూడ బహుశా కొన్ని భిన్నాభిప్రాయాలు ఉండవచ్చును. ప్రస్తుత మతాలు అనగా ఇస్లాం, క్రైస్తవం, యూదత్వం, బౌద్ధమతం, సిక్కుమతం, హైందవత్వం , జర్తిష్ ధర్మము వంటి అన్ని ధర్మాలు ఏకేశ్వరుడు, యెలోవియం, పరమేశ్వరుడు, పరమాత్మ, సద్గురు, యజ్దాన్ వంటి వారిని విశ్వసిస్తారు. కాని ప్రపంచపు చరిత్రలో నుండి కనుమరుగై పోయిన మతాల విషయంలో కూడ వారి పురాతత్వ ఆనావాళ్ల ద్వారా, ఆ మతాలు దూరంగా ఉన్న అమెరికాలో ఉన్నా, లేదా ఆఫ్రికా ఖండాల్లోని అడువులలో ఉన్నా, లేదా ఈజిప్ట్‌లో ఉన్నా, ఇంగ్లాండ్‌లో ఉన్నా, జవాస్మార్టర్, జపాన్, చైనా, సైబీరియా, మంచురియాలో ఉన్నా కూడ వారందరు ఒకే దేవుడిని ఆరాధించే వారని, అనుసరించేవారని తెలుస్తుంది. ఈ మతాలు ఏకేభిప్రాయాన్ని ఎలా కల్గియున్నాయి. అమెరికాలో ఉన్న వారికి భారతదేశపు సిద్ధాంతాల గురించి, చైనాలో ఉన్నవారికి ఆఫ్రికాదేశ సిద్ధాంతాల గురించి తెల్పినది ఎవరు?. ఇప్పుడు ఉన్నట్లుగా పూర్వ కాలంలో రైలు, తంతితపాల, టెలిగ్రాము వంటి సాధానలు ఏమి లేవు కదా!. నేడు ఉన్నట్లుగా విమానాలు కూడ అధికముగా లేకుండెను కదా!, కేవలం గుర్రాలు, కంచర గాడిదలు, సముద్రపు పడవల ప్రయాణమే కదా ఉన్నది. నేడు మనం ఒక రోజులో చేసే ప్రయాణంను వారు వాటి ద్వారా నెలల తరబడి చేసేవారు కదా!. ఆ కాలంలో అనేక దేశాలు ఇంకా కనుగొనబడలేదు కదా!. అలాంటి వివిధ ప్రాంతాలలో, వివిధ సాంప్రదాయాలలో, ఒకరికి మరొకరితో పరిచయం లేని ఆ కాలంలో ఏకేశ్వర సిద్ధాంతాన్ని ఎలా వారు ఏకీభవించారు. కల్పిత కథనాలలోనే ఇద్దరు వ్యక్తుల అభిప్రాయం కుదరడం కష్టముగా ఉంటుంది. అలాంటప్పుడు పరస్పరం సంభాషించుకునే అవకాశమే లేని సమయంలో ఇన్ని దేశాలు, ఇన్ని జాతుల మధ్య ఏకాభిప్రాయము ఎలా కుదిరింది?. ఇది కేవలం ఇస్లాం తెలిపినట్లుగా ఒక అపరిచిత మాధ్యమము ద్వారా వివిధ జాతులు, వివిధ ప్రాంతాలలో ఈ ఏకేశ్వరత్వంను గూర్చి బహిర్గతం చేయడం వలనే ఏకాభిప్రాయము కుదిరింది అనడానికి ఇది సంఘటన ఆధారము కాదా!. ఏదేని సమస్యపై వివిధ జాతులకు చెందిన చరిత్రకారులు ఏకాభిప్రాయమును కల్గియున్నప్పుడు దానిని శంకించకూడదనేది అభిమతం. కావున ఈ సమస్యపై వేలాది, లక్షలాది జాతులు ఏకాభిప్రాయాన్ని కల్గియున్నప్పుడు ఏదో ఒక అద్భుతాన్ని చూసే ప్రపంచీకులందరు ఏకేశ్వరత్వానికి అలవాటు పడ్డారని ఎందుకు నమ్మకూడదు.

**రెండవ ఆధారం:**

పవిత్ర ఖుర్ఆన్ దేవుని ఉనికి కోసం ఇచ్చిన రెండవ ఆధారం ఈ సూక్తి ద్వారా తెలుస్తుంది: వ తిల్‌క హుజ్జతునా ఆతైనాహా ఇబ్రాహీమ అలా ఖౌమిహి నర్ఫ ఉ దరజాతిన్ మన్ నషాఉ ఇన్న రబ్బక హకీమున్ అలీమున్ ం వవహబ్‌నా లహూ ఇస్‌హాఖ వ యఅఖూబ ఖుల్లన్ హదైనా వ నూహన్ హదైనా మిన్ ఖబ్‌లు వ మిన్ జుర్రియతిహీ దావూద వ సులైమాన వ అయ్యూబ వ యూసూఫ వ మూసా వ హారూన వ కజాలిక నజ్‌జిల్ ముహ్‌సినీన్ ం వ జకరియ్యా వ యహయా వ ఇసా వ ఇల్‌యాస కుల్లున్ మిన స్వాలిహీన్ ం వ ఇస్మాయీల వల్ యసఅ వ యూనూస వ లూతన్ వ కుల్లన్ ఫజ్జల్‌నా అలల్ ఆలమీన్ ం. (అన్ ఆమ్: 84-87) మరల కొన్ని సూక్తుల తరువాత ఇలా తెల్పినాడు: ఉలాయిక అల్లజీన హదల్లాహు ఫబిహుదాహుముఖ్తదీ ఖుల్ ల్లా అస్‌అలుకుం అలైహి అజ్‌రన్ ఇన్ హువ ఇల్లా జిక్‌రా లిల్ ఆలమీన్ ం. (అన్ఆమ్: 91) అనగా ఇది మా నిదర్శనము. మేము దానిని ఇబ్రాహీమ్‌నకు, అతని జాతికి విరుద్ధముగా ప్రసాదించి యుంటిమి. మేము కోరిన వాని అంతస్తులను పెంచదము. నిశ్చయముగా నీ ప్రభువు చాలా వివేక వంతుడు, సర్వజ్ఞుడు. మేము అతనికి ఇస్‌హాక్ మరియు యాకూబ్‌లను ప్రసాదించితిమి. అందరికి మేము మార్గదర్శకము చూపితిమి. దీనికి పూర్వము మేము నూహ్‌కు మార్గదర్శక మొసంగి

యుంటుమి. అతని సంతానంలో దావూద్, సులేమాన్, అయ్యూబ్, యూసుఫ్, మూసా, హారూన్‌ను కూడ (మార్గదర్శన మొసంగియుంటిమి). ఈ విధముగానే మేము మేలు చేయువారికి ప్రతిఫలము ప్రసాదింతుము. మరల ఇలా తెల్పినాడు: అల్లాహ్ మార్గదర్శనము చూపిన వారే వీరు. కనుక (అల్లాహ్ ప్రసాదించిన) వారి మార్గదర్శనమును అనుసరించుము. నీవు ఇట్లనుము. దీనికి బదులుగా నేను మీతో ఎట్టి ప్రతిఫలమును ఆశించను. ఇది సర్వలోకములకు ఒక ఉపదేశము మాత్రమే. ఈ సూక్తులలో అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినాడు: ఇంత మంది పుణ్యాత్ములు, పవిత్రులు ఒక విషయంపై సాక్ష్యమిస్తున్నప్పుడు ఆ విషయాన్ని విశ్వసించాలా లేక అవగాహన లేని వారు, తమ నడవడికతో అంత గొప్పవారి నడవడికను పోల్చుకోలేని వారు చెప్పే మాటలను విశ్వసించాలా?. నిజం చెప్పాలంటే ఎవరైతే తమ నడవడిక మరియు ప్రవర్తనల ద్వారా ప్రపంచంలో తమ పవిత్రతను, పుణ్యప్రభావాలను స్థిరపర్చుతూ, పాపాల నుండి తమను తాము కాపాడుకుంటూ అసత్యం పలుకకుండా ఉన్నవారిని ప్రతి ఒక్కరు అనుసరిస్తూ వారికి భిన్నముగా ఉన్న ఇతరుల మాటలను తిరస్కరించడం ప్రతి ఒక్కరి బాధ్యత. కావున మనం ఈ విషయంలో చూసినచో సద్గుణాలను, సత్యమును వ్యాపింపజేసిన మహాత్ములందరు మరియు తమ సత్ప్రవర్తనల ద్వారా ప్రపంచములో తమ ముద్రను వేసిన వారందరు కలసి ఈ ప్రపంచానికి ఒక పోషకుడు ఉన్నాడని సాక్ష్యమిస్తున్నారు. అతడినే వివిధ భాషలలో అల్లాహ్ అని, దేవుడని, పరమేశ్వరుడని పిలుస్తుంటారు. భారతదేశపు సత్పురుషులలో శ్రీరామ చంద్రుడు (అ), శ్రీ కృష్ణుడు (అ), ఈరాన్ సత్పురుషులలో జర్తిష్ (అ), ఈజిప్ట్ సత్పురుషులలో మూసా (అ), నాస్రా సత్పురుషులలో ఏసుక్రీస్తు (అ), పంజాబ్ సత్పురుషులలో బాబా నానక్ (అ), మరల సత్పురుషులందరి మకుతం, అరబ్ దేశ తేజస్సు ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గలరు. వారి జాతి వారికి బాల్యంలోనే సత్యవంతుడు అని బిరుదు నిచ్చింది. వారు ఇలా అన్నారు: ఫఖద్ లబిస్తు ఫికుం ఉమురన్ (యూనూస్: 17) నేను మీలో నా జీవితాన్ని గడిపాను. ఎప్పుడైన నేను అబద్ధం పలికినట్లు మీరు నిరూపించగలరా! అని ప్రశ్నించగా, వారి జాతి ఎలాంటి అభ్యంతరంను వ్యక్తపర్చలేదు. వారే గాకుండా వేలాది మంది సత్పురుషులు తమ తమ కాలంలో ఈ ప్రపంచంలో అవతరించి ముక్త కంఠంతో ఒక్కడే దేవుడు ఉన్నాడు అని ఎలుగెత్తి చాటారు. అంతేగాకుండా వారందరు మేము అతనిని చూశాము, అతనితో మాట్లాడాము అని ప్రకటించారు. ప్రపంచములో విశిష్టతలు సాధించిన గొప్పగొప్ప తత్వ వేత్తలు ఆ సత్పురుషులు చేసి చూపిన పనిలో వెయ్యివ వంతు కూడ చేసి చూపలేదు. ఒకవేళ ఆ సత్పురుషుల జీవితాలను మరియు ఈ తత్వవేత్తల జీవితాలను పోల్చిచూసినచో ఈ తత్వవేత్తలు కేవలం మాటలతోనే సరిపెట్టారు కాని చేతలలో మాత్రం సున్నాకు సున్నాయే. ఆ సత్పురుషులు చూపిన సత్యం, సన్మార్గమును ఈ తత్వవేత్తలు ఎక్కడ చూపగలరు?. తత్వవేత్తలు ప్రజలను సన్మార్గములో నడుచుకొమ్మని సలహాలు ఇస్తారు, కాని స్వయముగా వారు మాత్రం తప్పుడు మార్గాలను వీడరు. కాని ఈ తత్వవేత్తలకు భిన్నముగా ఆ సత్పురుషులను చూసినచో వారు సత్యమార్గం కోసం వేలాది కష్టాలను అనుభవిస్తుంటారు. అంతేగాని వారి పాదాలు ఎన్నడు వెనుకంజ వేయలేదు. హత్యాయత్నాలు కూడ జరిగాయి, వారిని వారి స్వస్థలాల నుండి బహిష్కరించారు. వారిని వీధులలో, రహదారులలో అవమానించుటకు ప్రయత్నించారు. వారి నుండి ప్రపంచీకులందరు ముఖమును చాటేసుకున్నారు. అయినా కూడ వారు తమ మార్గంను వీడలేదు. ప్రజల కోసం అబద్ధము పలికి తమను తాము రక్షించుకోలేదు. వారి ఆచరణలు, వారికి గల ప్రాపంచిక విద్వేషము, ప్రదర్శనల నుండి దూరం ఉండడం వంటివి వారు నిస్వార్ధులని నిరూపించాయి. ఏదో ఆశించి వారు పని చేసేవారు కాదు. అలాంటి సత్యవంతులు, నమ్మకస్తులు ముక్త కంఠంతో మేము దేవుడిని చూశాము, అతని మాటలను విన్నాము, అతని వైభవమును దర్శించుకున్నాము అని తెల్పుచున్నప్పుడు వారి మాటలను ఏ కారణం చేత తిరస్కరిస్తున్నారు. ప్రతి రోజు అబద్ధము పలుకే వారు కూడ కొందరు ఏకమై ఒక విషయంలో సాక్ష్యమిచ్చినచో అట్టి సాక్ష్యమును కూడ స్వీకరిస్తుంటాము. ఒకరి పూర్వా పరాలు తెలియకున్నా వారు పత్రికలలో తమ పరిశోధనలను గూర్చి వ్రాసినప్పుడు మనం వాటిని నమ్ముతుంటాము. కాని నమ్మనివి ఏమైన ఉన్నచో అవి కేవలం సత్పురుషుల వాఖ్యములు మాత్రమే. లండన్ ఒక నగరం అని ప్రపంచీకులు తెల్పుతుంటారు, దానిని మనం అంగీకరిస్తాము, భూగోళ శాస్త్రవేత్తలు అమెరికా ఒక ఖండం అని వ్రాసారు. అయినా కూడ మనం దానిని నమ్ముతుంటాము. పర్యాటకులు సైబీరియా ఒక విశాలమైన జనజీవన రహిత దేశం అని అంటు ఉంటారు, మనం దానిని తిరస్కరించడం లేదు. ఎందుకు?. ఎందుకనగా అనేక మంది సాక్షులు అందుకు సాక్ష్యాన్ని ఇచ్చారు. వాస్తవానికి ఆ సాక్షులను గూర్చి మనకు సరిగా ఏమియును తెలియదు. అనగా వారు సత్యవంతులా? లేక అబద్ధమాడువారా? అని. కాని దేవుని ఉనికిపై ప్రత్యక్ష సాక్ష్యము ఇచ్చు మహాత్ముల సత్యం ఉదయించే సూర్యుని వలే ప్రకాశిస్తుంది. వారు తమ ప్రాణాలను, ధనమును, గౌరవాన్ని, స్వస్థలాలను విడిచి పెట్టి ప్రపంచములో సత్యమార్గమును స్థిరపర్చారు. అలాంటప్పుడు ఆ పర్యాటకుల, భౌగోళిక శాస్త్రవేత్తల మాటలను నమ్ముచూ, సత్పురుషుల వాఖ్యములను విశ్వసించక పోవడం ఇదెక్కడి ధర్మము అనబడుతుంది. ఒకవేళ లండన్ ఉన్నదని కొందరు వ్యక్తులు తెలుపడంతో అది నిజమైనచో, వేలాది సత్పురుషులు దేవుడు ఉన్నాడని సాక్ష్యమిస్తున్నప్పుడు మరి ఎందుకు విశ్వసించడం లేదు.

మొత్తానికి వేలాది సత్పురుషుల సాక్ష్యము, అది కూడ దేవుడు ఉన్నాడని ప్రత్యక్ష సాక్ష్యము ఇచ్చినప్పుడు ఎట్టి పరిస్థితులలో ఆ సాక్ష్యము రద్దు చేయబడదు. ఈ సత్పురుషులు దేవుడు ఉన్నాడని ముక్తకంఠంతో చెబుతుండగా, ఆధ్యాత్మికత అంటే ఏమిటో తెలియని వారు కూడ దేవుడు ఉన్నాడని చెబుతున్న వారి మాటలను నమ్మకండి అని అంటూ ఉంటే ఆశ్చర్యం వేస్తుంది. వాస్తవానికి సాక్ష్యాన్ని పరిగణలోకి తీసుకొను విధానమును చూసినచో ఒకవేళ ఇద్దరు సమస్థాయి సత్పురుషులు ఒక విషయంలో సాక్ష్యమిచ్చినపుడు ఒకరు నేను ఫలాన వస్తువును చూడలేదు అని సాక్ష్యమిచ్చినప్పుడు మరొకరు నేను ఆ వస్తువును చూశాను అని సాక్ష్యమిచ్చినప్పుడు చూసిన వ్యక్తి సాక్ష్యమునకే ప్రాధాన్యత నివ్వడం జరుగుతుంది. ఎందుకనగా ఒకరి చూపు ఆ వస్తువుపై పడకపోవడం సాధ్యమే అయి ఉండవచ్చును. కాని ఒకరు చూడకుండానే చూశానని భావించడం మాత్రం సాధ్యము కాదు. కావున దేవుడిని చూశామని సాక్ష్యమిచ్చువారి సాక్ష్యం దేవుడిని తిరస్కరించువారిపై ప్రాధాన్యతను సంతరించు కొంటుంది.

**మూడవ ఆధారం:**

పవిత్ర ఖుర్‌ఆన్ తెల్పినటు వంటి మూడవ ఆధారము మానవ నైజమే స్వయముగా దేవుని ఉనికికి ఒక గొప్ప నిదర్శనం. ఎందుకనగా కొన్ని తప్పులను చేయాలనుకున్న కూడ మానవ స్వభావం అందుకు ఏమాత్రం అంగీకరించదు. ఉదా॥ తల్లి, చెల్లి, కూతురు వంటి వారి పట్ల అసాంఘీకముగా వ్యవహరించడం, మల మూత్రముల వంటి వాటిని దూరముగా ఉండడం. అబద్ధం. ఒక నాస్తికుడు కూడ అబద్ధము ఆడుటకు సుముఖముగా ఉండడు. అలా ఎందుకు?. దేవుడు లేడని విశ్వసించేవారే ఎందుకు సుముఖముగా ఉండడం లేదు?. మానవులు ఎందుకు తల్లి, చెల్లి, కూతురు మరియు ఇతర మహిళల పట్ల ఒక వ్యత్యాసాన్ని చూపుతున్నారు. అబద్ధాన్ని ఎందుకు ఇష్టపడడం లేదు. పైన పేర్కొన్నవి తప్పులని ఎలా నిర్ధారించగలరు?. ఒక అత్యున్నత ఉనికి ప్రభావం అతని హృదయంలో లేనిచో అతడు వీటిని ఎందుకు వాటి నుండి దూరముగా ఉంటున్నాడు?. అలాంటి వారి కోసం అబద్ధం, నిజం, న్యాయం అన్యాయం అన్ని సమానమే కావాలి కదా!. అతనికి మనస్సుకు నచ్చినట్లు వ్యవహరించ వచ్చును కదా!. అతని మనోవాంచనలపై ఆధిపత్యం వహిస్తూ, అతని హృదయంపై సింహాసనం ప్రతిష్టించుకున్న ధర్మ శాస్త్రము ఏది?. ఒక నాస్తికుడు దేవుడు లేడని మాట పరంగా దైవాధికారం నుండి బయటపడవచ్చును కాని స్వాభావికముగా దైవాధికారం నుండి బయటపడలేడు. అదే విధముగా పాపాల నుండి దూరం, వాటి గూర్చి మాట్లాడకుండా ఉండడం వంటివన్ని ఒక నిదర్శనం. ఒక చక్రవర్తికి సమాధానం ఇవ్వాలనే భయం వారి హృదయంలో కల్గుతుంది. కాని పైకి మాత్రం దైవాధికారాన్ని తిరస్కరించును. అందుకే అల్లాహ్ తాలా ఖుర్‌ఆన్ షరీఫ్‌లో ఈ విధముగా తెల్పినాడు: లా ఉఖ్సిము బి యౌమిల్ ఖియామతి ం వలా ఉఖ్సిము బిన్నఫ్సిల్లవ్వామతి (ఖియామత్: 2,3) అనగా దేవుడు లేడు, ప్రళయ దినము లేదు అని మానవులు భావిస్తుంటారు. కాని అది సరికాదు. పైగా మేము అట్టి అంశాలపై రెండింటిని సాక్ష్యముగా ప్రవేశపెట్టుచున్నాము. వాటిలో మొదటిది: మాట్లాడే ప్రతి మాట కొరకు ఒక ప్రళయ దినము నిర్ణయించబడింది. ఆ రోజు పుణ్యమునకు బదులుగా పుణ్యము, పాపమునకు బదులుగా పాపముగానే ప్రతిఫలముగా లభించును. ఒకవేళ దేవుడు లేనిచో పుణ్యపాపములకు ప్రతిఫలములు ఎందుకు లభిస్తున్నాయి. పరలోక ప్రతిఫల దినమును నిరాకరించువారు ఒక్కసారి

పరిశీలించి చూడండి. ప్రళయ దినము ఈ భూమండలంపై నుండే ప్రారంభమవుతుంది. వ్యభిచారులను శిక్షించెదరు. కాని వైవాహిక జీవితం సాగిస్తున్న వారిని శిక్షించరు. నిజానికి ఇరువర్గీయులు శారీరముగా ఒక్కటి అవుతుంటారు. రెండవ సాక్ష్యం పాశ్చాత్తపం చెందు ఆత్మ. అనగా మానవుని మనసాక్షి కూడ ఇలాంటి పనులను తప్పుగా, పాపములుగా భావించి అసహించుకొనును. నాస్తికులు కూడ వ్యభిచారాన్ని, అబద్దాన్ని చెడుగా భావించెదరు. అహం, ఈర్ష్యను చెడుగా భావిస్తుంటారు. అలా ఎందుకు?. వారి వద్ద ఎలాంటి ధర్మశాస్త్రము లేదు. ఎందుకనగా, వారి మనస్సు అట్టి పనులను చెడ్డవిగా భావించును, చెడుగా భావించుటకు గల కారణం అట్టి పనులు చేసినచో ఒక రోజు తప్పక నాకు సర్వోన్నతాధికారి నుండి శిక్ష విధించబడును అనే భయం వారి మనస్సులో కల్గుతుంది. కాని ఆ విషయాన్ని వారు మాటల రూపంలో ఆమోదించరు. ఈ విషయాన్నే బలపరుస్తూ అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ విధముగా తెల్పుచున్నాడు. ఫఅల్ హమహా ఫుజూరహా వతఖ్వాహా (శంష్: 9). అనగా అల్లాహ్ తాలా ప్రతి మనస్సుకు మంచి చెడుల విక్షణ జ్ఞానాన్ని కల్పించాడు. కావున మంచి చెడుల భావనలే స్వయముగా దేవుని ఉనికి ఒక గొప్ప నిదర్శనం. ఒకవేళ దేవుడు లేకున్నచో ఒక పనిని మంచిదని, మరొక పనిని చెడ్డదని నిర్ణయించడానికి ఎలాంటి కారణం ఉండదు. మనస్సుకు నచ్చినట్లు వ్యవహరించవచ్చును.

**నాలుగవ ఆధారం:**

పవిత్ర ఖుర్‌ఆన్ ద్వారా దైవ ఉనికిని గూర్చి తెలియు మరొక ఆధారం ఏమిటనగా, వ అన్న ఇలా రబ్బికల్ మున్‌తహా ం వ అన్నహు హువ అజ్‌హక వ అబ్‌కా ం వ అన్నహు హువ అమాత వ అహ్‌యా ం వ అన్నహు ఖలఖ జ్జౌజైనిజ్జకర వల్ ఉన్‌సా ం మిన్ నుత్‌ఫతిన్ ఇజా తుమ్‌నా ం (అన్నజ్మ్: 43-47). అనగా : తుదకు నీ ప్రభువు వైపునకే పోవలసియున్నది. అతడే నవ్వించును, అతడే ఏడ్పించును కూడ. చంపునది అతడే, బ్రతికించునది అతడే. ఆడమగలను జతలుగా పుట్టించినది అతడే, వేయబడు ఇంద్రియం నుండి.

ఈ సూక్తులలో అల్లాహ్ తాలా మానవునికి ఈ విషయం వైపు సూచించెను. ప్రతి క్రియకు ఒక కర్త ఉంటాడు. కావున ప్రతి పనికి ఒక పనిచేయువాడు తప్పక ఉండవలెను. కావున ఈ ప్రపంచాన్ని శ్రద్ధతో పరిశీలించుము. అప్పుడు సర్వములన్నియు చివరికి ఒక సర్వోన్నతాధికారుని చెందకు చేరి నిలిచిపోవునని నీకు తెలియును. అతడే అట్టి సర్వములకు మూలం. అతని సంజ్ఞలతోనే అవి కొనసాగును. ఈ క్రమంలోనే అల్లాహ్ తాలా మానవునికి ప్రారంభ దశలను గూర్చి గుర్తు చేస్తున్నాడు. నీ జన్మ కేవలం ఒక ఇంద్రియంతోనే జరిగింది. అలా మీరు ఇంకా పరిశీలన దృష్టితో చూసినచో ఇంకా అధములుగానే పరిగణించబడుతారు. అలాంటప్పుడు మరి మీరు ఎలా తమను తాము సృష్టికర్తలుగా భావించుకుంటున్నారు. సృష్టి కర్త లేకుండా సృష్టి ఉండదు కదా!. మానవుడే తన కర్త కాదు కదా! ఎందుకనగా అతని స్థితిని పరిశీలించి చూసినచో అతడు క్రింది స్థాయి నుండి ఒక విధముగా చెప్పదలచినచో చాలా అధమ స్థాయి నుండి ఈ స్థాయికి చేరుకున్నాడు. నేటి స్థితిలో కూడ అతడు సృష్టి కర్త కానప్పుడు అంతకన్న బలహీన స్థితిలో ఉన్నప్పుడు అతడు ఎలా సృష్టికర్త అయినాడు. కావున మానవుడిని సృష్టించిన సృష్టికర్త మరొకరు ఉన్నారని, అతనికి అసాధారణమైన శక్తి సామర్థ్యాలు ఉన్నాయని, అతనికి ఎలాంటి పరిధులు లేవని అంగీకరించాలి. మొత్తానికి మానవుని ప్రగతి పరంపర స్థాయిని పరిశీలించి చూసినచో అందుకు సాధనాలు అతి సూక్ష్మాలని తెలుస్తుంది. చివరికి ఒక స్థాయికి చేరుకున్న తరువాత ప్రపంచ జ్ఞానులందరు ఇకపై తమ పరిధి ముగిసిందని, ఇలా ఎందుకు జరిగిందో తమకు తెలియదని సమాధానం ఇస్తారు. ఆ స్థితిలోనే దేవుడు తన కార్యక్రమాలను కొనసాగిస్తుంటాడు. అలా ప్రతి శాస్త్రవేత్త చివరికి ఇలా రబ్బికల్ మున్‌తహా అనగా ప్రతి వస్తువుకు అంతం గలదు. అలా అది మానవ విజ్ఞత పరిధిలోకి రాని ఒక ఉనికిపై ఆ ముగిస్తుంది. ఆ ఉనికినే దైవం అంటారు. ఈ ఆధారాన్ని ఒక మూర్ఖుడు కూడ అతి సులువుగా అర్థం చేసుకోగలడు.

ఇలా చెప్పుకోవడం జరుగుతుంది. దేవుడు ఉన్నాడని నీ వద్ద ఎలాంటి సాక్ష్యం ఉన్నదని ఒక ఆదివాసిని ప్రశ్నించగా, అతడు " అడివిలో ఒంటె పెడను చూసి ఇక్కడి నుండి ఒంటె వెళ్ళిపోయిందని నేను చూసి చెప్పగలను, అలాంటప్పుడు ఇన్ని రకాల ప్రాణులను చూసి వీటికి ఒక సృష్టి కర్త ఉన్నాడని నేను అర్థం చేసుకోలేనా?" అని సమాధానం ఇచ్చాడు. వాస్తవానికి ఇది కూడ సరైన సమాధానమే. పైగా స్వాభావికమైన సమాధానం. ఈ ప్రాణులన్నింటిని మానవుడు పరిశీలన దృష్టితో చూసినచో చివరికి వీటన్నింటిని సృష్టించిన ఒకసృష్టి కర్త ఉన్నాడనే వాస్తవాన్ని అంగీకరించవలసి ఉంటుంది.

**ఐదవ ఆధారం:**

దైవ ఉనికి కొరకు పవిత్ర ఖుర్‌ఆన్ ప్రవేశపెట్టిన ఐదవ ఆధారం ఏమిటనగా, ఆ ఆధారం పైన తెల్పిన ఆధారమును పోలి యున్నప్పటికి అంతకన్న గొప్ప బలమైన ఆధారం అది. పైగా అచట అత్యుత్తముగా సిద్దాంతీకరించబడింది. ఈ క్రమంలోనే అల్లాహ్ తాలా ఈ విధముగా తెలియజేశాడు.

తబారకల్లజి బియదిహిల్ ముల్‌కు వహువ అలా కుల్లి షైఇన్ ఖదీరు ం నిల్లజి ఖలఖల్ మౌత వల్ హయాత లియబ్‌లువకుం అయ్యుకుం అహ్‌సను అమలన్ వహువల్ అజీజుల్ ఘఫూర్ ం అల్లజి ఖలఖ సబ్అ సమావాతిన్ తిబాఖాన్ మా తరా ఫి ఖల్‌ఖి ర్రహ్మాని మిన్ తఫాఉతిన్ ఫఅర్‌జిఇల్ బసర హల్ తరా మిన్ ఫుతూరిన్ ం సుమ్మ ర్ జిఇల్ బసర కర్రతయిని యన్‌ఖలిబ్ ఇలైకల్ బసరు ఖాసిఅన్ వ హువ హసీరున్ ం (అల్ ములుఖ్: 2-5).

అనగా : ప్రభుత్వము మొత్తము ఎవని ఆధీనంలో ఉన్నదో అతడు ఒక్కడే శుభములు గలవాడని ఋజువైనది. అతడు కోరిన ప్రతి దానిపై ఎల్లప్పటికి అధికారము గలవాడతడు. మీలో ఎవడు కర్మల ప్రకారము ఉత్తమోత్తముడో, మిమ్ములను పరీక్షించుటకు అతడే మరణమును, జీవితమును పుట్టించెను. అతడు శక్తి మంతుడు, క్షమాగుణ ప్రపూర్ణుడు. సప్తాకాశములను అంతస్తులుగా పుట్టించినదే అతడు. నీవు దయామయుని సృష్టిలో ఎట్టి అంతరము చూడవు. కనుక దృష్టిని సారించుము. నీవు ఏదేని రంధ్రము చూడగలవేమో?. మరోసారి దృష్టిని సారించుము. దృష్టి అపజయము నొంది, అలసి వేసారి నీ వైపు తిరిగి వచ్చును.

ఈ సృష్టియంతయు యాదృశ్చికముగా వెలుగులోకి వచ్చిందని కొందరు వాదిస్తుంటారు. యాదృశ్చికముగా అణువులు కలవడం వలన ఈ సృష్టి వెలుగులోకి వచ్చింది. అంతేగాకా ఈ విశ్వం స్వయముగా కొనసాగుచున్నది. దీనిని నడిపేవారు ఎవరు లేరని కూడ కొందరు సైన్స్ ద్వారా నిరూపించుటకు ప్రయత్నిస్తుంటారు. కాని అలాంటి వారికి అల్లాహ్ తాలా ఈ సూక్తులలో సమాధానం ఇస్తున్నాడు. యాదృశ్చికముగా వెలుగులోకి వచ్చిన ఏదియును ఒక క్రమబద్ధముగా, నిర్వాహన పరంపరంగా కొనసాగదు. అది కేవలం అసబద్ధముగా ఉంటుంది. వివిధ రకాల రంగులు కలసి నిస్సందేహముగా ఒక చిత్రము రూపుదిద్దుకోవచ్చును. కాని ఆ వివిధ రకాల రంగులనే ఒక కాగితంపై పోసినచో ఒక చిత్రము రూపుదిద్దుకొనునా?. ఇటుకలతో ఇల్లు కట్టబడుతుంది. అలా అని ఇటుకలను ఒకదానిపై మరొకటిని విసిరి వేసినచో కట్టబడిన ఇల్లులా తయారు అవుతుందా?. కొద్ది సేపు వారు చెప్పినది కూడ విందాము. కొన్ని సందర్భాలలో కొన్ని చర్యలు యాదృశ్చికముగానే జరుగుతాయి. కాని ఈ విశ్వమండల వ్యవస్థను చూసిన తరువాత ఏ మానవుడైన ఇదంత యాదృశ్చికముగానే వెలుగులోకి వచ్చింది అని అనగలడా!. భూమి కూడ దానికి అదే పుట్టుకొచ్చింది. మానవులు కూడ దైవికముగానే సృష్టించబడ్డారు అని కొద్ది సేపు అనుకుందాము. కాని మానవ జన్మను పరిశీలించి చూసినచో ఇంత గొప్ప పరిపూర్ణ జన్మ కేవలం యాదృశ్చికముగానే జరిగిందంటే నమ్మగలరా!. సాధారణముగా ఈ ప్రపంచంలో ఒక వస్తువు విశిష్టతను చూసి దానిని తయారు చేసిన వారిని గూర్చి చెప్పగలము. ఒక సౌందర్యమైన చిత్రమును చూసి దీనిని ఒక అనుభవజ్ఞులైన చిత్రకారుడు గీసాడని అర్థం చేసుకోగలము. అదే విధముగా ఒక అందమైన చూచిరాతను చూసి దీనిని ఒక లేఖకుడు వ్రాసాడని అర్థం చేసుకోగలము. అదే విధముగా మనం కూలంకుశంగా పరిశీలించిన కొద్ది అదే స్థాయిలో మనకు దానిని తయారు చేసినవారిని గూర్చి, లేదా దానిని వ్రాసిన వారిని గూర్చి , దాని ప్రత్యేకతను గూర్చి, దాని గొప్పతనంను గూర్చి మనకు అవగాహన ఏర్పడుతుంది. అలాంటప్పుడు ఇంత కట్టుదిట్టమైన ఈ ప్రపంచం స్వయముగానే వెలుగులోకి వచ్చిందనే ఆలోచనలు ఎందుకు కల్గుతున్నాయి. కొంచం ఈ విషయంలో ఆలోచించి చూడండి. మానవునిలో అభివృద్ధి సామర్థ్యములు ఉన్నట్లుగానే అతనికి తన ఆలోచనలను ఆచరణ ఒరవడిలోకి మార్చుటకు వివేకం ఉన్నది. అందుకు అనుగుణముగానే అతని శరీరాకృతిని రూపొందించడం జరిగింది. ఎందుకనగా అతడు కష్టపడి తన సంపదను తానే సంపాదించుకోవాలి, అందుకే అతనికి నడుస్తూ, పరుగెడుతూ

జీవనభృతిని సమకూర్చుకునే సామర్థ్యంను ఇవ్వడం జరిగింది. చెట్ల ఎరువు భూమిలో ఉన్నందునే వాటికి వేర్లను ఇవ్వడం జరిగింది. తద్వారా అవి వాటి నుండి తమ ఎరువును సేకరించును. అదే విధముగా సింహాం మాంసంపైనే ఆధారపడినందున దానికి వేటాడెందుకు గోర్లను ఇవ్వడం జరిగింది. గుర్రాలకు, ఎడ్లకు గడ్డియే జీవనాధరం కావున వాటికి వంగుటకు అనువైన మెడలను ఇవ్వడం జరిగింది. ఒంటెల జీవానాధరం ఆకులు, ముళ్ళ పొదలైనచో అందుకు అనుగుణముగానే ఎత్తైన మెడను ఇవ్వడం జరిగింది. ఇవన్నియు యాదృశ్చికముగానే జరిగాయా?. ఒంటెకు ఎత్తైన మెడ, సింహానికి పదునైన గొర్లు, చెట్లకు వేర్లు, మానవునికి కాళ్ళు ఇవ్వాలని యాదృశ్చికానికి తెలిసిపోయిందా?. యాదృశ్చికముగా జరిగిన పరిణామాలలో ఇంతటి క్రమబద్దీకరణ ఉంటుందని భావిస్తున్నారా?. అదే విధముగా మానవునిలో ఉపిరితిత్తులు ఉన్నందున గాలిని కూడ ఏర్పాటు చేయడం జరిగింది. నీరే జీవనాధరం అని తెలుసుకొని సూర్యుని మాధ్యమంతో మేఘాల ద్వారా వర్షాన్ని కురిపించడం జరుగుతుంది. కన్నులను ఇచ్చినచో వాటి ద్వారా ప్రయోజనం పొందుటకు సూర్యుని వెలుగును ప్రసాదించడం జరుగుతుంది. తద్వారా మానవుడు చూడగలుగుతాడు. చెవులు ఇచ్చినందున వినుటకు మధురమైన ఆలాపనలను సృష్టించడం జరిగింది. నాలుకతో పాటు రుచికరమైన పదార్థాలను తయారు చేయడం జరిగింది. ముక్కును ఇచ్చినందుకు సువాసనలను కూడ సిద్ధం చేయడమైనది. కావున ఒక్కసారి ఆలోచించండి. యాదృశ్చికము మీరు అన్నట్లుగానే మానవునిలో ఉపిరితిత్తులను ఏర్పాటు చేయవచ్చును కాని అందుకు కావలసిన గాలిని ఎలా ఏర్పాటు చేయగలదు. అదే విధముగా మానవునికి కన్నులు యాదృశ్చికముగా వచ్చినచో మరి ఆ కన్నులు ప్రయోజనం పొందుటకు కొన్ని కోట్ల మైళ్ళ దూరంలో సూర్యుడిని ఎవరు సృష్టించారు. యాదృశ్చికముగా చెవులు ఏర్పడినచో అవి వినడానికి మధురమైన ఆలాపనలను ఎవరు సృష్టించారు. మంచు ప్రాంతాలలో కుక్కలను, ఎలుబంట్లను యాదృశ్చికము పుట్టించినచో మరి అవి సురక్షితముగా ఉండడం కోసం వాటికి పొడువాటి వెంట్రుకలు ఉండాలని ఎవరు నిర్ణయించారు. యాదృశ్చికమే వేలాది జబ్బులను పుట్టించి మరల యాదృశ్చికమే వాటికి చికిత్సను కూడ వెలుగులోకి తీసుకవచ్చిందా?. యాధృశ్చికమే కుట్టుమొక్కను పుట్టించి అనగా దానిని ముట్టుకోగానే దురద పెడుతుంది, మరల యాదృశ్చికమే అందుకు చికిత్సగా పాలకూరను మెలకెత్తునట్లు చేసిందా?. నాస్తికుల యాదృశ్చికము కూడ విచిత్రముగానే ఉంటుంది. మరణంను నిశ్చయించడిన వాటికి జననంను కూడ మార్గముగా నిర్ణయించింది. మరణం లేని వాటినికి జననమే లేకుండా చేసింది. ఒకవేళ మానవుడు మరణం లేకుండా కేవలం జన్మిస్తూనే ఉన్నచో ఈ ప్రపంచం ఎన్నడో నాశనమయ్యేది. అందుకే మానవునికి మరణంను నిశ్చయించడం జరిగింది. కాని సూర్యుడు, చంద్రుడు, భూమి వంటి క్రొత్తవి జన్మించవు, పాతవి చనిపోవును. ఈ వ్యవస్థ ఆశ్చర్యము ను కల్గించడం లేదా?. సూర్య చంద్రులకు గురుత్వాకర్షణ శక్తి గలదు. అందుకే ఆ రెండు పరస్సరం డీ కొనకుండా ఒక దాని నుండి మరొకటిని దూరంగా ఉంచడం జరిగింది. వీటన్నింటిని పరిశీలించి చూసినచో వీటిని సృష్టించిన ఒక సృష్టి కర్త ఉన్నాడనే విషయం అర్థం కావడం లేదా?. అతడు కేవలం విజ్ఞుడే గాక, అసాధారణమైన విజ్ఞానాన్ని కల్గియున్నాడని, అతని వ్యవస్థలో ఎలాంటి లోపాలు, వ్యతిరేకతలు లేవని అర్థం కావడం లేదా?. నాకు మాత్రం నా చేతి వ్రేళ్ళు కూడ అతని ఉనికికి నిదర్శనమని అర్థమవుతుంది. నాకు విద్యను నేర్పించడం జరిగింది. ఒకవేళ నాకు సింహపు పంజాను నాకు ఇచ్చినచో నేను ఆ పంజాతో వ్రాయగలనా?. అందుకే సింహానికి పంజాను ఇవ్వడం జరిగింది. నాకు విద్యతో పాటు వ్రాసుకోవడానికి అనుగుణముగా వ్రేళ్ళను ఇవ్వడం జరిగింది.

పెద్ద పెద్ద రాజ్యాలలో వేలాది మంది వైజ్ఞానికులు ఆ రాజ్య ప్రయోజనాల కొరకు రాత్రింభవళ్ళు పాటు పడుతుంటారు. అయినా కూడ వారి తప్పుడు నిర్ణయాల వలన ఆయూ రాజ్యాలు భయంకరమైన ఆపదలో చిక్కుక పోవడాన్ని మనం చూస్తూనే ఉంటాము. కొన్ని సందార్భలలో ఆ రాజ్యాలు కుప్పకూలిపోతుంటాయి. అయినా కూడ ఒకవేళ ఈ సృష్టి వ్యవస్థ యంతయు కేవలం యాదృశ్చికముగానే భావించినచో, మరి వేలాది మంది వైజ్ఞానికుల నిర్ణయాలు తప్పుకాబడి నప్పుడు యాదృశ్చికము తప్పు చేయకపోవడం ఆశ్చర్యమును కల్గించడం లేదా?. కాని వాస్తవమేమనగా, ఈ సృష్టికి ఒక సృష్టికర్త ఉన్నాడు. అతడు ఎంతో అమితమైన విజ్ఞానానికి యజమాని, వైభోపేతుడు. కావున ఎటువైపు దృష్టి మరలించి చూసినను మీ దృష్టి మొత్తము పవిత్ర ఖుర్ఆన్ ఆదేశానుసారం నిరాశ నిసృహాలకు గురై వెనుకకు తిరిగి వస్తుంది. ప్రతి వస్తువులో ఒక పటిష్టమైన వ్యవస్థ గలదు. పుణ్యాత్ములు ప్రతిఫలమును, దుష్టులు శిక్షలను పొందెదరు. ప్రతి వ్యవస్థ తన కర్తవ్యమును సరైన స్థాయిలో నెరవేర్చుతున్నాయి. ఒక్క క్షణం కోసం కూడ అలసిపోవడం లేదు. ఇది చాలా విసృతమైన విజ్ఞానం, కాని నేను దాననిశ్రీనని ఇక్కడే ముగిస్తున్నాను. విజ్ఞుడికి సూచనలు చాలును.

**ఆరవ ఆధారం:**

పవిత్ర ఖుర్ఆన్ ద్వారా తెలియునదేమనగా, అల్లాహ్ తాలాను తిరస్కరించువారు ఎల్లప్పుడు అవమానించబడుతారు, నాశనమైపోతారు. నాస్తికులు అసత్యులనడానికి ఇది కూడ ఒక ఆధారమే. ఎందుకనగా అల్లాహ్ తాలా తనను విశ్వసించు వారికి ఎల్లప్పుడు జయమును ప్రసాదించును. ఫలితముగా వారు తమ శత్రువులపై ఆధిక్యమును సాధిస్తారు. ఒకవేళ దేవుడే లేనిచో ఈ సహాయ సహకారములు ఎక్కడి నుండి వస్తున్నాయి. ఈ క్రమంలోనే ఫిర్‌హౌన్ మరియు మూసాలను గూర్చి ఈ విధముగా తెల్పడం జరిగింది. ఫఖాల అనా రబ్బుకుమ్‌ల్ అఅలా ం ఫ అఖజహుల్లాహు నకాలల్ ఆఖిరతి వల్ ఊలా (అన్నాజిఆత్ : 25-26). అనగా మూసా (అ) అతనిని విధయేతను ప్రదర్శించమని తెల్పగా అతడు గర్వంతో దేవుడు ఎవరు?, నేనే దేవుడిని అని సమాధానం ఇచ్చాడు. అందుకు అల్లాహ్ తాలా అతడిని ఇహపరలోకాలలో అవమాన పరిచెను. కావున అల్లాహ్ తాలా నాస్తికులను ఏ విధముగా కించపర్చునో తెలియజేయుటకు ఫిర్‌హౌన్ ఘటనయే ఒక సృష్టమైన నిదర్శనం. అదియే గాకుండా ఈ ప్రపంచములో నాస్తికులు ఎన్నడు కూడ ఎలాంటి రాజ్యాన్ని ఏర్పాటు చేయలేదు. ప్రపంచంలో విజయం సాధించిన వారు, దేశదేశాలను జయించిన వారు, సంస్కర్తలు, చరిత్రను సృష్టించు వారందరు దేవున్ని విశ్వసించిన వారే. నాస్తికులు అవమానించ బడడం, కించపర్చబడడం, ఆ నాస్తిక జాతికి ప్రపంచంలో ఎలాంటి గుర్తింపు లేకపోవడం వంటి వాటికి ఏలాంటి అర్థం ఉండదా?.

**ఏడవ ఆధారం:**

దేవుని ఉనికికి మరో నిదర్శనం ఏమిటనగా, అతనిని విశ్వసించువారు, అతనిని నమ్మినవారు, అతనిపై స్వచ్ఛమైన అభిమానంను పెంచుకున్నవారు ఎల్లప్పుడు విజయమును సాధిస్తారు. ప్రజలు ఎంత వ్యతిరేకించినను వారికి ఎలాంటి ఇబ్బంది అనిపించదు. దేవుని ఉనికిని విశ్వసింప జేయుటకు ప్రతి దేశంలో కొందరు జన్మిస్తుంటారు. వారికి ఇతరుల కెవరికి ఎదురవ్వని వ్యతిరేకత ఎదురవుతుంది. అయినా కూడ ప్రపంచంలో వారి వ్యతిరేకత వారిని ఏం చేస్తుంది. శ్రీరామ చంద్రుడిని అడువులకు పంపిన వారు ఏమైన సు:ఖపడ్డారా?. రావణసురుడుకి చివరికి ఏం జరిగింది?. శ్రీరామ చంద్రుడి పేరు వేలాది సంవత్సరాలుగా ఉచ్చరించబడడం లేదా?. రావణసురుడిని ప్రజలు తిట్టుకోవడం లేదా?. అదే విధముగా శ్రీకృష్ణుడి సలహాను తిరస్కరించి కౌరవులు ఏం సాధించారు?. కురుక్షేత్రంలో వారు నాశనం కాలేదా?. ఫిర్‌హౌన్ చక్రవర్తి ఇస్రాయిలీలతో ఇటుకలను తయారు చేయించేవాడు. పైగా అతడు మూసా వంటి ఒక అమాయకుడిని తీవ్రముగా వ్యతిరేకించాడు. కాని అతడు మూసాకు ఎమైనా నష్టాన్ని కల్గించాడా?. అతడు సముద్రంలో మునిగి పోయాడు, ముసా (అ) చక్రవర్తి అయినారు. హజ్రత్ మసీహ్ (అ)ను ఒక ప్రపంచమే తిరస్కరించింది. వారి వ్యతిరేకత, వారి ప్రగతి రెండు స్పష్టమైనవే. ఏ విషయం గోప్యముగా లేదు. వారి శత్రువులు నాశనమైపోయారు, కాని మసీహ్ శిష్యులు అనేక దేశాలకు రాజ్యాధిపతులైనారు. మన ప్రియతమ నాయకుడు సల్లల్లాహు అలైహి వసుల్లం కూడ ఈ ప్రపంచంలో అందరి కంటే ఎక్కువ ఆ పవిత్ర దైవ నామమును వ్యాపింపజేయుటకు కృషి చేశారు. వారి కార్యదీక్షతను చూసి ఒక క్రైస్తవ రచయిత " వారికి దైవ పిచ్చి ఉండేది" (నవూజ్ బిల్లాహ్) అని వ్రాసాడు. ఎల్లప్పుడు దేవుడు దేవుడు అని స్మరించెవారు. వారి ఏడు తెగల వారు వారిని తీవ్రముగా వ్యతరేకించారు. పరిచయస్తులు, అపరిచితులు అందరు శత్రువులైనారు. అయినా కూడ వారి చేతుల మీదుగా ప్రపంచ సంపదలన్నియు జయించబడలేదా?. ఒకవేళ దేవుడే లేనిచో ఈ సహాయ సహకారములను ఎవరు అందించారు?. ఒకవేళ ఇవన్నియు యాదృశ్చికముగా జరిగినచో ఒక అవతారపురుషుడు దేవుని ఉనికిని నిరూపించుటకు అవతరించినచో ఈ ప్రపంచంలో వారు అవమానపడాలి. కాని వాస్తవమేమనగా దేవుని ఉనికి సుస్థిరపర్చుటకు వచ్చిన ప్రతి ఒక్కరు

గౌరవించబడ్డారు, అభిమానించబడ్డారు. ఈ విషయాన్నే పవిత్ర ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు: మన్ య్యతవల్లల్లహ వ రసూలహు వల్లజీన ఆమనూ ఫ ఇన్న హిజ్‌బల్లాహి హుముల్ ఘాలిబూన్ (మాఇయిదా: 57) అనగా ఎవరైతే అల్లాహ్ మరియు అతని ప్రవక్త, మరియు విశ్వాసులను తమ మిత్రులుగా చేసుకుంటారో వారే దేవున్ని విశ్వసించు వారు, వారే ఆధిక్యతను ప్రదర్శించు వారు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలి.

**ఎనిమిదవ ఆధారం:**

అల్లాహ్ తాలా దైవ ఉనికి నిదర్శనం కొరకు పవిత్ర ఖుర్‌ఆన్‌లో తెల్పిన 8వ నిదర్శనం ఏమిటనగా, అతడు దుఆలను స్వీకరిస్తాడు. ఎప్పుడైన మానవుడు ఆందోళన చెందుతూ అతని ముందు మోకరిల్లినచో అతడు అతని ఆర్తనాదాలను ఆలకించును. ఆ ఆమోదం ఏదేని ప్రత్యేక కాలంకు పరిమితమై ఉండదు. అన్ని సమయాలలో వాటి ఆమోద దృశ్యాలను మనం చూస్తుంటాము. ఈ క్రమంలోనే అల్లాహ్ పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ విధముగా తెల్పినాడు: ఇజా సఅలక ఇబాదీ అన్నీ ఫ ఇన్నీ ఖరీబున్ ఉజీబు దఅవత్తద్దాఇ ఇజా దఆని ఫల్ యస్తజీబూ లి వల్ యూమినూ బి లఅల్లహుం యర్‌షుదూన్ (బఖ్రాహ్: 187). అనగా నా దాసుడు నన్ను గూర్చి ప్రశ్నించినప్పుడు నేను ఉన్నాను అని, సమీపంలోనే ఉన్నానని, వారు పిలిచినప్పుడు వారి దుఆలను ఆలకిస్తాను అని వారికి తెలియజేయుము. కావున వారు కేవలం నా ఆదేశాలను పాటిస్తూ, నన్ను విశ్వసించవలెను. ఫలితముగా వారు మార్గదర్శనం పొందెదరు. ఇప్పుడు ఎవరైన దేవుడు దుఆలను స్వీకరిస్తాడు అని ఏ విధముగా తెలుస్తుంది?, దుఆలు చేయు వ్యక్తి పనులు యాదృశ్చికముగానే జరిగి ఉండవచ్చును కదా! ఎందుకనగా కొన్ని పనులు పూర్తి కావు కదా?, ఒకవేళ దుఆలన్ని స్వీకరించబడినచో అప్పుడు ఆలోచించేవాళ్ళము, కాని కొన్ని దుఆలు స్వీకరించబడినప్పుడు వాటిని దేవుడే స్వీకరించాడని, యాదృశ్చికముగా జరుగలేదని ఎలా అనగలము? అని అడిగినచో అందుకు సమాధానమేమనగా, దుఆలు ఆమోదించబడినప్పుడు ఒక సంకేతమును ప్రదర్శించును. ఈ క్రమంలోనే మన ప్రియతమ నాయకులు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్, మహ్దియే మవూద్ అలైహిస్సలాతు వస్సలాం దేవుని ఉనికికి నిదర్శనముగా ఈ ఆధారమును ప్రవేశపెట్టారు. తీవ్ర అనారోగ్యానికి గురైన కొందరు వ్యక్తులను ఎన్నుకొని, వారిని పంచుకోవాలి. ఆ తరువాత ఇతరుల భాగాలకు వచ్చిన రోగులందరికి వైద్యులతో చికిత్స చేయించండి. మరొక వైపు నేను నా భాగంనకు వచ్చిన వారి కోసం నేను దుఆ చేస్తాను. ఆ తరువాత ఎవరి భాగంలో ఉన్న రోగులు స్వస్థత పొందుతారో చూడండి అని తెలిపారు. ఇలాంటి పరీక్షలో ఇంకా ఏదైన సందేహం ఉంటుందా?. ఈ క్రమంలోనే పిచ్చిపట్టిన ఒక వ్యక్తిని పరీక్షించిన వైద్యులు అతనికి చికిత్స చేయడానికి నిరాకరించి, అతనికి ఎలాంటి చికిత్స లేదని వ్రాతపూర్వకముగా తెల్పి చెప్పినప్పుడు హుజూర్ (అ) టవవారి కొరకు దుఆలు చేయగా ఆ వ్యక్తి స్వస్థత పొందాడు. నిజానికి ఒక పిచ్చి కుక్క కరిచిన వ్యక్తికి పిచ్చి పట్టినప్పుడు అతడు సాధారణము స్వస్థత పొందలేడు. కావున దుఆల ఆమోదమే వాటిని స్వీకరించుటకు ఒక వైభవోపేతుడు ఉన్నాడనడానికి గట్టి నిదర్శనం. ఇలా దుఆలు స్వీకరించబడుటకు ఎలాంటి కాలనిర్ణయం లేదు, అన్ని సమయాలలో వాటి స్వీకరణ ప్రతిఫలాలను చూడవచ్చును. గత కాలంలో దుఆలు ఆమోదించబడినట్లే నేటి కాలంలో కూడ దుఆలు ఆమోదించబడుతాయి.

**తొమ్మిదవ ఆధారం:**

పవిత్ర ఖుర్‌ఆన్ ద్వారా దైవ ఉనికి నిదర్శనానికి తొమ్మిదవ ఆధారం దైవవాణి అని తెలుస్తుంది. ఈ నిదర్శనాన్ని నేను తొమ్మిదవ స్థానంలో పేర్కొనుచున్నప్పటికి ఇది చాలా గొప్ప అద్భుత నిదర్శనం. ఇది నిశ్చయముగా దేవుడు ఉన్నాడనే నమ్మకాన్ని కల్గిస్తుంది. ఈ క్రమంలోనే అల్లాహ్ తాలా ఈ విధముగా తెలిపాడు: యుసబ్బితుల్లాహు అల్లజీన ఆమనూ బిల్ ఖౌలి స్సాబితి ఫిల్ హయాతి ద్దునియా వఫిల్ ఆఖిరతి (ఇబ్రాహీం:28). అనగా అల్లాహ్ తాలా తన విశ్వాస దాసులకు ఈ ప్రపంచంలో మరియు పరలోకంలో నిజమైన విషయాలను వినిపించి వారిని పటిష్టపరుస్తాడు. కావున అన్ని కాలాలలో అల్లాహ్ తాలా అధిక మహాత్ములతో సంభాషిస్తుంటాడు. అలాంటప్పుడు అతనిని తిరస్కరించడం ఎలా సబబు అవుతుంది?. దేవుడు కేవలం ప్రవక్తలు, సందేశహరులతోనే గాకుండా దైవంపై పూర్తి విశ్వాసం ఉన్న దైవ మిత్రులందరితో అతడు సంభాషించును. మరి కొన్ని సందర్భాలలో తన పేద దాసునిపై దయను కురిపిస్తూ అతని సంతృప్తి కొరకు అతనితో కూడ సంభాషణలు కొనసాగించును. ఈ క్రమంలో ఈ భవదీయుడితో కూడ అతడు సంభాషించాడు. అంతే గాకుండా తన ఉనికికి నిదర్శనముగా ఆధారాలను కూడ చూపించాడు. కేవలం మంచివాళ్ళతోనే కాకుండా తన దైవత్వ అధికారమును నిరూపించుకోవడం కోసం కొన్ని సందర్భాలలో దుష్ట స్వభావం, చెడు కార్యకలపాలు చేయువారితో కూడ సంభాషిస్తాడు. ఈ క్రమంలోనే కొన్ని సార్లు తక్కువ జాతిగా భావించేవారికి, వ్యభిచారులకు కూడ సత్య స్వప్నాలు, దైవవాణులు అందించబడుతాయి. అలా వారికి అవి ఒక సర్వోన్నతుడి ఉనికికి గొప్ప నిదర్శనమని తెలుపబడుతాయి. కొన్ని సందర్భాలలో వాటిలో రహస్య విషయాలు ఉంటాయి. అవి వాటి సమయంలో పూర్తి గావించబడి అవి మానవ కల్పితాలకు అతీతమైనవని, అజీర్ణం వలన వచ్చినవి కావని సాక్ష్యమివ్వడం జరుగుతుంది. కొన్ని సందర్భాలలో కొన్ని వందల సంవత్సరాల తరువాత ఏం జరుగబోతుందో కూడ వాటిలో తెలుపడం జరుగుతుంది. ఫలితముగా ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులే వారి స్వప్నంలో వచ్చాయి లేదా యాదృశ్చికముగా పూర్తి గావించబడి ఉండవచ్చును అని అనడానికి అవకాశం లేకుండా ఉంటుంది. కావున మనం పరిశీలించి చూసినచో నేడు ప్రజలు ఆశ్చర్యమును వ్యక్తపరుచు విధముగా అభివృద్ధి చెందుతున్న క్రైస్తవులను చూసినప్పుడు ఇలా జరుగునని ముందుగానే తౌరాత్ మరియు ఇంజీల్‌లో పేర్కొనడం జరిగింది. అది కూడ పూర్తి స్పష్టముగా, వివరణతో గలదు. ఇవియే గాకుండా రాబోవు కాలంలో జరుగబోవు విషయాలను గూర్చి కూడ అందులో గలవు. ఉదా।। ఇజాల్ ఇషారు ఉత్తిలత్ ( తక్వీర్: 5). అనగా ఒక సమయంలో ఒంటెలను విచ్చలవిడిగా వదిలి వేయబడును. ముస్లింకు చెందిన హదీస్‌లలో అందుకు తగిన వివరణ కూడ గలదు. వల యుత్‌రకన్నల్ ఖిలాసు ఫలా యుస్‌ఆ అలైహా అనగా ఒంటెలతో పని చేయించుకోబడదు. కావున ఈ కాలంలో రైలును ఆవిష్కరించడం వలన ఆ భవిష్యవాణి పూర్తి గావించబడింది. రైలును గూర్చి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో వివరముగా తమ వాఖ్యములలో తెలిపారు. వాటి ద్వారా రైలు నమూన మొత్తం మన కన్నుల ముందు కదలాడుతుంది. పైగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉద్దేశం కూడ అది రైలు అనే ఈ సూచనల ద్వారా తెలుస్తుంది. ఆ వాహనం ఆవిరితో నడుస్తుంది. తన ముందు వదులుతున్న పొగలు కొండలను పోలినట్లు ఉండును. ఆ వాహనం పొడుగు మరియు వెడల్పును బట్టి చూసినచో అది గుర్రము వలె ఉండును. అది ప్రయాణిస్తున్నప్పుడు శబ్దం చేయును మొ।।నవి.

**రెండవది:** ఇజస్సుహుఫు నుషిరత్ (తక్వీర్: 11) అనగా పుస్తకాలు, పత్రాలు అధిక సంఖ్యలో ప్రచురించబడును. కావున నేటి కాలంలో ప్రిటింగ్ ప్రెస్‌ల ద్వారా ప్రతి రోజు ప్రచురితమయ్యే ప్రచురణలను గూర్చి ప్రత్యేకముగా చెప్పవలసిన అవసరమే లేదు.

**మూడవది:** ఇజన్నుఫూసు జువ్విజత్ (తక్వీర్: 8) మానవ సంబంధాలు పరస్పరం పెరిగిపోవడం, కలయికలకు మార్గలు సులువుగా కావడం వంటివి నేటి కాలంలో కన్న ఎక్కువ మరే కాలంలో కనిపించవు.

**నాలుగవది:** తర్జుఫు ర్రజిఫతు తత్‌బుహా ర్రాదిఫతు (నాజిఆత్: 6) వరుసగా అసాధారణమైన భూకంపాలు రావడం, చివరికి భూమి కంపించడం వంటివి కూడ ఈ కాలంలో మనం చూస్తూనే ఉన్నాము.

**ఐదవది:** వ ఇన్ మిన్ ఖర్‌యతిన్ ఇల్లా నహను ముహ్‌లికూహా ఖబ్‌ల యౌమిల్ ఖియామతి అవ్ ముఅజ్జిబుహా (బనీ ఇస్రాయీల్: 59). ప్రళయ దినము కంటే ముందు వరకు ఏ నగరం కూడ నాశనం కాకుండా లేదా ఎంతో కొంత దేవుని ఆగ్రహానకు గురి కాకుండా ఉండదు. కావున ఈ కాలంలోనే అంటువ్యాధులు, భూకంపాలు, తూఫాన్‌లు, అగ్ని పర్వతాలు లావాను బయటికి చిమ్మడం, పరస్పర యుద్ధాల వలన ప్రజలు మరణించడం వంటి వాటిని మనం చూస్తూనే ఉన్నాము. పైగా ఇవి ఎంత ఎక్కువగా సంభవిస్తున్నాయనగా, ఇంతటి స్థాయిలో గతంలో ఎన్నడు కూడ మనం చూడలేదు.

మరల ఇస్లాం ధర్మము ఎంత గొప్పదనగా దానిని విశ్వసించు వారి కొరకు ప్రతి శతాబ్దంలో కొందరు దేవునితో సంభాషణలు జరుపు వారు జన్మిస్తూనే ఉంటారు. పైగా వారి ద్వారా దేవుని ప్రకృతి సిద్ధ రహిత సంకేతాలు కూడ బహిర్గమవుతూ ఒక సర్వోన్నతుడు, సర్వజ్ఞుడు, సర్వశక్తి మంతుడైన ఒక అస్థిత్వం ఉన్నదనే విషయాన్ని నిరూపిస్తుంది. కావున నేటి కాలంలో కూడ ఎంతో సుదూరముగా ఉన్నటు వంటి, ఎవరికి తెలియని

వ్యక్తిపై దేవుడు తన దైవవాణిని అవతరింపజేశాడు. అదేమనగా, యాతీక మిన్ కుల్లి ఫజ్జిన్ అమీఖ్ యన్ సురుక రిజాలున్ నూహీ ఇలైహిం మినస్సమాఇ వలా తుసఇర్ లి ఖల్ఖిల్లాహి వలా తస్అమ్ మినన్నాస్ (బరహీనే అహ్మదియ్య, ప్రచురణ 1881, పుట 241, రుహాని ఖజాయిన్ సంపుటి 1, పుట 267 అనుబంధం). అన్ని మార్గాల నుండి ప్రజలు నీ వద్దకు చేరుకుంటారు. ఎంత ఎక్కువ సంఖ్యలో వస్తారనగా, దారులు ఇరుకుగా మారిపోతాయి. నీ అభిమానంను ఎవరి హృదయంలో మేము కల్పించెదమో వారే నీకు సహకరిస్తారు. దేవుని దాసులలో నీ వద్దకు వచ్చు వారి పట్ల నీవు చూసి చూడనట్లుగా వ్యవహరించ కూడదు. వారు నిన్ను కలుసుటకు వచ్చినప్పుడు అలసటను ప్రదర్శించకూడదు. ఒక గ్రామానికి చెందిన ఒక వ్యక్తి, అతనిని గూర్చి ధార్మిక ప్రపంచంనకు ఏ మాత్రం తెలియదు. అయినా కూడ అతడు ప్రకటన చేస్తాడు. తీవ్ర వ్యతిరేకత ఆటంకములు ఎదురైనప్పటికి అమెరికా, ఆఫ్రికా వంటి సుదూర ప్రాంతాలకు చెందిన వారు ఆ గ్రామానికి చేరుకోవడాన్ని ఒక ప్రపంచం చూస్తుంది. వారు ఎంత అధిక సంఖ్యలో వస్తారనగా, వారితో చేతులు కలుపుటకు కూడ ఒక సాధారణ వ్యక్తి సామర్థ్యంకు మించిన శక్తితో కూడుకున్న పని. వారిని అనుసరించే వారు తమ తమ ప్రాంతాలను వీడి వారి గ్రామములో నివసిస్తున్నారు. అలా ఆ గ్రామ పేరు ఖాదియాన్ ప్రపంచంలో నలువైపుల వ్యాపిస్తుంది. ఇది సాధారణమైన విషయమేనా?. ఈ సంకేతమును చూసి చూడనట్లుగా వదిలి వేయవచ్చునా?.

**రెండవ సంకేతమేమనగా,** క్రైస్తవులలో డూయీ అనే వ్యక్తి అమెరికాలో ప్రవక్తృత్వ ప్రకటన చేశాడు. ఆపై ఈ అశుభ పదాలను ప్రచురించాడు: " ప్రపంచంలోనుండి ఇస్లాం త్వరగా నాశనమయ్యే రోజు త్వరగా రావాలని నేను దేవునితో దుఆ చేస్తున్నాను. ఓ దేవుడా! నీవు నాశనం చేయుము, ఓ దేవుడా నీవు ఇస్లాంను నాశనం చేయుము" అప్పుడు మన ఇమాం అలైహిస్సలాం గారు ఒక్కరే వారిని ప్రతిఘటిస్తూ ఈ విధముగా ప్రచురించారు. " ప్రవక్తుత్వ ప్రకటన చేసిన ఓ వ్యక్తి నా వద్దకు రమ్ము. నాతో పోటి పడుము. మన పోటి దేవుని ముందు విన్నవించుకోవడంతో జరుగును. మా ఇద్దరిలో అసత్యవంతుడు ముందుగా నాశనం కావాలని మనం ఇద్దరం దేవుని యాచించుదాం." (టెలిగ్రాఫ్, జులై 5, 1903). కాని అతడు గర్వంతో ఈ విధముగా సమాధానం ఇచ్చాడు. " ఈగలకు, దోమలకు సమాధానం ఇవ్వాలని మీరు కోరుకుంటున్నారా?.ఒకవేళ నేను వారిపై నా పాదాలను మోపినచో వారిని నలిపి చంపివేయుదును. (డూయి పత్రిక, డిసంబర్ 1903) కాని హుజూర్ (అ) ఆగష్టు 23, 1903నాటి తమ ప్రకటనలోనే ఇలా తెలిపారు: ఒకవేళ డూయి పోటిలో పాల్గొనకుండా వెనుకడుగు వేసినచో అప్పుడు కూడ అతడి సేహ్యూన్ నగరంపై త్వరలోనే ఒక ఆపద రానున్నది. ఓ దేవుడు! ఓ సర్వశక్తి వంతుడైనా దేవుడా! నీవు త్వరగా తీర్పునివ్వుము. డూయి అసత్యాన్ని ప్రజలపై బహిర్గతం చేయుము. అని ప్రచురించారు. ఆ తరువాత ఏం జరిగిందో వినండి ప్రజలారా! రాజకుమారుడి వంటి జీవితాన్ని జీవిస్తున్న డూయీ, అతని వద్ద ఏడు కోట్ల నగదు ఉన్నది. అయినా కూడ అతని భార్య పిల్లలు అతనిని తీవ్రముగా వ్యతిరేకిస్తూ శత్రువులుగా మారారు. డూయి తండ్రి డూయీ అక్రమ సంతానం అని ప్రకటన విడుదల చేశాడు. చివరికి డూయీకి పక్షవాతం వచ్చింది, ఫలితముగా భరించలేని బాధలకు గురై చివరికి పిచ్చోడిగా మారిపోయాడు. అలా అల్లాహ్ తాలా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి ముందుగానే తెలుపగా వారు ఫిబ్రవరి 20, 1907లోఆ భవిష్యవాణి ప్రచురించారు. దేవుడు ఇలా తెల్పినాడు: " నేనొక నూతన సంకేతమును బహిర్గతము చేయుదును, అందులో గొప్ప విజయం లభించును. అది ప్రపంచ మొత్తానికి ఒక సంకేతముగా నిలుచును." ప్రకారం మార్చి 1907లో ఎంతో నిరాశతో, బాధతో మృతి చెంది, దేవుని అస్థిత్వానికి నిదర్శనముగా నిలిచాడు. ఇది క్రైస్తవ ప్రపంచం. నూతన ప్రపంచం, పూర్వపు ప్రపంచం. రెండింటిపై హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం విజయ ఢంకాను మ్రోగించారు.

**మూడవ సంకేతం:** భారత దేశంలో ఆర్యుల ఆధిపత్యం కొనసాగు చున్నది. వారి ఆధిపత్యానికి లేఖ్రాం నాయకత్వాన్ని వహిస్తున్నాడు. కరామతే సాదిఖీన్ సఫర్ 1311వ హిజ్రిలో ప్రచురించబడింది. అందులో ఈ భవిష్యవాణి గలదు. " లేఖ్రాం విషయంలో దేవుడు నా దుఆ స్వీకరించి, నాకు ఈ విషయాన్ని తెలియజేశాడు. అదేమనగా అతడు ఆరు సంవత్సరాల వ్యవధిలో మరణించును. అతడు చేసిన తప్పు ఏమిటనగా, అతడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను దూషించాడు, చెడు పదాలతో అవమానించాడు." మరల ఫిబ్రవరి 22, 1893 నాటి ప్రకటనలో అతడి మరణంను గూర్చి ప్రచురించబడింది. ఇజ్లున్ జసదున్ ల్లహు ఖువారున్ లహు నసబున్ వ అజాబున్ అనగా లేఖ్రాం ప్రాణం లేని వాడు. అతనిలో నుండి కేవలం శబ్దం మాత్రమే వచ్చును. అతనిలో ఆధ్యాత్మి కతయే లేదు. అందుకోసమే అతడు శిక్షించబడును. ....... మరల వారికి ఏప్రిల్ 2, 1893లో ఒక దివ్య స్వప్నంలో ఈ విధముగా చూపించబడింది. " ఒక భయంకరమైన వ్యక్తి చూడడానికి మానవునిగా లేడు, కాని దుష్టులను, దుర్మార్గులను శిక్షించు దూతగా ఉన్నాడు. లేఖ్రాం ఎక్కడ అని అడిగాడు. " చూడండి.

(బరకాతుద్దుఆ అనుబంధం, రుహాని ఖజాయిన్ సంపుటి 6, పుట 33).

మరల కరామాతే సాధిఖీన్‌లో ఒక పద్యంలో మృతి చెందు రోజు కూడ తెలుపడం జరిగింది. ...

వబష్షిరని రబ్బి వ ఖాల ముబష్షిరన్
సతఅరిఫు యౌమల్ ఈది వల్ ఈదు అఖ్రబ్
అనగా పండుగ తరువాత రెండవ రోజు, శనివారపు రోజు.
అలా అయే దుష్మనే నాదాన్ వ బే రా
బత్రస్ అజ్ తేఘే బర్రానే ముహమ్మద్.

ఈ పద్యమును 5 సంవత్సరాల ముందు ప్రచురించి హత్య ఏ విధముగా జరుగుతుందో కూడ తెలిపారు. చివరికి లేఖ్రాం మార్చి 6, 1897న హతమార్చబడ్డాడు. ఆ కాలంలో అందరు ముక్త కంఠంతో ఆ భవిష్యవాణి ఎంతో స్పష్టముగా పూర్తి గావించబడి, దైవ ఉనికికి నిదర్శనాన్ని ఇచ్చిందని సాక్ష్యమిచ్చారు. కావున దైవవాణి ఎంత గొప్పదనగా, దైవవాణి పరంపర ఉండగా దేవుడిని తిరస్కరించడం నిజంగా మూర్ఖత్వం, సిగ్గు చేటు.

పదవ ఆధారం:

పదవ ఆధారం ఏమిటనగా, ఒక పంచాయితి తీర్మాణం కోసం పవిత్ర ఖుర్‌ఆన్ ఈ ఆధారమును తెల్పింది. ఆ ఆధారం ఈ సూక్తి ద్వారా వెలువడుతుంది. వల్లజీన జాహదూ ఫీనా లనహ్‌దియన్నహుం సుబులనా (అన్‌కబూత్: 70). అనగా ఎవరైతే మా మార్గంలో నడుచుటకు ప్రయత్నించెదరో వారికి మేము మా మార్గమును చూపెదము. ఈ సూక్తికి అనుగుణముగా ఆచరించిన వారు ఎల్లప్పుడు ప్రయోజనంను పొందుతూనే వచ్చారు. కావున దేవున్ని తిరస్కరించు నాస్తికులు ఒకవేళ దేవుడు ఉన్నచో వారికి చాలా కష్టమును ఎదుర్కొవలసి ఉంటుందనే విషయాన్ని గమనించాలి. కావున ఈ ఆలోచనలతో ఒకవేళ సత్యమును శోధించాలనే తపన హృదయంలో ఉన్నచో వారు పూర్తి శ్రద్ధతో, ఎక్కి ఎక్కి పడి ఏడుస్తూ ఇలా యాచించవలెను. ఓ దేవుడా! నిన్ను విశ్వసించేవారు చెప్పిన విధముగా ఒకవేళ నీవు ఉన్నచో, నీకు అసాధారణమైన శక్తి సామర్థ్యములు ఉన్నచో నీవు నన్ను కరుణించుము. నాకు నీ మార్గం వైపు మార్గదర్శనం చేయుము. నా మనస్సులో కూడ నమ్మకాన్ని విశ్వాసాన్ని కల్గించుము. తద్వారా నేను కోల్పోవుకుండా ఉండెదను.

ఒకవేళ ఈ విధముగా ఎవరైన మనస్పూర్తిగా 40 రోజుల వరకు దుఆలు చేసినచో వారు ఏ మతంలో జన్మించినను, వారు ఏ దేశానికి చెందిన వారైనను, సకల లోకాల సంరక్షకుడైన అల్లాహ్ వారికి మార్గదర్శకం తప్పక చూపును. ఫలితముగా అతని మనస్సులో నుండి అనుమానములు, సంకోచములన్ని దూరమయ్యే విధముగా అతడు తన ఉనికికి నిదర్శనమును చూపును. ఇలాంటి తీర్మాణంలో ఎలాంటి మోసం ఉండదని అందరికి తెలుసు. కావున సత్యాన్వేషకులు ఈ విధానంను అనుసరించడంలో కష్టం ఏమిటి?.

ప్రస్తుతం ఈ పది ఆధారాలపైనే నేను నా వ్యాసంను ముగిస్తున్నాను. పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఇంకా ఆధారములు ఉన్నాయి. కాని ప్రస్తుతం నేను ఈ ఆధారాలనే చాలని భావిస్తున్నాను. ఒకవేళ ఎవరైన వీటిపై శ్రద్ధ చూపించినచో ఈ ఆధారాలలోనే వారికి మరి కొన్ని ఆధారాలు కనిపించును. వల్లాహుల్ ముస్తఆను.

చివరిగా ఎవరి చేతికైతే ఈ పాంప్లెంట్ చేరుతుందో వారితో చేయు మనవి ఏమిటనగా, దీనిని చదవండి, చదివిన తరువాత దీనిని ఇతరులకు ప్రయోజనం చేకూర్చడం కొరకు మీ మిత్రులకు కూడ ఇవ్వండి. (అన్వారుల్ ఉలూమ్, సంపుటి 1, పుట 413).

# మన ఆరాధ్య దైవం.

## హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజియల్లాహు తాలా అనుహు.

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం.

అన్నింటికన్న ముందు నేను ఇక్కడ నేటి కాలంలో అల్లాహ్ తాలాపై గల విశ్వాసంను గూర్చి ప్రజలలో ఉన్నటు వంటి ఎంతో విచారకరమైన, బాధకరమైన స్థితులను గూర్చి మీ ముందు ప్రస్తావించదలచాను. ప్రపంచంలో ఉన్నటు వంటి మతాలన్ని పేరుకు మాత్రమే దేవుడు ఉన్నాడని ప్రకటనలు చేస్తున్నాయి. వాస్తవానికి చూసినచో వారు దేవున్ని విశ్వసించడం లేదు. మనుషులు లేకుండా పాడుబడి పోయిన ఇళ్ళు ఎలా ఉంటుందో అదే విధముగా వారి హృదయాలు ఉన్నాయి.

అన్ని మతాలకు చెందిన అనుచరులు అనగా జర్తిష్టులు, బౌద్ధులు, యూదులు, క్రైస్తవులు, సిక్కులు ముసల్మానులు మొ॥వారు అందరు అవిశ్వాసం అనేవిషాన్ని కొందరు తక్కువగా, కొందరు ఎక్కువగా సేవించియున్నారు. ప్రాపంచిక ఉరుకులు పరుగులు, ఆధిపత్యపు గాలులు ప్రపంచంలో ఉన్నటు వంటి విశ్వాసపు తోటలను కాల్చి బూడిద చేయకుండా వదిలిపెట్టలేదు. దేవుని విషయంలో వారు ఇలాంటి విశ్వాసాన్ని కల్గియుంటారా?. ఉదా॥ సూర్యుడు, చంద్రుడు, పర్వతాలు, నదులు, నివాసాలు, తాతముత్తాలు వీరందరు దేవుళ్ళుగా భావిస్తుంటారు. వీరు మన మిత్రులా?. ఒకవేళ వారివలే విశ్వాసాన్ని కల్గియుండనిచో అసలు వారిని విశ్వాసులుగానే పరిగణించరు.

ఒకవేళ దేవుడు ఉన్నచో ఎందుకు కనిపించడు?.

దేవుని విషయంలో సాధారణముగా మానవుల హృదయాలలో జన్మించు అనుమానం ఏమిటనగా, ఒకవేళ దేవుడు ఉన్నచో మనకు ఎందుకు కనిపించడు?. ఈ అనుమానం నేటిది కాదు, అనాధిగా కొనసాగుతూనే వస్తుంది. ప్రపంచంలో అనేక రకాల వస్తువులను అనేక విధాలుగా తెలుసుకోవడం జరుగుతుంది. ఉదా॥ కొన్ని వస్తువులను మనం చూడడం ద్వారా వాటి గురించి తెలుస్తుంది. మరి కొన్ని విషయాలను గూర్చి వినడం ద్వారా వాటి గురించి మనకు తెలుస్తుంది. మరి కొన్ని రుచి చూడడం ద్వారా తెలుస్తుంది. మరి కొన్ని వస్తువులు వాసన చూడడం ద్వారా తెలుస్తుంది. మరి కొన్నింటిని పట్టుకొని పరిశీలన చూస్తే తెలుస్తుంది. మొ॥. ఇవన్నియు ఖచ్చితమైన, నమ్మకమైన పరిజ్ఞానం గలవి. అలాటంప్పుడు మనం ఫలాన వస్తువును ఫలాన విధముగా పరిశీలించి చూడనంత వరకు నేను విశ్వసించను అని వాదించే హక్కు మనకు ఏ మాత్రం లేదు. ఫలాన సువాసనను కన్నులతో చూడనంత వరకు నేను విశ్వసించను అని వాదించడం ఖచ్చితముగా మూర్ఖత్వమే అవుతుంది. లేదా ఫలాన రంగును నేను వాసన ద్వారా గుర్తు పట్టనంత వరకు నమ్మలేను అనడం కూడ మూర్ఖత్వమే అవుతుంది. లేదా ఫలాన వ్యక్తి మాటలను పట్టుకొని చూడనంత వరకు మాకు సంతృప్తి కలుగదు అని వాదించినచో, ఇలాంటి ఆరోపణలు చేయువారిని పిచ్చోడు అంటారు. ఒకవేళ వారిని పిచ్చి ఆసుపత్రికి పంపించకున్నను వీధులలో ఉన్న అల్లరి మూకల లేదా ఆటవిడుపు వ్యక్తుల చేతులలో తప్పకుండా ఏడ్పించబడుతారు. వాస్తవం ఏమిటనగా, నేను పైన పేర్కొన్నట్లుగానే ప్రపంచంలో వివిధ వస్తువులను వివిధ రకాలుగా గుర్తుపట్టడం జరుగుతుంది.

మిత్రులారా! ఏదేని వస్తువు లేదా పదార్థం ఎంత మందముగా ఉంటుందో అంతే అవగాహన అనగా దానికి సంబంధించిన వివరములు తెలుసుకొనుట మానవుని బాహ్యా జ్ఞానేంద్రియాలకు సమీపంలో ఉంటుంది. ఒక వస్తువు లేదా పదార్థం ఎంత సూక్ష్మముగా ఉంటుందో దాని అవగాహన కూడ అంతే సూక్ష్మముగా అనగా దానికి సంబంధించిన వివరములను తెలుసుకొనుట మానవుని బాహ్యా జ్ఞానేంద్రియాలకు దూరంగా ఉంటాయి. అందుకే అతి సూక్ష్మమైన పదార్థాములను గూర్చి తెలుసుకోవడం కోసం వాటి ప్రభావాలను, వాటి ఫలితాలను, వాటి పని విధానంను పరిగణలోకి తీసుకోవడం జరుగుతుంది. ఎందుకనగా వాటి అవగాహనను మనం మన బాహ్యా జ్ఞానేంద్రియాలతో ప్రత్యక్షముగా తెలుసుకోలేము. మేము మా కన్నులతో చూడనంత వరకు మేము దేవున్ని విశ్వసించము అని మీరు వాదిస్తున్నారు కాని, ఒకవేళ దేవుడు మనకు మన ఈ కన్నులతో కనిపించినచో అలా కనిపించినప్పుడు అతడిని విశ్వసించడం మనకు సులువే అయినను అతడు విశ్వసించబడుటకు అర్హుడే కాదని నేను తెల్పుచున్నాను. ఎందుకనగా, ఈ విధముగా చూసినచో అతని ఇతర ప్రత్యేకతలన్నియు అబద్దము అని నమ్మవలసి ఉంటుంది. ఉదా॥ అతడు అతి సూక్ష్మముగా ఉంటాడు, కాని పై విధముగా విశ్వసించినచో అతడు సూక్ష్మముగా కాకుండా, కంటికి కనిపించే విధముగా ఉంటాడు. అతడు అసాధారణ పరిధిని కల్గియుండును, కాని పై విధముగా విశ్వసించినచో అతనికి అసాధారణ పరిధి వెల్పి నిర్ణయిత పరది వస్తుంది. సారాంశమేమనగా, దేవుని అద్భుత విశిష్టతలు అతడు అతి సూక్ష్మముగా, మన బాహ్యా కన్నులకు కనబడకుండా ఉండాలని కోరుకుంటున్నాయి. అలా ఉన్నంత మాత్రున అతని ఉనికిపై ఎలాంటి అనుమానం కలుగదు. ఎందుకనగా అతనిని గుర్తించుటకు మన బాహ్యా కన్నులకు కనిపించే మార్గాల కన్నా ఎంతో నమ్మకమైన, ఖచ్చితమైన మార్గాలు కూడ మనకు కనిపిస్తుంటాయి.

దేవున్ని గూర్చి ఎందుకు అన్వేషణ జరపాలి:

మానవ స్వాభావం, మానవ మేధస్సు ఈ రెండు దేవుని ఉనికి విషయంలో ఎలాంటి ప్రశ్నలను లేవదీస్తాయనగా, మనం తప్పని పరిస్థితులలో అన్వేషణ ప్రారంభిస్తాము, ఈ విషయాన్ని ఎవరు ఖండించలేరు. మనలను సృషించిన ఒక సృష్టి కర్త ఉన్నచో అతడు ఎవరు? ఎక్కడ ఉంటాడు? అతనికి ఎలాంటి విశిష్టతలు ఉన్నాయి? అనే ఈ ప్రశ్నలు మనతో ముడిపడి ఉన్న ప్రశ్నలు కాదా?. ఒకవేళ మనలను ఒకరు సృష్టించినచో మన జన్మ లక్ష్యమేమిటి? ఒకవేళ మనకు ఒక జన్మ లక్ష్యము ఉన్నచో ఆ లక్ష్యమును మనము ఏ విధముగా సాధించుకోగలము?. ఒకవేళ ఈ ప్రశ్నలన్నియు మనతో ముడిపడి యున్నవే అయినచో మరి ఈ విషయంలో అన్వేషణ చేయకుండా ఎవరు తిరస్కరించరు?. ప్రపంచంలో ఉన్నటు వంటి మతాలన్నియు దేవుని ఉనికి విషయంలో మన ముందు ప్రశ్నలను కురిపిస్తుంటాయి. కేవలం ప్రశ్నించడమే కాకుండా ఆయా బోధనలన్నింటికి కేంద్ర బింధువు కూడ అల్లాహ్‌తాలా ఉనికి యొక్క విశిష్టతలే అని తెల్పుతుంది.

ప్రపంచంలో ఉన్నటు వంటి మతాల బోధనలలో ఎన్ని విభేదాలు ఉన్నప్పటికి అన్ని మతాల వారు ఈ సృష్టికి ఒక కర్త, యజమాని ఉన్నాడని, అతని హస్తములోనే మన ప్రాణాలు ఉన్నాయని, మన ఆ సృష్టికర్త, యజమాని మన జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్ణయించాడని, ఆ లక్ష్యాన్ని పొందుటకు కావలసిన విధానాలను కూడ అతడే స్వయముగా మనకు చూపిస్తాడని, మరణం మానవ జీవితానికి అంతం కాదని, మరణం తరువాత మరొక జీవితం ఉన్నదని, ఆ జీవితంలో మానవుడు తన పూర్వ జన్మ కర్మల ఫలితాలను పొందుతాడనే విషయాన్ని ముక్త కంఠంతో ఏకీభవిస్తున్నాయి.

దేవుని గురించి అన్వేషణ విధానం:

దేవున్ని ఏ విధముగా అన్వేషించాలి? అనే విషయాన్ని నేను చాలా సంక్షిప్తముగా మీ ముందు ప్రస్తావించ దలిచాను. ఎందుకనగా, ఒక వస్తువును గురించి మనం ఏ విధముగా అన్వేషించాలి అనే ఖచ్చితమైన విషయం మనకు తెలియనంత వరకు మనం ఆ అన్వేషణలో విజయాన్ని సాధించుట చాలా కష్టం. తప్పుడు మార్గాలను ఎంచుకొని మనం మన ప్రయత్నాలన్నింటిని అనవసరముగా వృధా చేసుకున్న వారము అవుతాము.

అన్వేషణ మార్గంలో సంకల్ప ప్రభావం కూడ ఉంటుంది:

ఒక తత్వవేత్త వలే దేవున్ని అన్వేషించినచో ఆ ప్రయత్నం వ్యర్థమవుతుంది. వారు కేవలం తమ విజ్ఞాన సంపదను పెంచుకోవడం కోసమే ఈ మైదానంలోకి అడుగు పెడతారు. ఒకవేళ దేవుడు ఉన్నచో అతనికి ఎలాంటి విశిష్టతలు ఉన్నాయి?, అతడితో దాసులకు ఏలాంటి అనుబంధాలు ఉండాలి?, అతనిని చేరుకొను మార్గం ఏమిటి? అనే విషయాలతో వారికి ఎలాంటి సంబంధం ఉండదు.

ఓనా సన్నిహితులారా! మీరు దేవుని విషయంలో ఎన్నడు కూడ తత్వవేత్తల విధానంను అనుసరించకుము. ఎందుకనగా మీరు ఆ విధముగా దేవున్ని ఎన్నటికి చేరుకోలేరు. ఇలా అన్వేషించడం కూడ వ్యర్థమే. ఇలాంటి

ప్రయత్నాల ద్వారా దేవుడు ఎన్నడు కూడ తన రూపమును మనపై బహిర్గతం చేయలేడు. కేవలం మనం స్వచ్ఛమైన తపనతో అతనిని చేరుకోవాలని, అతని సామిప్యపు శుభములను పొందాలని, అతనితో ఒక వ్యక్తి గత అనుబంధమును ఏర్పర్చుకొని తన కోసం ఉన్నతాభివృద్ధికి దోహద పడు ద్వారములను తెరుచుకొని, మానవ జన్మ పరమార్థమును సాధించుటకు ప్రయత్నించినప్పుడే అతడు తన ఉనికిని మనపై బహిర్గతం చేయును.

దేవునిపైగల విశ్వాసానికి రెండు స్థాయిలు గలవు:

విశ్వాసపు స్థాయిలు రెండు రకాలుగా ఉండును. మొదటి స్థాయి విశ్వాసంలో విజ్ఞత సహాయంతో దేవుని గురించి తెలుసుకోవడం సాధ్యమవుతుంది. రెండవ స్థాయిలో విజ్ఞత సహాయంతో దేవుని గురించి తెలుసుకోవడం సాధ్యం కాదు, అందుకోసం విజ్ఞతకు సహాకరించుటకు దేవుని నుండి స్వయముగా ఒక ప్రత్యేక ఏర్పాటు చేయబడుతుంది. మొదటి స్థాయిలో "ఉండాలి" అంటారు, రెండవ స్థాయిలో "ఉన్నాడు" అని అంటారు. కేవలం విజ్ఞత ద్వారా దేవుడు "ఉన్నాడు" అనే స్థాయికి మనం చేరుకోలేము. దాని స్థాయి కేవలం దేవుడు "ఉండాలి" అనే ఒక నమ్మకాన్ని మాత్రమే మనలో సృష్టించుటకు సహకరిస్తుంది.

దేవుని ఉనికి కోసం విజ్ఞతతో కూడిన ఆధారములు:

దేవుడు ఉన్నాడు అనడానికి నిదర్శనం ఏమిటి? అని ఒకరు హజ్రత్ అలీ రజిని ప్రశ్నించారు. ప్రశ్నించిన వ్యక్తి సముద్రపు ఒడ్డున ఉన్నటు వంటి వ్యక్తి అని గ్రహించి అతనికి హజ్రత్ అలీ కేవలం ఈ విధముగా సమాధానం ఇచ్చారు. ఒకవేళ దేవుడు లేకున్నచో అతనిని విశ్వసించే వారు, విశ్వసించని వారు ఇరువురు సమానమే. ఎవరికి ఎలాంటి నష్టం వాటిల్లదు. ఒకవేళ దేవుడు ఉన్నచో అతనిని తిరస్కరించే వారికి మంచి జరుగదని ఖచ్చితముగా అర్థం చేసుకొనుము. ఆ వ్యక్తి ఆ సాక్ష్యమే సంతృప్తిని కల్గించినది. అంతకు మించి అతడు మరే ప్రశ్నను అడుగలేదు. నిజానికి కూడ ఒకవేళ దేవుడు లేనిచో ఉన్నాడని విశ్వసించినచో జరిగే నష్టము ఏమిటి?. దేవున్ని విశ్వసించినచో దేనినైన మనం వదులుకోవలసి వస్తుందా?. నీవు న్యాయబద్ధముగా తినండి, త్రాగండి, నిద్రించండి, మేల్కొనండి, కూర్చోండి, నిలబడండి, ఆడండి, ఎగరండి. చదవండి, వ్రాయండి, జీవించుటకు పనులు చేసుకోండి, ధనాన్ని సమకూర్చుకోండి, స్నేహాలు చేయండి, వివాహం చేసుకొని కుంటుంబాన్ని స్థిరపర్చుకోండి, పిల్లలను కనుక్కొండి. మీరు దేవున్ని విశ్వసించడం వలన మీరు ఎలాంటి పనులను మానుకోవలసిన అవసరం లేదు. దేవుడు కేవలం మీకు, ఇతరులకు నష్టాన్ని కల్గించే పనుల నుండే దూరముగా ఉండాలని ఆదేశిస్తున్నాడు. అదే విధముగా మీ స్వభావానికి, విజ్ఞతకు, సాంప్రదాయానికి, రాజకీయ చట్టాలకు వ్యతిరేకమైన పనులు చేయకూడదని ఆశిస్తున్నాడు.

స్వాభావిక ఆధారం:

అన్నిటి కంటే ముందుగా నేను దేవుని ఉనికి విషయంలో స్వాభావిక ఆధారాలను మీ ముందు ప్రస్తావించెదను. మన స్వభావమే మనలో ఈ విశ్వంలో మనకంటూ ఒక సృష్టికర్త, యజమాని ఉన్నాడా? లేడా? అనే ప్రశ్నను లేవనెత్తుతుంది. అందుకే మనం ఈ ప్రశ్నను చూసి చూడనట్లుగా వదిలి వేయలేము.

( నోట్: ఈ అంశంను గూర్చి ఒక ప్రత్యే వ్యాసం ప్రచురించబడింది కావున పాఠకులు ఆ వ్యాసం నుండి ప్రయోజనాన్ని పొందవచ్చును).

విశ్వసృష్టికి మరియు ప్రపంచ వ్యవస్థకు ఆధారం:

ఈ ఆధారపు మొదటి భాగం మానవ సృష్టిని ఆధారం చేసుకొని సృష్టికర్త ఉనికిని వైపు మరలడం. ఇది వినడానికి సాధారణమే అనిపిస్తుంది. బాధకరమైన విషయమేమనగా, ఈ ప్రపంచంలో లక్షలాది మంది ఈ భూమి, ఈ ఆకాశం, ఈ జంతువులు, ఈ ప్రాణులు, ఈ పశుపక్షాదులు, ఈ ఆకాశ కీటకాలు, ఈ భూమండలపు కణాలు, ఈ మనవ శరీరం మొ॥నవి ఏ కర్త కర్మఫలం కాదు, ఇవన్నియు అనాధిగా కొనసాగుతూనే వస్తున్నాయని మనలను నమ్మించుటకు ప్రయత్ని స్తున్నారు. నేను ఆ విషయాన్ని ఏ విధముగా అంగీరించను?. ప్రస్తుతం అరబ్‌కు చెందిన ఒక గ్రామస్తుని వాఖ్యము నాకు గుర్తున్నది. అతనిని ఒకరు దేవుడు ఉన్నాడని నీవద్ద ఎలాంటి ఆధారము ఉన్నది? అని అడుగగా, అతడు ఈ విధముగా సమాధానం ఇచ్చాడు:

البعرة تدل على البعير
واثر القدم على السفير فالسماء
ذات البروج والارض
ذات الفجاج اما تدل على قدير

అనగా: ఒక వ్యక్తి అడివిలో నుండి నడుస్తున్నప్పుడు అతనికి ఒంటెల పేడ కనిపించినచో అక్కడి నుండి ఒంటె వెళ్ళిందని అర్థం చేసుకోగలము. ఒకవేళ ఎవరైన ఎడారిలో ఎవరి కాలి అడుగులైన చూసినచో అక్కడి నుండి ఎవరు బాటసారి వెళ్ళిపోయాడని మనకు ఖచ్చితమైన నమ్మకం కల్గుతుంది. అలాంటప్పుడు ఈ భూమిని, దీనిపై ఉన్నటు వంటి మార్గాలను మరియు ఈ ఆకాశంను, దానిలో ఉన్న సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలను చూసికూడ వీటిని సృష్టించిన ఒక సృష్టి కర్త ఒకడు ఉన్నాడని అర్థం చేసుకోలేమా? అని సమాధానం ఇచ్చాడు. అల్లాహ్! అల్లాహ్! ఎంతటి సత్యాన్ని తెలిపాడు. పూర్తి ఆధారాలతో ఖాళీ అయినా విజ్ఞత కూడిన సమాధానం అది. ఆ సమాధానం ఆ ఎడారి పుత్రరత్నం నోటిలో నుండి వెలువడినది. కాని ఆ సమాధానపు లోతుకు యూరప్, అమెరికా తత్వవేత్తలు తమ తత్వపు విజ్ఞతతో కూడ చేరుకోలేక పోయారు.

పాశ్చాత్య పరిశోధకులు మరియు దేవుని సిద్ధాతం:

పాశ్చాత్యుల దృష్టిలో ప్రతి పదార్థంలో వివిధ రకాల రూపాలలో పరివర్తనం చెందు లక్షణం స్వాభావికంగానే ఉంటుందనే అభిప్రాయం నుగలదు. అంతేగాకా ఆపదార్థం ఒక సమయంలో క్రింది స్థాయి నుండి పై స్థాయికి ఎదుగునట్టి స్వాభావిక లక్షణం ఉంటుందని పాశ్చాత్య శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. మరల ఈ పాశ్చాత్య శాస్త్రవేత్తలే మరోసారి ఈ ప్రపంచం ఎల్లప్పుడుఒక ప్రత్యేక చట్టానికి అనుగుణముగా కొనసాగుతుందని, నేడు కూడ ప్రపంచములోని ప్రతి వస్తువు ఒక ప్రత్యేకమైన చట్టానికి లోబడియే నడుస్తుందని, మేము ఈ శాస్త్ర విజ్ఞానం ద్వారా అన్ని రకాల మార్పులను, పరివర్తనాలను, కదలికలను, స్థిరత్వములను గూర్చి తెలుసుకోగలము అని ప్రకటిస్తుంటారు.

ఒకవేళ మనం శ్రద్ధతో పరిశీలించినచో ఈ ఆరోపణ ఏ మాత్రం అర్థం లేని ఆరోపణ అని తెలుస్తుంది. సృష్టి ప్రగతికి చెందిన ఆధారములు దేవుని ఉనికికి వ్యతిరేకముగా అసలు ఉండవు. ఎందుకనగా, ఈ ప్రశ్న ఈ విశ్వం ఎలా ప్రారంభమైనదనే విషయంను గూర్చి ఏ మాత్రం కాదు. అది కేవలం ఈ ప్రపంచం నేడు ఉన్నట్లుగా ఎల్లప్పుడు లేదు, ఒక చిన్న స్థాయి నుండి ఈ స్థాయికి చేరుకున్నది అని తెల్పు విషయానికి చెందినది. కాని ఇక్కడ ఉద్భవించు ప్రశ్న ఏమిటనగా, ప్రారంభములో అధమ స్థాయిలో ఉన్నటు వంటి ఆ పదార్థం ఎక్కడి నుండి వచ్చింది?. ఈ విషయంలో ప్రగతి దశల విజ్ఞానం గలవారు ఖచ్చితమైన సమాధానాన్ని ఇవ్వలేదు. కేవలం దశల పరివర్తనంను దేవుడు లేడనుటకు కారణంగా చూపినచో అది ఎలాంటి ప్రభావంను చూపలేదు.

ఒకవేళ పరిశీలన దృష్టితో చూసినచో ఈ ప్రపంచంలో ఈ విశ్వ ఆరంభమును గూర్చి తెల్పుచున్న విధానం ( అది సరైనదా? కాదా? అని చూడకుండా) ప్రస్తుతం ఉన్నటు వంటి ఈ విశ్వసంలోని ఈ చిత్ర విచిత్రాలు మానవుని మేథస్సును ఆశ్చర్యంలో పడవేస్తుంది. ఎందుకనగా ఆ ప్రారంభ దశ నేటి ప్రపంచానికి భీజం లాంటింది. భీజం అనేది చెట్టు కంటే చిత్ర విచిత్రముగానే ఉంటుందనే విషయాన్ని ప్రతి జ్ఞానవంతుడు అర్థం చేసుకోగలడు. ఒక మిగిలిన రెండవ ఆరోపణ ఏమిటనగా, ప్రపంచంలో ఉన్నటు వంటి ప్రతి వస్తువు, ప్రతి పరివర్తనం, ప్రతి కదలిక, స్థిరత్వం ఒక ప్రత్యేక చట్టానికి అనుగుణముగా ఉంటుంది. నేడు మనం ఆ గోప్యమైన సృష్టి ధర్మంను గూర్చి అధికముగా తెలుసుకుంటున్నాము. ఇదొక అర్థం పర్థం లేని బలహీన ఆరోపణ.

వాస్తవమేమనగా, ఈ సృష్టి వ్యవస్థ మరియు ప్రకృతి ధర్మం ఎంత అద్భుతాన్ని బహిర్గతం చేస్తుందో అంతే స్థాయిలో ఈ కొనసా గుచున్న సృష్టి విజ్ఞానవంతుల దృష్టిలో ఒక వివేకవంతుడైన, విజ్ఞానవంతుడైన సర్వశక్తులు గల సృష్టికర్తను గూర్చి వివరముగా తెలియపరుస్తుంది. ఈ క్రమంలో పాశ్చాత్య

పరిశోధకులలో అనేక మంది దేవునిపై విశ్వాసం కల్గినవారే ఉన్నారు. ఈ నూతన పరిశోధనలు వారి విశ్వాసంలో ఎలాంటి ఆటంకములు ఏర్పర్చవు. పైగా వారు వాటిని ఒక నాస్తికుడికి వ్యతిరేకముగా ఒక ఆధారముగా ఉపయోగించు కుంటున్నారు.

ఇవియే గాకుండా గుర్తుంచుకోవలసిన మరొక విషయమే మనగా, దురదృష్టం కొద్ది ప్రజలు సైన్స్ విషయంలో సాధారణము కంటే ఎక్కువ భయంకరమైన తప్పు చేస్తున్నారు. అనగా శాస్త్రవేత్తలు వేస్తున్న అంచనాలు సైన్స్ నిరూపించిన వాస్తవాలలో భేదాలను చూపడం లేదు. శస్త్రవేత్తల ప్రకటనలను మూడు భాగాలుగా విభజించవచ్చును.

(1) శాస్త్రవేత్తల అంచనాలు

(2) సైన్స్‌కు చెందిన అసంపూర్ణ అనుభవాలు.

(3) సైన్స్ ద్వారా నిరూపితమైన వాస్తవాలు.

ఈ మూడు వేరు వేరు స్థాయిలను, ప్రాధాన్యతలను కల్గినవి. కాని వాటి అన్నింటిని ఒకే కోణంలో చూడడం చాలా భయంకరమైన ఫలితాన్ని ఇస్తుంది. వాస్తవానికి ఏ కొంచం పరిజ్ఞానం ఉన్న వ్యక్తైన కూడ అంచనాలు, నిరూపితం కాని విషయాలు ఒకటి, నిరూపించబడిన విషయాలు మరొకటి అని అర్థం చేసుకోగలడు.

దేవుడు ప్రాణేతరుడు:

ఇచట ఒక అనుమానంను నివృత్తి చేయవలసిన అవసరం ఎంతైన గలదు. సాధారణముగా ఇలాంటి సమయంలో అవగాహనలేని వారిలో ప్రత్యేకించి నవయువకుల హృదయాలలో ఉద్భవిస్తుంది. ఆ ప్రశ్న ఏమిటనగా, ఈ ప్రపంచాన్ని దేవుడు సృష్టించినచో మరి దేవుడిని ఎవరు సృష్టించారు?. ఈ ప్రపంచానికి సృష్టికర్త, యజమాని అయిన ఉనికిని అతని కంటే గొప్ప అస్థిత్వం పుట్టించి ఉండవచ్చును కదా! కావున ఆ గొప్ప వ్యక్తికే దైవం అని నామకరణం చేయుదుము, ఆపై అతనికి అనుసంధానమై ఉన్న ఉనికిని ప్రాణులుగా భావించెదము అని అడుగుతారు.

ఒకవేళ ఎవరికైన ఈ ఆలోచన వచ్చినచో ప్రతి ఉనికిని గూర్చి ఈ ప్రశ్న తలెత్తుతుంది. అతడి సృష్టి కర్త, యజమాని ఎవరు?. అందుకోసమే ఇతడే మూల ఉనికియని ఎవరు చెప్పలేరు. అందుకు సమాధానం ఏమిటనగా, ఈ విషయం అనగా ఈ పరంపరకు మూల ఉనికి లేదనడానికి మన మేధస్సు అంగీకరించదు. ఎందుకనగా ఒకవేళ మూల ఉనికిని అంగీకరించనిచో దాని ఫలితము ఏవిధముగా వెలువడును అనగా ఆ ఉనికి క్రింద ఉన్నటు వంటి మిగిలిన ఉనికిలన్నింటిని వాటిలో మూల ఉనికి కూడ ఉన్నది, వాటిలో ఈ భూమి కూడ ఉన్నది. వీటి అన్నింటిని తిరస్కరించవలసి ఉంటుంది.

వాస్తవానికి దేవున్ని సృష్టించిన వారు, అతని యజమాని ఎవరు? అనే ప్రశ్నయే సరైనది కాదు. ఎందుకనగా దేవుని విషయంలో ఇలాంటి ప్రశ్నయే తలెత్తదు. ఎందుకనగా దైవత్వం మరియు ప్రాణుల సృష్టి ఒకటి మరొక దానితో అనుబంధమై ఉన్నాయి. పైగా ఈ రెండు ఒకే ఉనికిలో అంతర్లీనమై పోవడాన్ని మన మేధస్సు అంగీకరించదు. ఎందుకనగా దైవత్వ భావం కోరుకొనునది ఏమనగా, కేవలం అందరి కంటే ఉన్నత స్థాయిలో ఉన్నటు వంటి అస్థిత్వానికే దైవం అని నామకరణం చేయాలి. అదే చోట ప్రాణుల భావం కోరుకొను విషయమేమనగా, ఎవరినైతే మనం ప్రాణాలుగా పరిగణిస్తున్నామో వాటిపై ఒక ఉన్నతమైన ఉనికి ఉండాలి.

అనగా ఒక అస్థిత్వం దైవం మరియు ప్రాణులు కావడం సాధ్యం కాదు. ఇది సాధ్యం కానప్పుడు ఆపై మనం ఒక అస్థిత్వాన్ని దేవుడిగా భావించినప్పుడు మరల ఆ దైవాన్ని ఎవరు సృష్టించారు అనే ప్రశ్నయే తలెత్తకూడదు. ఇక్కడ తలెత్తు అనుమానంను నివృత్తి చేయుటకు నేను ఇచ్చు మూడవ సమాధానం ఏమిటనగా, కొద్ది సమయం వరకు మనం దేవుడు కూడ ప్రాణియే అని భావించినచో దాని ఫలితము ఏ విధముగా ఉంటుందో ఒక్కసారి చూద్దాం. ఒకవేళ దేవున్ని ప్రాణిగా భావించినచో దేవుని విశిష్టలక్షణాలన్నింటిని తిరస్కరించవలసి ఉంటుంది. ఉదా॥ ఒకవేళ దేవుడు ప్రాణి అయినచో అతడు అనాధిగా కొనసాగుచున్నాడు అని నిర్ధారించలేము. కేవలం ఆ దైవాన్ని ఈ మధ్య కాలంలో వెలుగులోకి వచ్చిన వాడని విశ్వసించ వలెను. ఒకవేళ దేవుడు ప్రాణిగా భావించినచో అజేయుడు కాలేడు. అతనికి కూడ మరణం ఉంటుందని అంగీకరించ వలసి వస్తుంది. ఒకవేళ దేవుడు ప్రాణుడైనచో అతడు అశాశ్వితుడని కూడ అంగీకరించ వలసి ఉంటుంది. పైగా అతని సృష్టి కర్త యజమానిపై ఆధారపడ వలసి ఉంటుంది.

మరి ప్రపంచీకులనే ప్రాణేతరులుగా భావించవచ్చునుకదా?.

పై సమాధానం తరువాత ఇక్కడ తలెత్తు మరొక ప్రశ్నకు సమాధానం ఇవ్వదలిచాను: ఒకవేళ మనం దేవున్ని ప్రాణేతరుడిగా భావించి, అతడిని సృష్టించిన వారు అతనికి యజమాని ఎవరు లేరని నమ్మినప్పుడు మరి ఈ ప్రపంచీకులనే శాశ్వతమైన వారిగా, ప్రాణేతరులుగా భావించ వచ్చును కదా?. ఈ ప్రశ్న నిజానికి అవగాహన రహితముతో తలెత్తుతుంది. ఇది కేవలం ఒక ఆలోచనల ఫలితమే అవుతుంది. ఇంతకు మించి ఈ ప్రశ్నకు మరే సమాధానం ఉండదు. మనం ప్రపంచీకులను ప్రాణులుగా భావించినంత మాత్రమున ప్రతి ఒక్కరిని ప్రాణులుగా భావించాలని, ఆ ఆలోచన వలనే ప్రపంచీకులను ప్రాణులుగా భావించడం జరుగుతుందనే ఆలోచన సరైనది కాదు. ప్రపంచ పరిస్థితులే వీరిని ప్రాణులుగా నిర్ధారించాయి. ప్రతి వస్తువు తనకంటే ఒక ప్రత్యేక ప్రాధాన్యతను కల్గి ఉంటుంది. వాటి ఆ ప్రత్యేక ప్రాధాన్యతల వలనే వాటి విషయంలో ఒక అభిప్రాయానికి రావలసి ఉంటుంది. ప్రపంచంలోని ఏ వస్తువును కూడ జీవరాశిగా భావించినచో దాని ప్రత్యేకతలను తిరస్కరించ వలసిన అవసరం ఏర్పడదు. కాని దేవుడిని ఒక ప్రాణిగా భావించినచో అతని ప్రత్యేకతలన్నింటిని తిరస్కరించ వలసి వస్తుంది.

మంచి చెడుల విక్షణ జ్ఞానపు ఆధారం:

పై సమాధానాల తరువాత ఇప్పుడు మేథోపరమైన ఆధారాలను దేవుని అస్థిత్వంపై ప్రవేశపెట్టగలము: అవి గుణగణాలతో అనుసంధానమై ఉన్నాయి. పైగా ప్రతి మానవుని స్వభావంలో అంతర్లీనమై ఉంటాయి. మంచి చెడుల విచక్షణ జ్ఞానం ప్రతి మానవునిలో ఉంటుంది. ఈ విచక్షణయే మానవుడు యాధృశ్చికముగా పుట్టించ బడలేదు అనుటకు, ఏదేని అంధాకార చట్టానికి ప్రతిరూపం కాదని అనుటకు ఒక బలమైన నిదర్శనం. అతడిని ఒక విజ్ఞుడు, వివేకవంతుడు ఒక ప్రత్యేక లక్ష్యము కొరకు సృష్టించాడు. ఆ లక్ష్యమేమనగా, మానవుడు తనలో భీజంగా ఉన్నటువంటి తన స్వాభావిక విచక్షణను పెంపొందించుకొని, తనకొరకు అత్యున్నత ప్రగతి ద్వారములను తెరుచుకొవలెను. అంతేగాకా సంపూర్ణమైన మూలధారుడు, రూపంలో గుణగణాలలో ఆ ఏకైక జీవచెలిమైన అనగా దేవుని విశిష్టతల ప్రతి రూపంను తనలో పుట్టించుకుంటూ ఎల్లప్పటికి అన్ని రకాలుగా గుణగణాలలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ ముందుకకు వెళ్ళాలి. కావున పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధముగా తెలుపడమైనది: ఫఅల్ హమహా ఫుజూరహా వ తఖ్వాహా (అశ్శంష్: 9) అనగా దేవుడు ప్రతి మానవుని స్వభావంలో మంచి చెడుల విచక్షణ ను అంతర్లీనము చేశాడు. అలా అతని స్వభావము ద్వారా ఈ మార్గము మంచిది, ఈ మార్గము చెడుది అని అవగాహన కల్పించాడు.

మరొకచోట ఈవిధముగా తెలిపాడు: వ హదైనాహు న్నజ్‌దైని (బలద్: 11) అనగా మేము మానవునికి మంచి చెడుల మార్గాన్ని (అతని స్వభావంతోనే) చూపించాము.

ప్రతి ఒక్కరు ఆమోదించే ఆధారం:

ఇప్పుడు నేను ప్రస్తావించు ఆధారం ప్రతి ఒక్కరు ఆమోదించు ఆధారం. ఆ ఆధారం ఏమిటనగా, ప్రపంచంలో ఏదేని సిద్ధాంతం లేదా ధార్మికం అంతర్జాతీయ స్థాయిలో అన్ని కాలములో ఆమోదించ బడుటకు కారణం, ఆ సిద్ధావతం లేదా ధార్మికం తన సిద్ధాంత పరంగా సత్యముపై ఉన్నదని అర్థం.

ఇప్పుడు ఈ నియామావళిని అనుసరించి ఈ క్రింది ప్రశ్నపై చర్చించుకుందాం. దేవున్ని విశ్వసించు సిద్ధాంతం ఏ వివేక వంతుడు కూడ తిరస్కరించలేని సిద్ధాంతం. ప్రపంచంలో ఉన్నటు వంటి మానవ జాతులన్ని అవి చిన్నవే అయినను, పెద్దవే అయినను సాంప్రదాయ బద్ధమైనను, అసాంప్రదాయ బద్ధమైనను అక్షరాస్యులైనను, నిరక్షరాసులైనను పరస్పరం అనేక విభేదాలు ఉన్నప్పటికి ఈ ప్రపంచం దానికి అదే యాధృశ్చికముగా వెలుగులోకి రాలేదని అందరు ముక్త కంఠంతో ఏకీభవిస్తారు. పైగా ఈ ప్రపంచానికి ఒక సృష్టికర్త, ఒక యజమాని ఉన్నాడని విశ్వసిస్తారు. ఈ ఆలోచనలు కేవలం నేటి కాలపు జాతుల వరకే పరిమితం కాకుండా గత కాలపు చరిత్రను పరిశీలించి నచో నిస్సందేహముగా, ఈ సిద్ధాంతాలే మనకు కనిపి స్తుంటాయి. ఈ ప్రపంచం ఒక గొప్ప ఉనికి ఆధ్వర్యంలో, యాజమాన్యంలో ఉన్నదనే విశ్వాసంను అన్ని జాతుల వారు కల్గియున్నారు.

దైవ సిద్ధాంతం కేవలం ఊహాజనకమేనా?.

ఇక్కడ కొందరిలో కల్గు సందేహమేమనగా, ఈ భూమండలం పైకి వచ్చిన జాతులలో కొన్ని జాతులు అసలు దేవుడినే విశ్వసించలేదు అని వ్రాసారు. ఇందుకు సమాధానం ఏమిటనగా, నిస్సందేహముగా కొందరు రచయితలు అలా వ్రాసారు. కాని ఆలోచించి, పరిశీలించి చూసినచో రచయితలు ఈ విషయంలో మోసపోయారని, వారు పూర్తి స్థాయిలో సరిగా పరిశోధనలను జరుపలేదని ఎంతో స్పష్టముగా అర్థమవుతుంది. ప్రత్యేకించి వారు తప్పటడుగు ఎక్కడ వేసారనగా, వారు కొన్ని పురాతన అన్యారాధ జాతుల అన్యారాధన సిద్ధాంతాలను కేవలం భయభ్రాంతులు, అజ్ఞానం మరియు ఊహాజనకంగా భావించారు. అంతేగాకా ఏకేశ్వర సిద్ధాంతం వారిలో ఏనాడు లేదని వారి విషయంలో తప్పుడు అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు. వాస్తవమేమనా, అన్యారాధన మూర్ఖత్వం వలనే వెలుగులోకి వస్తుంది కాని ఆ అన్యారాధన కూడ నిశ్చయముగా దేవుడు ఉన్నాడు అనే ఆలోచనలోనే ఒక భాగం. అనగా అన్యారాధన ఎల్లప్పుడు దేవునిపై గల విశ్వాసానికి వికృత రూప ఫలితముగా జనిస్తుంది. అంతేగాని నాస్తికత్వంతో అన్యారాధన భావాలు ఎన్నడు ఉద్భవించవు. కావున చరిత్రను పరిశీలించి చూసిన ఇలాంటి ఉదాహరణలు ఎన్నో మనకు లభిస్తాయి. అనగా ఒక జాతి ముందుగా దేవుని విశ్వసించి ఆ తరువాత నెమ్మది నెమ్మదిగా అన్యారాధన ఆలోచనలోకి మారిపోవడం జరిగింది.

ప్రవక్తల ఆధిపత్యం ఒక ఆధారం:

ప్రపంచ చరిత్రను పొందివర్చిన నాటి నుండి మనం చూస్తున్నదేమనగా, దేవున్ని విశ్వసించు వారు, దేవున్ని విశ్వసించని వారు ఎన్నడు పోరాటం చేసిన ఎల్లప్పుడు విశ్వసించిన వారే విజయాన్ని సాధించినట్లు తెలుస్తుంది. దీని ద్వారా తెలియున దేమనగా విశ్వసించిన వారికి సహాయంగా ఏదో ఒక రహస్య హస్తము పనిచేస్తుంది. అన్ని రకాల విభేదాలలో అవిశ్వాసుల పైన విశ్వాసులు విజయం సాధించారని నేను ఇక్కడ చెప్పడం లేదు. ఎందుకనగా సాధారణ పరిస్థితులలో విజయం, అపజయము రెండు ప్రకృతిసిద్ధమైన కారణాల వలన లభిస్తుంటాయి. కావున ఒకవేళ ఒక అవిశ్వాసుడు విజయం పొందుటకు అనుసరించవలసిన పద్ధతులను అనుసరించినప్పుడు, విశ్వాసుడు ఆ పద్ధతులను అనుసరించనప్పుడు అవిశ్వాసునిపై విశ్వాసుడు విజయం సాధించుటకు అసాధ్యమగును. సాధారణ పరిస్థితులలో విజయం ఎల్లప్పుడు విజయ పంథమును ఎంచుకున్న వారికే లభిస్తుంది. వారు ఎవరైనను సరే. కావున ఇచట ప్రాపంచిక విభేదాలు, పోటిలు అని నా అర్థం కాదు. కేవలం ప్రపంచంలో ఒక సత్పుర్షుడు దేవుని ఆదేశం మేరకు నేను ప్రపంచంలో అవతరించబడ్డాను అని, ప్రపంచంలో విశ్వాసాన్ని స్థాపించుటకు వచ్చానని ప్రకటించు కున్నప్పుడు, వారు తప్పకుండా తమ లక్ష్యంలో విజయం సాధిస్తారు. ప్రపంచ ఏ శక్తి కూడ ఆ విజయాన్ని అడ్డుకోలేదు. ఈ క్రమంలోనే అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. కతబల్లాహు ల అఘ్లిబన్న అనా వరుసులి అనగా అల్లాహ్ తాలా మరియు అతని ప్రవక్తలే ఎల్లప్పుడు విజయం సాధిస్తారని అల్లాహ్ తాలా నిర్ణయించాడు.

సత్పుర్షుల సాక్ష్యం కూడ ఒక ఆధారం:

ఈ వ్యాసంలో దేవుని ఉనికిలో మేథోమదమైన చివరి ఆధారంగా సత్పుర్షుల సాక్ష్యంను పేర్కొనడం జరుగుతుంది. అనగా అనేక మంది సత్యప్రియులు, సజ్జనులు నిజానికి మనకు ఒక దేవుడు ఉన్నాడు, అతడిని మేము ఏ విధముగానైతే ఇతర బాహ్యా వస్తువులను చూస్తున్నామో అదే విధముగా మేము అతడిని కూడ చూస్తున్నాము అని సాక్ష్యం ఇవ్వడం జరిగింది. ఈ సాక్ష్యాన్ని ఎవరు రద్దు చేయలేరు.

దేవుడిని విశ్వసించడం వలన కలిగే గొప్ప ప్రయోజనాలు:

దేవుని ఉనికిని విశ్వసించడం వలన మానవునికి అనేక విధాలుగా ప్రయోజనాలు చేకూరుతాయి, అతనిని విశ్వసించకుండా వాటినుండి పూర్తి స్థాయిలో ప్రయోజనాన్ని పొందలేము.

దేవున్ని విశ్వసించడం వలన ఐక్యత, సోదర భావాలు పెంపొందుతాయి.

దేవున్ని విశ్వసించడం ద్వారా అన్నింటి కన్న ముందు చేకూరే గొప్ప ప్రయోజనం ఏమిటనగా, దేవుని భక్తి మానవ హృదయాలలో ఇతరుల పట్ల ఐక్యత, సోదరభావాలను కల్గించుటకు కారణమవుతుంది. ఈ భావాలు మానవ ప్రగతికి, అభ్యుదయానికి ఎంతో ముఖ్యమైనవి, ప్రయోజనకరమైనవి. ఇచట తలెత్తు మరొక ప్రశ్న ఏమిటనగా, నాస్తికులు కూడ కొన్ని సందర్భాలలో ఇతరుల పట్ల ఎంతో సానుభూతితో, ప్రేమానురాగాలతో వ్యవహరిస్తుంటారు. ప్రజా ప్రయోజనాల కొరకు కృషిచేస్తుంటారు. కావున ఆ భావాలు ఉద్భవించుటకు దేవున్ని విశ్వసించ వలసిన అవసరం లేదు కదా? అని ఎవరి మనస్సులోనైన ఆలోచనలు రావచ్చును. అందుకు సమాధానం ఏమిటనగా, ఈ భావాలు కేవలం దేవున్ని విశ్వసించడం వలనేవస్తాయని ఇతర మాధ్యమాల ద్వారా కలుగవని నేను ఎక్కడ వాగ్దానం చేయలేదు. పైగా అనేక అంశాలు హెచ్చుతగ్గుల స్థితిలో ఇలాంటి భావాలను కల్గిస్తాయని కూడ మేము నమ్ముతాము. కాని మానవజాతి మొత్తం మీద సామూహిక పరంగా చూసినచో సంపూర్ణముగా, సంతృప్తిగా కేవలం దేవుడిని విశ్వసించడం వలనే సాధ్యమవుతాయి. అంతేగాని ఇతర మాధ్యమాలు ప్రభావం, ప్రేరణల రీత్య ఆ స్థాయికి పోటి పడలేవు.

దేవుని విశ్వాసం చెడు మార్గల నుండి కాపాడుతుంది, మంచిని అలవర్చుకొనుటకు ప్రోత్సహిస్తుంది:

దేవున్ని విశ్వసించడం వలన ప్రపంచానికి కల్గు రెండవ ప్రయోజనం ఏమిటనగా దేవున్ని విశ్వసించడం వలనలా విశ్వాసం మానవులను చెడు మార్గలనుండి కాపాడుతుంది. ఎందుకనగా ఎవరైతే దేవున్ని విశ్వసించిన వారు ఒకవేళ మేము తప్పులు చేసినచో దేవుడు మాపై కోపాన్ని ప్రదర్శించును అనే నమ్మకాన్ని కల్గి ఉంటారు. దాని ఫలితముగా తమకు ఏదేని బాధ లేదా కష్టం ఎదురవుతుందనే భయం వారిలో కల్గుతుంది. ఒకవేళ చెడు మార్గాలను వీడినచో దేవుడు సంతోషించును, ఆ సంతోషం ఫలితముగా తనకు ప్రయోజనం చేకూరును అని గ్రహించును. పైగా దేవుడు తన అనుగ్రహాలకు, శుభములకు అర్హుడను చేయును అని భావించును. కావున దేవున్ని విశ్వసించు వారిలో ఇలాంటి ఆలోచనలు వచ్చినప్పుడు వారి విశ్వాసం కేవలం నామమాత్రమైన విశ్వాసం కాకుండా, అది ఖచ్చితముగా ఇతర కంటే తననే ఎక్కువ పాప మార్గముల నుండి కాపాడు విశ్వాసమని అర్థం.

దేవునిపై గల విశ్వాసం అన్ని అంశాల వాస్తవికత పరిశోదనలకు కారణమవుతుంది:

దేవున్ని విశ్వసించిన వారి మనస్సులో ప్రపంచంలో ఉన్నటు వంటి ప్రతిది తన దేవుడు సృష్టించినదే అనే నమ్మకం కల్గుతుంది. అంతేగాకా దేవుడు ప్రతిది ఒక ప్రత్యేక లక్ష్యము, ఉద్దేశము కొరకు సృష్టించాడు, కావున ప్రపంచంలో ఉన్న ఏదైన కూడ అనవసరమైనది, నిష్ప్రయోజనమైనది కాదు, ప్రతిది తన సృష్టి లక్ష్యము కొరకు తమ కర్తవ్యమును నెరవేర్చుతున్నాయి అనే నమ్మకాన్ని కల్గిఉంటాడు. ఈ నమ్మకం ప్రపంచ వస్తువుల వాస్తవికతను తెలుసుకొనుటకు అన్వేషించుటకు మానవునిలో ఒక ఉత్సాహం, ఆసక్తి ఏర్పడును. ఈ ఆసక్తి లేకుండా ఇలాంటి ఆలోచనలు ఎన్నడు రావు.

దేవునిపై గల విశ్వాసం మనశ్శాంతిని కల్గిస్తుంది:

దేవున్ని విశ్వసించడం వలన ప్రపంచంలో కల్గు ఐదవ ప్రయోజనం ఏమిటనగా, మనశ్శాంతి లభిస్తుంది. ఈ మనశ్శాంతి జీవితంలో అన్ని రకాలుగా ప్రయోజనాన్ని చేకూర్చుతుంది.

దేవుని విశ్వసించడం వలన గుణగణాల ప్రామాణికం పెరుగుతుంది:

దేవున్ని విశ్వసించడం వలన కలుగే ఆరవ ప్రయోజనం ఏమిటనగా, మానవునిలో గుణగణాల ప్రామాణికం పెరుగుతుంది. ఈ ప్రామాణికం దేవున్ని విశ్వసించకుండా ఎన్నడు ఏర్పడదు. మానవుడు ఒక గొప్ప అస్థిత్వం ద్వారా సృష్టించబడ్డాడు. కావున ఈ స్థితిలో ఆ అస్థిత్వం కాకుండా మరొకరు ఉదాహరణగా నిలువలేడు. మానవుని గుణగణాల ప్రామాణికం తన సృష్టి కర్త, యజమాని గుణగణాలను అలవర్చుకోవడంలో గాకుండా మరే విధముగా అభివృద్ధి జరుగదు. కావున ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా తెలిపారు: తఖల్లఖూ బి ఇఖ్లాఖిల్లాహి అనగా ఓ ప్రజలారా! మీరు మీ గుణగణాలను దేవుని గుణగణాలకు అనుగుణముగా అలవర్చుకోండి.

# " దైవ ఉనికి యొక్క గొప్ప అభిమాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం.

వ్యాస కర్త: లయీఖ్ అహ్మద్ నాయక్ మురబ్బి సిల్ సిలా నాజారత్ ఉలియా

خلائق کے دل تھے یقیں سے تہی
بتوں نے تھی حق کی جگہ گھیر لی
ضلالت تھی دنیا پہ وہ چھا رہی
کہ توحید ڈھونڈے سے ملتی نہ تھی
ہوا آپ کے دم سے اس کا قیام
عَلَیْکَ الصَّلٰوۃُ عَلَیْکَ السَّلَام

ఈ విశ్వానికి నాయకుడైన హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముసఫ్ఫా సల్లల్లాహు అలైహి వసల్లం వ్యక్తిత్వం దేవుని ఉనికి గొప్ప నిదర్శనం. హుజూర్ (స) ఆచరణ, ఆదేశము రెండు దైవభక్తితో నిండి యుండును. హుజూర్ (స) జీవితం కేవలం తమ దైవ ప్రీతి కొరకు అంకితమై పోయినది. ఈ కారణం చేతనే అల్లాహ్ కూడ సింహాసనంపై నుండి ఓ ప్రవక్త! నీవు " నా నమాజ్‌లు, నా త్యాగాలు, నా జీవితం, నా మరణం అన్నియు సకల లోకాల సంరక్షుడు, సాటి లేని అల్లాహ్‌కే అంకితం, ఈ విషయాన్నే నాకు ఆదేశించాడు, నేను అందరికంటే ముందుగా అతని పట్ల విధేయతను ప్రదర్శిస్తున్నాను" అని నీవు పలుకుము. అని ఆదేశించాడు. (అల్ అనామ్: 163-164)

హుజూర్ (స) శుభప్రదమైన వ్యక్తిత్వం ద్వారానే అల్లాహ్ తాలా తన ఉనికిని గూర్చి గోప్యతలు, రహస్యాలను బహిర్గతం చేశాడు. ఈ రహస్యాలు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారితో కాకుండా ఈ సృష్టిలో మరెవరిపై బహిర్గతం కాలేదు. ఈ క్రమంలోనే హుజూర్ (స) ఈ విధముగా తెలిపారు: అల్లాహ్ తాలా నాపై తన సంకీర్తనలను, స్తోత్రములను బహిర్గతం చేసినట్లుగా గతంలో ఎన్నడు ఎవరిపై కూడ బహిర్గతం చేయలేదు. (సహి బుఖారి, కితాబుల్ తఫ్సీర్, బనీ ఇస్రాయీల్, బాబ్ జుర్రత్ మిన్ హమల్నా)

అల్లాహ్ తాలా ఉనికి కొరకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హృదయంలో ఏ స్థాయిలో ఉంటుందో దాని అంచన హుజూర్ (స) జీవితంలో ప్రతి చిన్న పెద్ద పనులలో ఎంత స్పష్టముగా మనకు కనిపిస్తునే ఉంటుంది. అందుకు సంబంధించిన కొన్ని ఉదాహరణలు పాఠకుల కొరకు ఇక్కడ పేర్కొనడం జరుగుతుంది:

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రార్థనల ప్రామాణికం ఎంతో ఉన్నతమైనది. అల్లాహ్ తాలా పట్ల సంపూర్ణ, స్వచ్ఛమైన ప్రేమాభిమానాలు ప్రారంభము నుండే హుజూర్ (స) మనస్సులో నిండి ఉన్నాయి. బాల్యంలోనైన, యుక్త వయస్సులోనైన, వయస్సులో నైన అన్ని దశలలో కేవలం దైవస్మరణ, దైవారాధనలే హుజూర్ (స) లక్ష్యముగా మనకు కనిపిస్తుంటాయి. ప్రపంచం నుండి వేరుపడి, ఏకాంతపు మార్గాన్ని కేవలం తమ ఆరాధ్య దైవంతో సంభాషించుకోవడమే తమ మనశ్శాంతి, సంతృప్తిగా భావించేవారు. ఈ క్రమంలోనే హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు నిండు యవ్వనంలోనే సత్యం, సత్యత వంటి విశిష్టతలు అలవర్చుకున్నాయి. (బుఖారి, బాబ్ బిదల్ వహి).

యుక్త వయస్సుకు చేరుకున్నాక ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హిరా పర్వతంలో ఒక మాసం వరకు ఎతేకాఫ్ కూర్చుండేవారు, అలా ఒంటరిగా అల్లాహ్‌ను స్మరించుకునేవారు. మూర్ఖత్వపు కాలంలో ఖురైష్‌లు ఈ విధముగానే ప్రార్థనలు చేసుకునేవారు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎతేకాఫ్ పూర్తి కాగానే అక్కడి నుండి తిరిగి వచ్చి ఖాన కాబ ప్రదక్షణలు చేసేవారు. ఆ తరువాత ఇంటికి వెళ్ళేవారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు మొదటి దైవవాణి అవతరించినది కూడ రమజాన్ మాసంలోనే. ఆ సమయంలో హుజూర్ (స) హిరా గుహలోనే ఎతేకాఫ్‌లో కూర్చొని ఉన్నారు.

(సీరతున్నబియ్య లి ఇబ్నే హష్షామ్ సంపుటి 1, పుట 250-251, రచయిత ముస్తఫాల్ బాబిల్ హల్బి).

ప్రార్థనల పరంపర కేవలం ఫర్జ్ నమాజ్‌ల వరకే పరిమితం కాకుండా రాత్రివేళలో కూడ హుజూర్ (స) దైవ ప్రేమలో లీనమై ఎంతో భక్తి శ్రద్ధలతో ఎక్కువ సమయం వరకు ఎంతో అందమైన నమాజ్‌లను సల్పేవారు. ఫలితముగా హుజూర్ (స) కాళ్ళు వణుకుతుండేవి. తన సంరక్షకుడిని ఆరాధించుకోవడం హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఇతర అన్ని పనుల కంటే చాలా ప్రియమైనదిగా ఉండేది.

హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు మొత్తం తొమ్మిది మంది భార్యాలు ఉండేవారు. అందరి కంటే ప్రియమైన భార్య హజ్రత్ ఆయిషా రజి వంతు తొమ్మిదవ రోజు వచ్చేది. ఒక చలి కాలంలో, బాగా చలి వేస్తున్న రాత్రివేళ హుజూర్ (స) వారి దుప్పటిలో దూరి ఇలా అన్నారు: ఆయిషా! ఒకవేళ నీవు అనుమతి ఇచ్చినచో ఈ రోజు రాత్రి నేను నా సంరక్షకుడిని ఆరాధించుకోనా? అని అడిగారు. అందుకు ఆయిషా రజి ఎంతో సంతోషంతో అనుమతి నిచ్చారు. ఫలితముగా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం రాత్రియంతయు దేవుని ఆరాధనలో గడిపారు. ఏడుస్తూ ఏడుస్తూ సాస్టాంగపు ప్రాంతాన్ని కన్నీటితో తడిపివేశారు.

దేవుని పట్ల గల అభిమానంను హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దైవారాధన స్థాపన కొరకు చేయు ప్రయత్నంలో కూడ మనకు కనిపిస్తుంది. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్ల ధర్మశాస్త్ర మొదటి అభ్యాసం లా ఇలాహ ఇల్లల్లాహు. అనగా అల్లాహ్ తప్ప మరే ఆరాధ్య దైవం లేదు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎల్లప్పుడు దైవ స్మరణలోనే ఉండేవారు. ఉదయం సాయంత్రం దేవున్ని ఆరాధిస్తూ ఉండేవారు. ఉదయం కాగానే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పెదాలపై ఈ దుఆ ఉచ్చరించబడేది. " మేము ఇస్లాం స్వభావం మరియు స్వచ్ఛమైన కలిమాతో మా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ధర్మం మరియు తమ తండ్రి ఇబ్రాహీం ధర్మంపై ఉదయంను చూశాము. వారు ఏకేశ్వర ఆరాధులు, అన్యారాధులు కారు"

(ముస్నద్ అహ్మద్ సంపుటి 3, పుట 406, ప్రచురణ బెహ్‌రూత్).

సాయంత్రం కాగానే మరల ఈ దుఆ చేసేవారు: అమ్‌సైనా వ అమ్‌సల్ ముల్‌కు లిల్లాహి అనగా, మేము ఈ లోకాలన్నియు అల్లాహ్ కొరకు సాయంత్రంలోకి చేరాము. స్తోత్రములన్నిము అల్లాహ్‌ఏ చెందును. అల్లాహ్ తప్ప మరో ఆరాధ్య దైవంలేదు. అతడు ఒక్కడే, అతనికి సాటి మరొకరు లేరు. అతనిదే సామ్రాజ్యం, అన్ని స్తోత్రములకు అతడే యజమాని, అన్నింటిపై అతడే సర్వాధికారి. (ముస్లిం, కితాబుల్ జికర్, బాబ్ తవ్వూజ్ మన్ షర్ర్ మా అమల్ 4901).

ఏదేని కష్టం సంభవించినప్పుడు ఈ దుఆ చేసేవారు: లా ఇలాహ ఇల్లల్లాహు అజీముల్ హలీమ్. అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యదైవం లేదు, అతడే వైభవోపేతుడు, గౌరవనీయుడు. అల్లాహ్ తప్ప మరో ఆరాధ్య

దైవం లేదు, అతడే గొప్పవాడు, సింహాసనాధిపతి. అల్లాహ్ తప్ప మరో ఆరాధ్య దైవం లేదు, భూమ్యాకాశములకు అతడే యజమాని. అల్లాహ్ తప్ప మరో ఆరాధ్య దైవం లేదు. అతడే కరుణామయుడు, సంరక్షకుడు." (బుఖారి, కితాబుద్దావాత్, బాబ్ దుఆ ఇందల్ కర్బ్, 5869).

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక్కరే అన్యారాధనను, విగ్రహారాధనను రూపుమాపి ఏకేశ్వరవాదంను ఎలుగెత్తి చాటారు. ఆపై తమ జీవితమంతయు ఆ ఏకేశ్వర పతాకంను ఎగరవేస్తూనే ఉన్నారు. ఏనాడు ఎలాంటి మచ్చ రానివ్వలేదు. ఆ ఏకేశ్వర కలిమా కొరకు జీవితంలో అనేక దు:ఖాలను, బాధలను భరించారు.తమ ప్రాణామిత్రులను కూడ త్యాగం చేశారు, స్వయముగా తమ ప్రాణాలను కూడ త్యాగం చేయుటకు వెనుకాడలేదు. ఏకేశ్వరవాదంను స్థిరపర్చడం కొరకు అన్ని రకాల సమస్యలను ఎదుర్కొన్నారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏకేశ్వరవాదాన్నే మోక్ష మార్గంగా నిర్ధారించారు. మరల ఇలా తెలిపారు: ఎవరైతే స్వచ్ఛమైన మనస్సుతో ఏకేశ్వర వాదంను స్వీకరించినచో వారు స్వర్గస్తులని ప్రకటించారు. (ముస్నద్ అహ్మద్, సంపుటి 4, పుట 411, ప్రచురణ బెహ్రూత్ )

ఇవియే గాకుండా జీవితంలో పెద్ద పెద్ద సమస్యలలో కూడ స్వయముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు మరియు హుజూర్ (స) అనుచరుల ప్రాణాలు ఆపదలో ఉన్నప్పుడు కూడ హుజూర్ (స) ఏకేశ్వరవాదంను కాపాడటంలో ఏనాడు నిర్లక్ష్యం వహించలేదు. పైగా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏకేశ్వరత్వ అభిమానం పరిపూర్ణతతో ఎంతో వైభవముగా బహిర్గతం అయ్యింది. మరొక కథనములో ఈ విధముగా గలదు: హజ్రత్ బరాఅ రజి ఇలా తెలిపారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ యుద్ధం రోజున కాలి నడకన నడుస్తూ ఉన్నటు వంటి సైన్యంపై హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ రజిను నియమించారు. మరల ఇలా తెలిపారు: ఒకవేళ జంతువులు మా మాంసాన్ని కుళ్ళబొడుసుకొని తింటున్నా కూడ నేను అనుమతి ఇచ్చునంత వరకు మీరు మీప్రాంతాల నుండి కదలకూడదని ఆదేశించారు. ఒకవేళ మేము శత్రువులను ఓడించామని , వారిని నాశనం చేశామని తెలిసిన కూడ నేను మీకు అనుమతి ఇవ్వనంత వరకు మీరు మీ ప్రాంతంను వదిలివేసి రాకూడదని ఆదేశించారు. ఆ తరువాత యుద్ధం జరిగింది, అవిశ్వాసులు ఓటమిపాలైనారు. ఆ దృశ్యాన్ని చూసి హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ రజి మిత్రులు ఓ మిత్రులారా! యుద్ధ సంపదను ప్రోగు చేయు సమయమిది. యుద్ధ సంపదను ప్రోగుచేయు సమయమిది. మీ మిత్రులు విజయాన్ని సాధించారు. ఇంకా మీరు ఎందకు ఎదురు చూస్తున్నారు అని తెలుపగా, హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ రజి వారితో మీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశాన్ని మర్చిపోయారా! అని అడిగారు. అందుకు వారు ఇలా అన్నారు. దేవుని ప్రమాణం! మనం కూడ సైనికులందరితో కలసి యుద్ధ సంపదను ప్రోగు చేద్దాం, అని అన్నారు. ఆ తరువాత వారు సైనికులతో కలసి ప్రోగుచేయ సాగారు. ఫలితముగా వారి ముఖ దిశ తిరిగింది. ఆ తరువాత ఓటమిపాలై వెనుకడుగు వేశారు. ఈ విషయంను గూర్చి ఖుర్ఆన్ షరీఫ్‌లో ఈ సూక్తి అవతరించినది: " రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మిమ్ములను వెనుకకు రమ్మని పిలిచిన సమయంను గుర్తుంచుకోండి". ఆ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద కేవలం 12 మంది అనుచరులు మాత్రమే ఉన్నారు. ఆ సమయంలో అవిశ్వాసులు మన 70 మంది అనుచరులను అమరులను చేశారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు అనుచరులు కలసి బదర్ యుద్ధంలో 140 మంది అవిశ్వాసులను హతమార్చారు. 70 మంది హతమార్చబడ్డారు, 70 ఖైది చేయబడ్డారు.

మొత్తానికి సైనికులు మైదానం నుండి పారిపోయిన సమయంలో హుజూర్ (స) సమీపంలో కేవలం ఒక చిన్న జమాఅత్ మాత్రమే ఉండిపోయినది. ఆ స్థితిని చూసి అబూ సుఫ్యాన్ ఇలా పిలిచాడు: మీలో ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉన్నాడా?, ఇలా మూడు సార్లు పిలిచాడు. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనికి సమాధానం ఇవ్వకూడదని అనుచరులను అడ్డుకున్నారు. ఆ తరువాత అబూ సుఫ్యాన్ మూడుసార్లు బిగ్గరగా మీలో ఇబ్నే ఉబై ఖఅఫా (హజ్రత్ అబూ బకర్ రజి) ఉన్నారా? అని అడిగాడు. అందుకు కూడ సమాధానం ఇవ్వబడలేదు. ఆ తరువాత అతడు మరల మూడు సార్లు మీలో ఇబ్నే ఖత్తాబ్ ( హజ్రత్ ఉమర్ రజి) ఉన్నారా? అని అడిగాడు. అయినా కూడ సమాధానం రానందున అతడు తన మిత్రులతో బహుశా వారందరు మృతి చెంది ఉంటారు అని అన్నాడు. హజ్రత్ ఉమర్ రజి ఆ మాటను విని తట్టుకోలేక పోయారు. అందుకని ఇలా అన్నారు. ఓ దేవుని శత్రువులారా! మీరు అసత్యం ఆడుచున్నారు. నీవు ఎవరి పేర్లు తీసుకున్నావో వారందరు ప్రాణాలతోనే ఉన్నారు. మీరు ఏ విషయాన్ని అయితే అయిష్ట పడుచున్నారో ఇంకా మిగిలియున్నది. ఈ సమాధానం విన్న తరువాత అబూ సుఫ్యాన్ ఈ రోజు మనం బదర్ ప్రతీకారం తీర్చుకున్నాము. యుద్ధాల పరిస్థితి డోలు వలె ఉంటుంది. మీరు మీ మృతులలో కొందరి చెవులను, ముక్కులను కోసిపడి ఉండడాన్ని చూస్తారు. నేను అలా చేయమని నా సైన్యాన్ని కోరలేదు. కాని ఇలా చేయడాన్ని నేను అయిష్ట పడడం కూడ లేదు అని అన్నాడు. ఆపై ఎంతో గర్వంతో బిగ్గరగా ఉఅలు హుబల, ఉఅలు హుబల అనగా హుబల్ విగ్రహానికి జై హో! హుబల్ విగ్రహానికి జై హో! అని పలికారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులతో మీరు ఎందుకు సమాధానం ఇవ్వడం లేదు అని అడిగారు. అందుకు అనుచరులు ఓ రసూలుల్లాహ్! మేము ఏమని సమాధానం ఇవ్వాలి అని అడిగారు. అప్పుడు హుజూర్ (స) అల్లాహ్ అఅలా వ అజల్లా అని సమాధానం ఇవ్వండి అని తెలిపారు. అనగా అల్లాహ్ తాలాయే అందరి కంటే గొప్ప స్థాయిని గలవాడు, అందరి కంటే గొప్ప కీర్తిని కల్గియున్నాడు. ఈ సమాధానం విని అబూసుఫ్యాన్ మరల మాకు ఉఉజ్జా అనే విగ్రహం ఉన్నది, మీకు అది కూడ లేదు కదా! అని ప్రశ్నించాడు. అప్పుడు కూడ అనుచరులు మౌనంగా ఉండడంతో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మీరు ఎందుకు సమాధానం ఇవ్వడం లేదు అని ప్రశ్నించారు. అందుకు అనుచరులు ఓ రసూలుల్లాహ్! మేము ఏమని సమాధానం ఇవ్వాలి అని విన్నవించుకున్నారు. అందుకు హుజూర్ (స) అనుచరులతో అల్లాహ్ మౌలానా వలా మౌలా లకుం అని సమాధానం ఇవ్వమని ఆదేశించారు. అనగా అల్లాహ్‌యే మా మిత్రుడు, మా శ్రేయోభిలాషి, మీకు మిత్రులు ఎవరు లేరు. అని అర్థం. (సహి బుఖారి కితాబుల్ జిహాద్, బాబ్ మా యక్రహు మిన్ తనజుఅ).

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజి ఈ విధముగా ఉల్లేఖించారు: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మెంబర్‌పై నిలబడి ప్రసంగిస్తూ ఈ సూక్తిని పఠించారు: ఆకాశం అతని కుడిచేతి ఆధినంలో ఉన్నది. అతడు పవిత్రుడు, చాలా వైభవోపేతుడు వారికంటే ఎవరినైతే అతనికి భిన్నముగా సాటిని కల్పిస్తారో.

మరల హుజూర్ (స) ఇలా తెలిపారు: అల్లాహ్ తాలా ఈ విధముగా ఆదేశిస్తున్నాడు. గొప్ప శక్తి వంతుడుని, నష్టాన్ని పూరించే వాడిని, వైభవం నా కొరకే గలదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పదే పదే ఈ పదాలను ఉత్సాహంతో పఠించారు. ఫలితముగా

మెంబర్ కంపించ సాగింది. దాని వలన మెంబర్ ఎక్కడ క్రింద పడిపోతుందో అని భయం వేసింది. (మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 2, పుట 88).

అన్యారాధన, విగ్రహారాధన, అంధకార సమయంలో ఏకేశ్వరత్వ స్థాపన కార్యమును అల్లాహ్ తాలా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తీసుకోదలిచాడు. అందుకోసమే అల్లాహ్ తాలా ప్రారంభములోనే హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మనస్సులో ఏకేశ్వర ఆరాధన పట్ల అభిమానం, విగ్రహారాధన పట్ల ద్వేషాన్ని కల్గించాడు. తన ప్రత్యేక కరుణతో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను అన్ని రకాల అన్యారాధన భావాల నుండి రక్షించాడు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అన్నం తినిపించిన ఉమ్మే అయిమన్ ఇలా ఉల్లేఖించారు: "బువాన" అనే విగ్రహాన్ని ఖురైష్‌లు చాలా గౌరవించేవారు. దాని ముందు నిలబడి జంతువులను బలి ఇచ్చేవారు. సంవత్సరంలో ఒక రోజు ఆ విగ్రహం ముందు కూర్చునే వారు. అబూ తాలిబ్ కూడ తమ కులస్తులతో కలసి ఆ విగ్రహం వద్దకు వెళ్ళేవారు, పైగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ను కూడ అక్కడికి తీసుకవెళ్ళుటకు ప్రయత్నించేవారు, కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అక్కడి వెళ్ళుటకు తిరస్కరించెవారు. కొన్ని సందార్భలలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మేనత్తలు మరియు అబూ తాలిబ్ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల కోపాన్ని ప్రదర్శించేవారు. ఆపై ఇలా అనేవారు, విగ్రహాల పట్ల హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఉన్నటు వంటి అయిష్టత వలన భవిష్యత్తులో ఏలా ఉంటారో అనే భయం హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం విషయంలో మాకు కల్గేది అనేవారు.

ఒకసారి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ మేనత్తల ఒత్తిడి మేరకు అక్కడి వరకు వెళ్ళారు కాని, అక్కడి వెళ్ళినాక చాలా భయపడి అక్కడి నుండి తిరిగి ఇంటికి వచ్చేసారు. ఆపై ఇలా అన్నారు: నేను అక్కడ ఒక చిత్రమైన దృశ్యాన్ని చూశాను. అందుకు హుజూర్ (స) మేనత్తలు ఇంతటి మంచి వ్యక్తిపై షైతాన్ ప్రభావం చూపదు కదా! అని ఆశ్చర్యపోయారు. ఆ తరువాత అక్కడ నీవు ఏమి చూశావు? అని అడిగారు. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం "నేను ఆ విగ్రహానికి దగ్గరకు వెళ్ళుచుండగానే తెల్లటి రంగులో చాలా పొడువైన ఒక వ్యక్తి గట్టిగా అరుస్తూ ఓ ముహమ్మద్! వెనుకకు జరుగుము. ఆ విగ్రహాన్ని తాకకూడదు అని అన్నాడు" అని తెలిపాడు. ఆ తరువాత నుండి హుజూర్ (స) మేనత్తలు కూడ వారిని ఎన్నడు కూడ విగ్రహాల వద్దకు రమ్మని ఒత్తిడి చేయలేదు. అల్లాహ్ తాలా అలా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను అన్యారాధుల ఆచరాలు, సాంప్రదాయల నుండి ఎల్లప్పుడు కాపాడుతూనే వచ్చాడు. (దలాయిలే నబువ్వత్, లిల్ బెహఖీ, సంపుటి 2, పుట 26-29, ప్రచురణ బెహ్రూత్).

హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అల్లాహ్ తాలాతో ఉన్నటు వంటి అభిమానం ఈ విషయం ద్వారా కూడ మనకు తెలుస్తుంది. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం దైవాదేశాలను ఎంతగానో పాటించేవారు. అల్లాహ్ తాలా అనుమతి లభించనంత వరకు హుజూర్ (స) మక్కాను వీడలేదు. హజ్రత్ ఆయిషా రజి ఇలా ఉల్లేఖించారు: ఒక రోజు మధ్యాహ్నం మేము కూర్చొని ఉన్నాము. మిట్టమధ్యాహ్నం వేళ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మా ఇంటికి వచ్చారు. తలకు తలపాగ చుట్టుకొని ఉన్నారు. సాధారణముగా హుజూర్ స మధ్యాహ్న వేళ ఎవరి ఇంటికి వెళ్ళేవారు కాదు. హుజూర్ (స) రాకను చూసి హజ్రత్ అబూ బకర్ ఇలా అన్నారు: మా తల్లి దండ్రులు మీకు అంకితం అగుదురు గాకా! హుజూర్ (స) ఈ సమయంలో వచ్చారంటే ఏదో పెద్ద పని ఉండి ఉంటుంది. హజ్రత్ ఆయిషా రజి మరల ఇలా తెలిపారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇంట్లోకి రావడానికి అనుమతిని కోరారు. అనుమతి లభించగానే ఇంట్లోకి వచ్చారు. ఆపై ఇలా అన్నారు. ఇక్కడ కూర్చున్న వారిని గదిలోకి పంపుము. అందుకు హజ్రత్ అబూబకర్ రజి ఓ రసూలుల్లాహ్! దేవుని ప్రమాణం,వీరు కుటుంబసభ్యులే అని అన్నారు. అప్పుడు హుజూర్ (స ) మంచిది! నాకు ప్రస్థానం చేయుటకు అనుమతి లభించినది అని చెప్పారు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి ఓ రసూలుల్లాహ్! నాకు మీతో పాటు ప్రయాణం చేయు భాగ్యము లభిస్తుందా? అని విన్నవించుకోగా, హుజూర్ (స) వారి విన్నపాన్ని స్వీకరిస్తూ లభిస్తుంది అని సమాధానం ఇచ్చారు. (బుఖారి కితాబుల్ మనాకిబ్, బాబ్ హిజ్రత్ న్నబి).

ఈ ఘటన ద్వారా తెలియునదేమనగా, హుజూర్ (స) అనుమతి లభించనంత వరకు హుజూర్ (స) మక్కా ను వీడలేదు. చివరి వరకు దేవుని అనుమతి లేకుండా ఏ పని చేయకూడదు అని సంకల్పించుకొని ఉన్నారు.

మరల అభిమానుడి పట్ల ఉన్నటు వంటి ప్రేమకు ఉన్న లక్షణం ఏమిటనగా, అభిమానంతో పాటు భయ భ్రాంతులు కూడ ఉంటాయి. కావున ఆ భయభ్రాంతులతో కూడిన మనస్సు కదలించు ఘటన కూడ ఎంతో ఆసక్తి కరముగా ఉంటుంది. అందుకు తగిన ఉన్నతమైన ఉదాహరణ బదర్ యుద్ధంలో మనకు కనిపిస్తుంది. బదర్ యుద్ధ సమయంలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం శత్రువు సైన్యానికి ఎదురుగా తమ ప్రాణాలను అర్పించు ధీరులైన అనుచరులను నిలబెట్టారు. మరోవైపు దేవుని సహాయ సహకారములు కూడ బహిర్గత మవుచున్నవి. అవిశ్వాసులు తమ పాదాల స్థిరత్వం కోసం గట్టి నేలపై గుడారాలను ఏర్పాటు చేసుకున్నారు. ముసల్మానుల కొరకు ఇసుక ప్రాంతాన్ని వదిలి వేశారు. కాని అల్లాహ్ తాలా రాత్రికి రాత్రి వర్షాన్ని కురిపించి అవిశ్వాసుల గుడారాలను బురద బురదగా చేశాడు. అందుకు భిన్నముగా ముసల్మానుల ఇసుక ప్రాంతాన్ని గట్టిగా మార్చినాడు. అదే విధముగా మరి కొన్ని ఆకాశ సంకేతాలు కూడ బహిర్గం అవుతూనే ఉన్నాయి. అయినా కూడ అల్లాహ్ తాలా భయం ఎంతగా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం పై ఆధిక్యతను చూపిందనగా, అన్ని రకాల వాగ్దానాలు, సంకేతాల బహిర్గతం అవుతున్నా కూడ అల్లాహ్ స్వయంభువు అని తెలుసుకొని చాలా భయభ్రాంతులకు గురైనారు. ఆపై నిస్సహాయ స్థితిలో అల్లాహ్ ఆస్థానంలో మోకరిల్లుతూ ముసల్మానుల విజయాన్ని చేకూర్చుము అని దుఆలు చేయసాగారు. హుజూర్ (స) ఈ దుఆ చేయుచుండగా ఆ భ్రాంతికి హుజూర్ (స) భుజాలపై ఉన్నటు వంటి దుప్పటి పదే పదే క్రింద పడిపోసాగింది. అయినా కూడ ఈ విధముగా దుఆ చేయసాగారు: అల్లాహుమ్మా ఇన్ని అన్‌షుదు అహ్‌దక వ వఅదక అల్లాహుమ్మ ఇన్న తహ్‌లిక్ హాజిహిల్ ఇసాబతు మిన్ అహ్‌లిల్ ఇస్లామి ల ఉతుబదు ఫిల్ అర్జి (తారీఖే తిబ్రి). ఓ మా అల్లాహ్! నీ వాగ్దానంను నెరవేరుస్తూ, నీ సహాయమును అందించుము. ఓ మా అల్లాహ్! ఒకవేళ ముసల్మానుల జమాఅత్ ఈ రోజు నాశనమైనచో మరి ప్రపంచంలో ఎవరు కూడ నిన్ను ఆరాధించే వారు ఉండరు.

ఆ సమయంలో హుజూర్ (స)ఎంతటి ఆవేదన స్థితిలో ఉండే వారనగా, కొన్ని సార్లు సాష్టాంగంలో పడిపోయేవారు, మరికొన్ని సార్లు నిలబడి దుఆలు చేసేవారు. ఆ సమయంలో హుజూర్ (స) దుప్పటి వారి భుజాలపై నుండి పడిపోయేది. హజ్రత్ అలీ రజి ఇలా ఉల్లేఖించారు. నేను యుద్ధం చేస్తున్నప్పుడు నాకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గురించి చింతన కలిగేది. అందుకు నేను వెంటనే

పరుగెత్తుకెళ్ళి హుజూర్ (స) వద్దకు వెళ్ళి చూసేవాడిని. ఆ సమయంలో కూడ హుజూర్ (స) సజ్దాలో దుఆలుచేస్తూ ఉండేవారు. హుజూర్ (స) నోటి నుండి యా హయ్యూ, యా ఖయ్యూమ్ అనే పదాలు ఉచ్చరించబడేవి. హజ్రత్ అబూబకర్ రజి అంకిత భావపు ఉత్సాహంతో హుజూర్ (స) స్థితిని చూసి చింతనతో ఇలా అనేవారు. ఓ రసూలుల్లాహ్! మా తల్లి దండ్రులు మీకు అంకితం అగుదురు గాకా!, మీరు భయపడకండి. అల్లాహ్ తాలా తప్పకుండా తన వాగ్దానాలను నెరవేర్చుతాడు. కాని వాఖ్యము ప్రకారంగా. అనగా "హర్ కే ఆరిఫ్ తరాసత్ తర్సాం తర్ " మీరు దుఆలు చేయండి, ఆర్తనాదాలు వినిపించండి అని అన్నారు. హుజూర్ స మనస్సులో దైవభీతికి చెందిన చాలా గొప్ప భయం దాగియున్నది. దేవుని వాగ్దానంలో ఎక్కడైన ఏమైన అంతర్గత నిబంధనలు ఉన్నాయో ఏమో, వాటి అవగాహన లేనందున ఫలితం మారిపోవచ్చును అని భయపడేవారు. (సహి బుఖారి, కితాబుల్ జిహాద్, బాబ్ ఫి దర్ఉన్నబి)

అదే విధముగా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అల్లాహ్ తాలాతో ఉన్నటు వంటి అభిమానంను చూసి హుజూర్ స ను గూర్చి మక్కా ప్రజలు ఈ విధముగా అనేవారు: ముహమ్మద్ తన ఆరాధ్యునికి అంకితమైపోయాడు. నిజానికి ఇందులో ఎక్కడైన అనుమానం ఉన్నదా?. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తన ఆరాధ్యుడి పట్ల స్వచ్ఛమైన అభిమానాన్ని ప్రదర్శించారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమాభిమానాలు వారి నమాజ్లు, దుఆల, దైవస్మరణల ద్వారా ఎంతో స్పష్టముగా బహిర్గతమయ్యేవి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అల్లాహ్ తాలాతో ఉన్నటు వంటి అభిమాన స్థితి ఎలా ఉండెననగా, హజ్రత్ దావూద్ అలైహిస్సలాం దుఆను ఎంతో భక్తితో తమ దుఆలతో కలిపి పఠించేవారు.

అల్లాహుమ్మ ఇన్ని అస్అలుక హుబ్బక వ హుబ్బ మన్ యుహిబ్బుక వల్ అమల అల్లజి యుబల్లిఘుని హుబ్బక, అల్లాహుమ్మ అజ్అల్ హుబ్బక అహబ్బ ఇలయ్య మిన్నఫ్సి వ మాలి వ అహలి వ మినల్ మాఇల్ బారిది.

ఓ అల్లాహ్! నేను నీ నుండి నీ అభిమానాన్ని కోరుకుంటున్నాను. అ దే విధముగా నిన్ను అభిమానించే వారి అభిమానాన్ని కూడ కోరుకుంటున్నాను. నన్ను నీ అభిమానం వరకు చేర్చునట్టి సత్కార్యములను కోరుకుంటున్నాను. ఓ అల్లాహ్! నీ ప్రేమను నా మనస్సులో ఎంతగా అనుగ్రహించుమనగా, నా వ్యక్తిత్వం, నా ధనము, నా కుటుంబ సభ్యులు మరియు చల్లటి మంచినీటికన్న ఎక్కువగా ఉండాలి. (తిర్మిజి, కితాబు ద్దావత్, బాబ్ మా జాఅ ఫి అఖ్ద తస్బీఈ: 3412).

కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నేర్పించినటు వంటి దైవప్రేమను ఆర్జించునట్టి దుఆ హజ్రత్ దావూద్ అలైహిస్సలాం దుఆ కన్న ఎంతో సంక్షిప్తముగా, విశ్లేషణాత్మకముగా ఉన్నది. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ తాలాతో ఈ విధముగా దుఆ చేశారు:

అలాహుమ్మ అర్జుఖ్ని హుబ్బక వ హుబ్బ మన్ యన్ఫుని హుబ్బిహి ఇందక అల్లాహుమ్మ మా రజఖ్తని మిమ్మా ఉహిబ్బు ఫజ్అలహు ఖువ్వతన్ల్లి ఫీహా తుహిబ్బు వమా జవైత అన్ని మిమ్మా ఉహిబ్బు ఫఅజ్అలహు ఫరాఘన్ ల్లి ఫీమా తుహిబ్బు.

ఓ అల్లాహ్! నీకు నీ ప్రేమను అనుగ్రహించుము. ఎవరి ప్రేమ నీ సన్నిధిలో నాకు ప్రయోజనంను చేకూర్చునో వారి ప్రేమను కూడ అనుగ్రహించుము. ఓ అల్లాహ్! నీవు అనుగ్రహించు నా మనస్సు మెచ్చిన వస్తువులను నీ ప్రేమను పొందుటకు అనుగునమైన శక్తిగా మార్చుము. అదే విధముగా నీవు నా నుండి దూరం చేయు నా ప్రియమైన వస్తువులకు బదులుగా నీకు ప్రియమైన వస్తువులను నాకు అనుగ్రహించుము. (తిర్మిజి కితాబుద్దావత్ బాబ్ మా జాఅ ఫి అఖ్ది తసబీఇ :3413)

మృత్యువుకు ముందు చివరి ఆకాంక్ష:

దీనిని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏకేశ్వరవాదంను స్థిరపర్చుటకు చేసిన చివరి ప్రయత్నంగా మరియు ఆకాంక్షగా కూడ చెప్పుకోవచ్చును. అందుకే హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ దుఆను పఠించారు. అల్లాహుమ్మ లా తజ్అల్ ఖబ్రీ వస్నన్ ఓ అల్లాహ్! నా సమాధిని విగ్రహారాధన స్థలంగా మార్చకుము. (మస్నద్ అహ్మద్).

నేడు అల్లాహ్ తాలా తన భక్తిపరుడి ఏకేశ్వత్వ పౌరుషానికి ఎంతటి ప్రాధాన్యతను ఇచ్చాడో చూడండి. ఏకేశ్వరవాదుల చక్రవర్తి శుభప్రదమైన సమాధిని అన్ని రకాల అన్యారాధనలు, విగ్రహారాధనల ఆచారాల నుండి కాపాడుతూ పవిత్రముగా ఉంచినాడో చూడండి.

అల్లాహ్ తాలా మనందరి మనస్సును దైవతేజస్సుతో తేజోవంతం చేయును గాకా! మన హృదయాలను కూడ అల్లాహ్ తాలా తన భయభక్తులతో నింపును గాకా! ఆమీన్.


**బదర్ వార పత్రికను స్వయముగా చదువండి, మీ మిత్రులతో కూడ చదించండి.**

సయ్యిద్నా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు 2004 సం॥ ప్రత్యేక సంచికను ప్రచురించు సమయంలో తమ సందేశమును పంపుచూ ఇలా తెల్పినారు:-

"బదర్ నిర్వాహకులు, పాఠకులు ఎల్లప్పుడు గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటనగా, ఈ బదర్ వార పత్రికను జమాఅత్ సభ్యుల ఆధ్యాత్మిక సంస్కరణ మరియు ప్రగతి కోసం జారి చేయబడినది. మన పూర్వీకులు క్లిష్టపరిస్థితులలో కూడ తమవంతు గా ప్రయత్నం చేస్తూ ఈ వార పత్రికను కొనసాగిస్తూ వచ్చారు. వారి స్వచ్ఛమైన సంకల్ప సిద్ధి, దుఆల వలనే నేడు ఈ పత్రిక మన వరకు చేరుకుంది. కావున అహ్మదీయులు అధిక సంఖ్యలో ఈ పత్రికను చదువుటకు ప్రయత్నించవలెను. దీని నుండి ప్రయోజనం పొందుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా భారతదేశ అహ్మదీయులందరికి ప్రత్యేకించి, ప్రపంచ అహ్మదీయులందరికి సాధరముగా ఈ పత్రికను చదువు భాగ్యము ప్రసాదిస్తూ, దీని శుభములను పొందుటకు అర్హులను చేయుగాకా! (ఆమీన్). "

హుజూర్ అన్వర్ గారి ఈ ఆదేశము మేరకు భారత దేశ అహ్మదీయ సభ్యులందరితో చేయు విన్నపం ఏమనగా, ప్రతి అహ్మదీయుడు ఈ వార పత్రికను తప్పక చదువుటకు ప్రయత్నించాలి. ఇందులో కేవలం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు హుజూర్ అన్వర్ జుమా ప్రసంగములు ప్రచురించబడుతాయి. అంతేగాకా ఈ వార పత్రిక హింది, బెంగాళి, తెలుగు, మలయాలం, తమిళం, కన్నడం, ఒరిస్సా వంటి భాషలలో కూడ ప్రచురించబడుతుంది. కావున ఈ పత్రికను మీరు స్వయముగా చదువుచు, మీ మిత్రులతో కూడ చదువించగలరని మా ప్రార్థన. ఇట్లు

Tel: +91-1872-224757 Mobile.: +91 9915379255 e-mail:managerbadrqnd@gmail.com **MANAGER**

# దేవుని ప్రత్యేక నామములు: పవిత్ర ఖుర్ఆన్, దైవ ప్రవక్త (స) ప్రవచనాలు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఉపదేశాల ఆధారముగా .

వ్యాసకర్త: మామూన్ రషీద్ తబ్రేజ్, మురబ్బి సిల్‌సిలా, తారీఖే అహ్మదియ్యత్ విభాగం, ఖాదియాన్.

అల్లాహ్ తాలాతన విశిష్ట లక్షణాలను గూర్చి స్వయముగా ఖుర్ఆన్ మజీద్‌లో ఈ విధముగా తెల్పినాడు: వలిల్లాహి అస్మాఉల్ హుస్నా ఫఅద్ఊహు బిహా వజరూ ల్లజీన యుల్‌హిదూన ఫి అస్మాఇహి సయుజ్‌జౌనా మా కాను యఅమలూన్ (ఆరాఫ్ : 181)

అల్లాహ్ నామములన్నియు అందమైనవే. కనుక అతనిని వీటి (నామముల)తో పిలుస్తు ఉండుము. అతని నామముల గురించి కపట మార్గమును అవలభించు వారిని వదిలి వేయుడు. వారు చేయుచుండిన దానికి వారికి తప్ప ప్రతి ఫలము ఇవ్వబడును.

అల్లాహ్ తాలా తన అందమైన నామముల విజ్ఞానాన్ని మానవునికి ఎందుకు తెల్పినాడనగా, మానవుడు స్వయముగా ఆ లక్షణాలను తనలో అలవర్చుకోవలెను. హదీస్‌లో ఈ విధముగా గలదు: అల్లాహ్ తాలాకు 99 విశిష్టనామములు గలవు. తమ జీవితంలో వీటిని దృష్టియందుంచుకోని వాటికి ప్రతీకగా ఉండుటకు ప్రయత్నించినచో వారు స్వర్గములో ప్రవేశించెదరు.

క్రింద ఆ పేర్లను సంక్షిప్తముగా తెల్పుచున్నాను.

(1) అర్రహ్మాన్: ఖుర్ఆన్ కరీంలోని మొదటి సూక్తి బిస్మిల్లా హిర్రహ్మానిర్రహీం లో ఆ ప్రస్తావన గలదు. రహ్మాన్ అనే నామము ఎంత గొప్ప నామమనగా, అల్లాహ్ తాలా ఏమి అడుగకుండానే మానవులకు అసంఖ్యాకముగా అనుగ్రహించాడు. అలా అనుగ్రహించ డానికి ఎలాంటి నిబంధన లేదు. ఉదా॥ నీళ్ళు, వెలుతురు, గాలి, మొ॥నవి. ఇవన్నియు మానవ ప్రయోజనాలకు సమానంగా సృష్టించబడ్డాయి. రహ్మాన్ నామమును అనుసరించి ప్రాణులకు ఎలాంటి బేధా భావాలు లేకుండా అల్లాహ్ తాలా అందరికి ప్రయోజనం చేకూర్చు తున్నాడు.

(2) అర్రహీం: మరల మొదటి సూక్తిలోనే రహీమియత్ ప్రస్తావన గలదు. దాని అర్థమేమనగా సత్కార్యములను వృదా చేయకుండా తన ప్రాణులను తన దయతో కూడిన శుభములను అనుగ్రహించు వాడు.

(3) అల్ మలికు: మలిక్ నామము దేవుని ఈ విశ్వంలో ఉన్న అన్నింటిపై, అణువణువుపై పూర్తి ఆధికారపు చెలాయించ బడుతుంది. అంతేగాకా అన్ని వస్తువుల సృష్టి మరియు వాటి జీవనంపై కూడ అతనికి సర్వాధికారం గలదు.

(4) అల్ ఖుద్దూసు: అన్ని లోపాలు, పొరపాట్ల నుండి పవిత్రుడు. దానిని మానవుడుకూడ గ్రహించును. లేదా ఆలోచించగలడు, లేదా ఊహించగలడు. లేదా ఇటువైపు ఆలోచనలు మళ్ళును. లేదా మనోశక్తి అర్థం చేసుకోగలడు.

(5) అస్సలాము: అన్ని రకాల నష్టాల నుండి సురక్షితముగా ఉండడం. సురక్షితంకు మూల చెలిమ మరియు శాంతిని చేకూర్చువాడు.

వాస్తవానికి ఇది పూర్ణనామము. దీన అర్థం సురక్షితం. కాని అందమైన నామములలో ఇది సాలిమ్ అర్థంను ఇస్తుందది. అనగా అన్ని రకాల లోపాలు, నష్టాల నుండి సురక్షితం.

(6) అల్ మోఅమిన్: తమ వాగ్ధానంలో సత్యవంతుడు. తన శిక్షల నుండి, అన్ని రకాల దు:ఖ్ఖముల నుండి, బాధల నుండి శాంతిని కల్పించువాడు. తన విశిష్టతలు, ఏకేశ్వరత్వంపై ఆధారాలను స్థిరపర్చువాడు. సత్యాలన్నింటిని స్వీకరించువాడు.

(7) అల్ ముహైమిన్: అందరి కర్మల రక్షకుడు, అవగాహన గలవాడు, సాక్షి.

(8) అల్ అజీజ్ : ఎదురులేని వాడు, అందరిపై ఆధిక్యత గలవాడు. అణువణువుపై అధికారం గలవాడు. గౌరవించదగిన వాడు. అతని ఆస్థానంలో అసాధ్యమనేది లేనివాడు. అతని శక్తిలో ఎలాంటి బలహీనత లేనివాడు.

(9) అల్ జబ్బార్: చక్కదిద్దువాడు. మానవ తప్పిదాలకు సంస్కరణ సామాగ్రిని ఏర్పాటు చేయువాడు. పూర్తి ప్రభావ శీలుడు.

వాస్తవానికి జబ్బార్ కఠినత్వాన్ని తెల్పునట్టి నామము. ఇది కఠినత్వం నుండి వెలువడింది. జబర్ అర్థమేమనగా, విరిగిన దానిని మరల జోడించునది. ఒకరి పరిస్థితులను చక్కదిద్దుట, ఒకరితో బలవంతముగా, ఒత్తిడితో ఏదేని పని చేయుంచుటకు సిద్ధము చేయుట.

(10) అల్ ముతకబ్బిర్: ప్రాణులందరి లోపాలు, ప్రాణుల విశిష్టతలన్నింటితో నిండి యుండుట. అన్ని రకాల చిన్న పెద్ద అన్యారాధనల నుండి అతని అస్థిత్వం పవిత్రముగా ఉన్నతముగా ఉండడం. పూర్తి వైభవం, మహాత్యంనకు అధికారి. గర్వించుటకు పూర్తి అర్హత గలవాడు.

(11) అల్ ఖాలిఖు: ప్రతి వస్తువు యొక్క సంపూర్ణ వివేకముతో పాటు దానిని అంచనా వేయుట. ఈ సృష్టిలో ఉన్నటు వంటటి ప్రతి వస్తువును సృష్టించువాడు.

(12) అల్ బారిఉ: ప్రతి వస్తువు నుండి ఉత్తమమైన సారంశమును వేరు చేయువాడు. మూలం లేకున్నను పదార్థములను సృష్టించువాడు. శున్యం నుండి జీవం సృష్టించు వాడు.

(13) అల్ ముసవ్విర్: ప్రాణులను వివిధ రూపాలలో సృష్టించు వాడు. ఆ ప్రాణులకు రూపు రేఖలను ఇచ్చువాడు.

ఖాలిఖ్, బారిఉ మరియు ముసవ్విర్ అనే పదాలకు ఉర్దులో తక్కువ భావర్థాలు ఉండడం వలన అర్థాలన్ని ఒకే విధముగా ఉన్నట్లు అనిపిస్తుంది. ఈ మూడు నామముల అర్థాలు సృష్టించుటను గూర్చియే వచ్చును. కాని వాస్తవానికి సృష్టికి మూడు దశలు ఉంటాయి. వాటిని ఈ నామములు వేరు వేరుగా బహిర్గతం చేస్తుంటాయి. ఉదా॥ ఖాలిఖ్ అనే పదంను రూపం కంటే ముందుగా దానిని అంచ వేసినప్పుడు ఉపయోగిస్తుంటారు. బారిఉ అనే నామమును రూపు రేఖలను సవరించి, మిక్కిలి అందముగా తీర్చుదిద్దుటకు ఉపయోగించడం జరుగుతుంది. ఇది జన్మ యొక్క రెండవ దశ. మరల ముసవ్విర్ తుది దశ ప్రక్రియ అనే అర్థంలో ఉపయోగించబడుతుంది. అనగా చిత్రాన్ని చిత్రీకరించి, రూపు రేఖలను సరిచేసి తుది మెళకువలు దిద్దు భావం కొరకు ఈ నామమును ఉపయోగిస్తుంటారు.

సంఖ్య 5 నుండి 12 వరకు గల దేవుని నామముల ప్రస్తావన పవిత్ర ఖుర్ఆన్‌లోని హషర్ అధ్యాయపు చివరి సూక్తిలో గలదు.

(14) అల్ ఘఫ్ఫార్: అధికముగా క్షమించువాడు, పాపములను కప్పిపుచ్చువాడు. దాచిపెట్టువాడు.

ఈ క్రమంలోనే ఖుర్ఆన్ షరీఫ్ ఇలా తెల్పినాడు: రబ్బుస్సమా వాతి వల్ అర్జి వమా బయినహుమల్ అజీజుల్ ఘఫ్ఫార్ (స్వాద్:67) అనగా ఆకాశములలో మరియు భూమండలంపై మరియు ఆ రెండింటి మధ్యలో ఉన్నవాటిని పోషించువాడు, వాటిని పూర్తి స్థాయికి చేర్చువాడు, సంరక్షకుడు. అతడు శక్తి మంతుడు, చాలా క్షమించువాడు.

(15) అల్‌ఖహ్హార్: పూర్తి ఆధిక్యత గలవాడు, అధికారి.

ఖహర్ యొక్క అర్థం అరబి భాషలో ఆధిక్యత మరియు శక్తి అని వస్తుంది. ఖాహిర్ యొక్క అర్థం ఆధిక్యత గలవాడు, శక్తివంతుడు అని వస్తుంది. అల్ ఖాహిర్ ఇది అల్లాహ్ తాలా యొక్క నామము. దీని అర్థమేమనగా అందరిపై పూర్తి ఆధిక్యతను గల పవిత్ర అస్థిత్వం గలవాడు. అల్‌ఖాహ్హార్ వాస్తవానికి అల్ ఖాహిర్ యొక్క ఘనతను తెల్పుతుంది. స్వయముగా ఖుర్ఆన్ కరీంయే అల్ ఖాహిర్ భావాన్ని ఈ విధముగా చెప్పడం జరిగింది.

యా సాహిబిహిస్సిజ్‌ని అ అర్‌బాబున్ ముతఫర్రిఖూన ఖైరున్ అమిల్లాహుల్ వాహిదుల్ ఖహ్హార్ (యూసూఫ్:40) అనగా జైలులో బంధించిన ఓ నా ఇద్దరు మిత్రులారా! వేరు వేరు ఆరాధకులు మంచివారా? లేకా ఏకేశ్వరుడై అందరి కంటే శక్తివంతుడు మరియు ఆధిక్యత గలవాడు ఉత్తముడా?.

(16) అల్ వహ్హాబ్: అనుగ్రహించేవాడు. ఇచ్చుటను, అనుగ్రహించుటను వహబ్ మరియు హిబా అంటారు. వహ్హాబ్ ఘనతను

సూచిస్తుంది. అనగా అధికముగా పంచిపెట్టువాడు, నిరంతరంగా ఇచ్చువాడు. ఖుర్ఆన్ కరీంలో వహ్హాబ్ నామమును గూర్చి ఈ విధముగా ప్రస్తావించడం జరిగింది.

రబ్బనా లా తుజిఘ్ ఖులూబనా బఅద ఇజ్ హదయితనా వహబ్లనా మన్లదున్క రహ్మతన్ ఇన్నక అంతల్ వహ్హాబ్ (ఆలే ఇమ్రాన్: 9) అనగా ఓ మా ప్రభువు! నీ ఉపదేశము మేము పొందిన తరువాత మా హృదయములు చంచలములు కాకుండుగాకా! మాకు నీ అనుగ్రహమును ప్రసాదించుము. నిశ్చయముగా నీవే వర ప్రదాతవు.

(17) అర్రజ్జాఖ్: ప్రాణులకు జీవాధారమును చేకూర్చువాడు.

ఈ నామము రాజిఖ్ యొక్క ఘనతను సూచిస్తుంది. అనగా అల్లాహ్ తాలా ప్రాణులందరికి అందుకు అనుగుణముగా, సరిపడనంత, జీవాధారమును చేకూర్చును. రిజఖ్ రెండు రకాలుగా ఉంటాయి. ఒకటి అనుభూతిని పొందునది, రెండవది జ్ఞాన పరమైనది. ఈ నామపు భావాన్ని పవిత్ర ఖుర్ఆన్ అనే చోట్ల ప్రస్తావించినది. కాని రజ్జాఖ్ మాత్రం ఒకే చోట ప్రస్తావించడం జరిగింది. ఇన్నల్లాహ హువ ర్రజ్జాఖ్ జూల్ ఖువ్వతిల్ మతీన్ (అజ్జారియాతు:59) అనగా: నిస్సందేహముగా అల్లాహ్ అధికముగా జీవాధారమును అందించువాడు, శక్తి వంతుడు, మరియు స్థిరమైన నామములు గలవాడు.

(18) అల్ ఫత్తాహ్: కష్టాలను దూరం చేయువాడు. దాసులపై ఆజుమాయిషి చేలాయించువాడు.

ఫతహ్ అనగా తెరవడం మరియు పాలించడం అనే అర్థాలను ఇస్తుంది. ఖుర్ఆన్ షరీఫ్ ఈ నామమును ఈ విధముగా ప్రస్తావించినది. సుమ్మ యఫ్తహు బయిననా బిల్ హఖ్ఖి వ హువల్ ఫత్తాహుల్ అలీమ్. (సబా:27) అనగా మరల (మన దేవుడు) సత్యం మిరయు వివేకముతో కూడిన తీర్పును వినిపించును, అతడు చాలా స్పష్టమైన తీర్పును ఇచ్చువాడు. పూర్తి జ్ఞానమును కల్గియున్నవాడు.

(19) అల్ అలీమ్: పూర్తి జ్ఞానము గలవాడు, నిరంతర అవగాహనను కల్గియున్నవాడు.

అలీమ్ ఆలిమ్ యొక్క విశిష్టతను తెల్పుచున్నది. అనగా అల్లాహ్ తాలా అంతర్గత, బహిర్గత అంశాల పట్ల పూర్తి అవగాహన గలవాడు. మనస్సులో ఉద్భవించని విషయాలను కూడ ఎరుగువాడు. దీని ప్రస్తావన కూడ పై సూక్తిలోనే పేర్కొనడం జరిగింది.

(20) అల్ ఖాబిజ్: ప్రజల జీవాధారమును అడ్డుకొనువాడు.

(21)అల్ బాసిత్: ప్రజల జీవాధారములను పెంచువాడు, సంవృద్ధిని కల్పించువాడు.

ఈ రెండు నామములు ఒకదానికి మరొకటి భిన్నముగా వచ్చునఱు. పట్టుకోవడం, వదిలివేయడం వంటి భావాలు కూడ వస్తుంటాయి. మానవుడు ఒక వస్తువును అల్లాహ్ తాలా కొరకు ఇచ్చినప్పుడు అల్లాహ్ తాలా దానిని పట్టుకొనును. ఆ తరువాత బసత్ నామము ప్రకారం దానిని వృద్ధి చేసి విశృత పరుస్తాడు. కావున ఈ రెండు నామములు ఖుర్ఆన్ మజీద్లో ఈ విధముగా ప్రస్తావించ బడ్డాయి. వల్లాహు యఖ్బిజు వ యబ్సుతూ వ ఇలైహి తుర్జవూన్ (బఖ్రాహ్: 246) అనగా అల్లాహ్ సంపదను తగ్గించును మరియు అధికము చేయును, మీరు అతనివైపే మరలిపోవుదురు.

(22) అల్ ఖాఫిజ్: అవిధేయులను నాశనం చేయువాడు, మృతి చెందిన తరువాత వారి స్థాయిని పెంచని వాడు.

(23) అర్రాఫిఉ: విధేయుల స్థాయిలను పెంచువాడు, మృతి చెందిన తరువాత కూడ వారి స్థాయిని పెంచువాడు.

ఈ రెండు విశిష్టతల అర్థమేమనగా, అల్లాహ్ తాలా ఈ ప్రపంచంలో తన విధేయులకు తన సామీప్యపు భాగ్యమును అనుగ్రహిస్తాడు. వారు మృతి చెందిన తరువాత కూడ వారి స్థాయిలను పెంచుతాడు. ఇందుకు భిన్నముగా తిరస్కరించువారి, హద్దులు మీరువారి స్థాయిలు పెంచబడవు. ఖుర్ఆన్లో హజ్రత్ ఈసా (అ) ను గూర్చి ఈ విధముగా పేర్కొనబడింది. యా ఈసా ఇన్ని ముతవఫ్ఫీక వ రాఫిఉక ఇలయ్య (ఆలే ఇమ్రాన్: 56) అనగా ఓ ఈసా! నిశ్చయముగా నేను నీకు మరణం నొసంగెదను, ఆపై నావైపు నిన్ను తీసుకుంటాను.

(24) అల్ ముఇజ్జు: గౌరవం కల్పించువాడు.

(25) అల్ ముజిల్లు: అవమానంను చేకూర్చువాడు.

అల్లాహ్ తాలా కోరుకున్న వారికి గౌరవాన్ని ప్రసాదించును. ప్రపంచంలో బలాన్ని చేకూర్చి, సమీపులలో ఉన్నత స్థాయిని కల్పించి, స్వర్గ సు:ఖాలను అందించి. అదే విధముగా అతడు కోరిన వారికి అవమానంను కల్గించును.

ఈ రెండు విశిష్టతలు పవిత్ర ఖుర్ఆన్లో ఈ విధముగా ప్రస్తావించ బడ్డాయి.

వతుఇజ్జు మన్ తషాఉ వతుజిల్లు మన్ తషాఉ (ఆలే ఇమ్రాన్: 27) నీవు కోరిన వారికి గౌరవాన్ని ప్రసాదిస్తావు, నీవు కోరిన వారికి అవమానంను కల్గిస్తావు.

(26) అస్సమీఉ: ఎక్కువగా ఆలకించేవాడు. అందరి విన్నపాలను ఆలకించువాడు, దుఆలను స్వీకరించువాడు.

ఖుర్ఆన్లో హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం గారిది ఒక దుఆ గలదు: రబ్బనా తఖబ్బల్ మిన్నా ఇన్నక అంత స్సమీఉల్ అలీమ్ (బఖ్రాహ్: 128) ఓ మా సంరక్షకుడా! మా నుండి స్వీకరించుము. నిశ్చయముగా నీవు ఎక్కువగా ఆలకించువాడవు, నిరంతర జ్ఞానాన్ని కల్గినవాడవు.

(27) అల్ బసీర్: అధికముగా తిలకించువాడు. దృష్టిగలవాడు, లోతుగా పరిశీలనదృష్టి గలవాడు.

ఈ నామము అనేక సార్లు పవిత్ర ఖుర్ఆన్లో దేవుని నామముల ప్రస్తావనలో ఉపయోగించబడింది. అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినాడు. వల్లాహు బసీరున్ బిల్ ఇబాద్ (ఆలే ఇమ్రాన్: 16). అల్లాహ్ తాలా తన దాసులను పరిశీలనదృష్టితో తిలకించువాడు.

(28) అల్ హకీమ్: ప్రాణుల పర్యవేక్షకుడు. సరైన తీర్మాణం చేయువాడు.

పవిత్ర ఖుర్ఆన్లోని అర్రాద్ అధ్యాయంలో ఈ విధముగా ప్రస్తావించ బడింది. వల్లాహు యహకుము లా ముఅఖ్ఖిబ లి హుక్మిహి. (అర్రాద్: 42) అనగా అల్లాహ్యే సరైన తీర్మానం చేయువాడు. అతడి తీర్పును దాటవేయువారు ఎవరు లేరు.

(29) అల్ అద్లు: న్యాయముగా వ్యవహరించువాడు. తీర్పులో దౌర్జన్యం చేయనివాడు.

(30) అల్ లతీఫ్: సున్నితత్వం, కరుణాతత్వం మరియు సూక్ష్మ దృష్టి గలవాడు.

(31) అల్ ఖబీర్: హెచ్చరిక, వివేకవంతుడు, జ్ఞాని, జాగ్రత్త గలవాడు. ఈ నామము ఖబర్ అనే పదం నుండి వెలువడింది. ఖుర్ఆన్ మజీద్లో ఈ విధముగా తెలుపడం జరిగింది. లా తుద్రికుహుల్ అబ్సారు వహువ యుద్రికుల్ అబ్సార వహువల్లతీఫుల్ ఖబీర్ (అనామ్: 104) అనగా కన్నులు అతనిని చేరుకోలేవు, కాని అతడు చూపులను ఆవహించును. అతడు అతి సూక్ష్మదృష్టి మరియు ఎల్లప్పుడు జాగ్రత్తగా ఉండేవాడు.

(32) అల్ హలీమ్: సున్నిత స్వభావం గలవాడు, దయాగుణం గలవాడు.

కోపాన్ని దిగమింగు కున్నవారిని, ప్రతీకారం తీర్చుకోవడంలో తొందర పడని వారిని , ప్రతీకారం తీర్చుకునే అవకాశం, బలం ఉన్నా కూడ క్షమించి, మన్నించి వదిలి వేయువారిని హలీమ్ అంటారు. అందుకే అల్లాహ్ తాలాను హలీమ్ అంటారు. ఎందుకనగా అతడు తన దాసులపై ప్రతికారం తీర్చుకోవడంలో తొందర పడడు.

(33) అల్ అజీమ్: గౌరవనీయుడు, గొప్పవాడు, వైభవోపేతుడు.

పవిత్ర ఖుర్ఆన్లో బఖ్రాహ్ అధ్యాయంలో అల్లాహ్ తాలా ఈ నామమును గూర్చి ఈ విధముగా తెలియజేస్తున్నాడు. వసిఅ కుర్సియ్యుహు స్సమావాతి వల్ అర్జ వలా యఉదుహు హిఫ్జుహుమూ వహువల్ అలియుల్ అజీమ్ (బఖ్రాహ్: 256). అతడి చక్రవర్తిత్వం భూమ్యాకాశంలలో విస్తరించి యున్నది. ఆ రెండింటి రక్షణ వలన అతడు అలసి పోడు, అతడు గొప్ప ఉన్నతుడు, చాలా వైభవోపేతుడు.

(34) అల్ ఘఫూర్: అధికముగా క్షమించేవాడు. కప్పిపుచ్చు వాడు, తప్పిదాలను మన్నించువాడు.

ఘఫ్ఫార్ మరియు ఘఫూర్ రెండు ప్రత్యేకతలను తెల్పు నామములే. కాని ఘఫ్ఫార్ ఎక్కువ ప్రత్యేకతను తెల్పుచున్నది. అనగా అతని క్షమాగుణం పరిపూర్ణమైనది, తారా స్థాయికి చేరినది.

(35) అష్షకూరు: గుణాగ్రహిత.

అల్ ఘఫూర్ మరియు అష్షకూరు ఈ రెండు నామములు ఒకేసారి ఉచ్చరించబడుతాయి. ఇలా ఫాతిర్ అధ్యాయంలో గలదు. వఖాలుల్ హందు లిల్లాహిల్లజి అజ్‌హబ అన్నల్ హాజన ఇన్న రబ్బనా లఘఫూరుర్ షకూర్ (ఫాతిర్: 35)

వారిట్లందురు: సకల సంకీర్తనలు అల్లాహ్ కొరకే, మా దు:ఖమును అతడు దూరము చేసెను. నిశ్చయముగా మా ప్రభువు గొప్ప వరప్రదాత, గుణాగ్రహిత.

(36) అల్ అలియ్యు : చాలా గొప్ప స్థాయి గలవాడు.

అల్లాహ్ తాలా అందరి కన్న ఉన్నత స్థాయి గలవాడు కావున అతనికి అలియ్యు అని నామకరణం గలదు.

(37) అల్ కబీరు: మహాత్ముడు, అన్ని మహాత్యములకు అర్హుడు, వైభవోపేతుడు.

అల్ అలియ్యు మరియు అల్ కబీర్ ఈ రెండు నామములు కూడ సాధారముగా ఒకేసారి ప్రస్తావించడం జరుగుతుంది. కొన్ని సార్లు అల్ అలియ్యు అల్ అజీజ్ అని కూడ వస్తుంటుంది, మరి కొన్ని సార్లు అల్ అలియ్యుల్ హకీమ్ అని కూడ వస్తుంటుంది. మొదటి ఉదా॥ ఖుర్‌ఆన్ మజీద్‌లోని సబా అధ్యాయంలో గలదు, అక్కడ ఇలా గలదు: ఖాలూల్ హఖ్ఖ వహువల్ అలియ్యుల్ కబీర్ (సబా: 24). వారు ఇలా అంటారు. " సత్యము (పలుకెను) అతడు చాలా గొప్ప వైభవోపేతుడు, గొప్పవాడు.

(38) అల్ హఫీజు: రక్షకుడు. అందరిని రక్షించేవాడు.

ఖుర్‌ఆన్ కరీంలో ఈ విధముగా గలదు: ఇన్న రబ్బి అలా కుల్లి షైఇన్ హఫీజ్. (హూద్:58) నిశ్చయముగా నా ప్రభువు ప్రతి దానిని కాపాడును.

(39) అల్ ముఖీతు: పర్యవేక్షకుడు. అన్నింటిపై ఆధిపత్యం గలవాడు.

అల్ ముఖీతూ అనే నామము ఖువ్వత్ నుండి సేకరించడం జరిగింది. ఖువ్వత్ అనే పదం "ఇచ్చును" అనే అర్థానికి కూడ వాడబడుతుంది. అప్పుడప్పుడు సరాసరి, సాక్ష్యం, పర్యవేక్షణ వంటి అర్థాల కోసం కూడ ఉపయోగిస్తుంటారు. ఖుర్‌ఆన్ మజీద్‌లోని అన్నిసా అధ్యాయంలో ఈ నామమును ఈ విధముగా వివరించడం జరిగింది. వ కానల్లాహు అలా కుల్లి షైయిన్ ముఖీతా (నిసా: 86). అల్లాహ్ ప్రతి దానిని అదుపునందుంచుకోగల సామర్థ్యము గలవాడు.

(40) అల్ హసీబ్: లెక్కలు చూసుకునేవాడు. సరి.

ఈ నామము రెండు విధాలుగా ఉపయోగపడుతుంది. ఒక అర్థం ఏమిటనగా ఏదేని వస్తువు సరిపడి పోవడం. ఉదా॥ హస్బిల్ షైఇన్. అనగా ఈ వస్తువు నాకు చాలు. కొందరు పండితులు లెక్కలు చూసుకోవడం అనే అర్థాన్ని కూడ తీసుకుంటున్నారు. నిసా అధ్యాయంలో ఈ విధముగా గలదు: ఇన్నల్లాహ్ కాన అలా కుల్లి షైఇన్ హసీబ (నిసా: 87) నిశ్చయముగా అల్లాహ్ ప్రతి దానిని పరిగణించును.

(41) అల్ జలీల్: గొప్పవాడు, మహోన్నతుడు, ప్రకృతి పరమైన సంకేతాలను బహిర్గ పర్చువాడు.

(42) అల్ కరీం: దయాగుణం గలవాడు.

కరీం అనగా శిక్షించే శక్తి ఉన్నా కూడ ఇతరులను క్షమించి వేయడం, ఏదేని వాగ్దానం చేసినచో దానిని పూర్తి చేయడం. ఒకవేళ ఇవ్వదలచినచో ఆశించిన దానికంటే ఎక్కువగా ఇవ్వడం. ఎవరైన అతని వద్దకు ఏదేని ఆశతో వెళ్ళినచో నిరాశ పర్చకుండా వారిని సాగనంపడం. ఈ నామము అప్పుడప్పుడు ముకర్రం మరియు జవాద్‌ల అర్థాలకు కూడ ఉపయోగిస్తుంటారు. పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ విధముగా గలదు: వమన్ కఫర ఫ ఇన్న రబ్బి ఘనియ్యున్ కరీం (న్నహల్: 41) అనగా కృతఘ్నత ప్రదర్శించువారి పట్ల నా ప్రభువు నిశ్చయముగా స్వయంభువు, దానకర్త.

(43) అర్రఖీబ్: పర్యవేక్షకుడు. పరిశీలించువాడు.

ఖుర్‌ఆన్ మజీద్‌లోని నిసా అధ్యాయంలో ఈ విధముగా పేర్కొనబడింది. ఇన్నల్లాహ్ కాన అలైకుం రఖీబ (నిసా: 2) నిశ్చయముగా అల్లాహ్ తాలా మీపై పర్యవేక్షకుడు.

(44) అల్ ముజీబ్: దుఆలను ఆమోదించువాడు, సమాధానం ఇచ్చువాడు.

దుఆలను స్వీకరించువాడిని, సమాధానంను ఇచ్చువాడిని ఇజాబత్ అని కూడ అంటారు. అనగా ఏ వ్యక్తి అయినా అల్లాహ్ తాలాను స్వచ్ఛమైన మనస్సుతో పిలిచినప్పుడు అతడు వారికి సమాధానం ఇచ్చును. అతని దుఆలను స్వీకరించును. ఆ దుఆలను ఏ విధముగా నైన స్వీకరించును. పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ విధముగా గలదు: ఇన్న రబ్బి ఖరీబున్ ముజీబ్ (హూద్: 62) నిశ్చయముగా మా ప్రభువు సమీపంలో ఉన్నాడు. మరియు దుఆలను స్వీకరించును.

(45) అల్ వాసిఉ: విశాలతను కల్గినవాడు. ఈ నామము సఅతున్ నుండి సేకరించడం జరిగింది. దీని అర్థం విస్తృతం, విస్తృత పరిచేవాడు, చుట్టుకోవడం వంటి అర్థాలు వస్తాయి. పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ నామము చాలా వివేక వంతుడు, క్షమాగుణ ప్రపూర్ణుడు, సర్వజ్ఞుడు అనుగ్రహ దృక్పథం గలవాడు కొరకు ఉచ్చరించబడుతుంది.

చాలా వివేకవంతుడును గూర్చి పవిత్ర ఖుర్‌ఆన్‌లో వకానల్లాహు వాసిఅన్ హకీమన్ (నిసా: 131) అని పేర్కొనబడింది.

క్షమాగుణ ప్రపూర్ణుడుని గూర్చి ఖుర్‌ఆన్ మజీద్‌లో ఈ విధముగా గలదు: ఇన్న రబ్బక వాసిఉల్ మఘ్‌ఫిరతి (నజ్మ్: 33)

సర్వజ్ఞుడిని గూర్చి ఖుర్‌ఆన్‌లో ఈ విధముగా గలదు: ఇన్నల్లాహ్ వాసిఉన్ అలీమ్ (బఖ్రాహ్: 116)

అనుగ్రహ దృక్పథం గలవాడును గూర్చి పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ విధముగా గలదు: ఫఖుల్ రబ్బుకుం జు రహమతిన్ వాసిఅతిన్ (అల్ అనామ్: 148)

(46) అల్ హకీమ్: వివేక వంతుడు, వస్తువుల వాస్తవికత తెలిసినవాడు.

ఈ నామము హిక్మత్‌తో కలసి ఉంటుంది. ఏదేని పని చాలా ఉత్తమ ప్రభావాన్ని చూపించినచో దానిని హిక్మత్ అంటారు. హకీం అనగా వస్తువుల వాస్తవికతను తెలిసినవాడు, ప్రాణుల మరియు సృష్టి యొక్క అతి సూక్ష్మంశాలను కూడ బాగుగా ఎరిగిన వాడు. కావున పవిత్ర ఖుర్‌ఆన్‌లో దేవదూతల ఈ వాఖ్యమును పొందుపర్చడం జరిగింది. ఖాలూ సుబ్‌హానక లా ఇల్‌మ లనా ఇల్లా మా అల్లంతనా ఇన్నక అంతల్ అలీముల్ హకీమ్ (బఖ్రాహ్: 33)

వారిట్లన్నారు: నీవు పవిత్రుడవు, నీవు తెలుపునదే మాకు తెలియును. నిశ్చయముగా నీవే సర్వజ్ఞుడవు, వివేక వంతుడవు.

(47) అల్ వదూద్: చాలా ప్రేమించేవాడు. సత్కార్య దాసులను మిత్రులను చేసుకొనువాడు.

అల్ వదూద్ ఫ ఊలున్ విధిపై వచ్చును. విదాద్ మరియు మువద్దత్ రెండు ఇంచుమించు ఒకే అర్థానిస్తాయి. ఖుర్‌ఆన్ మజీద్‌లో ఈ నామము బురూజ్ అధ్యాయంలో ఈ విధముగా వచ్చును. వహువల్ ఘఫూరుల్ వదూద్ (బురూజ్: 15) అనగా అయినను అతడు పరమ క్షమాగుణ ప్రపూర్ణుడు, చాలా ప్రేమించువాడు.

(48) అల్ మజీద్: అత్యంత వైభవము గలవాడు. మహోన్నతుడు, మంచివాడు.

మజీద్ అనగా మంచి వ్యక్తిత్వం కల్గి, అందమైన ఆచరణలు చేసి, మనస్ఫూర్తిగా దానం చేయువాడు. ఈ నామము అర్థము రీత్యా జమీల్, వహ్హాబ్, కరీంలను సరిపోలును. ఖుర్‌ఆన్ కరీంలో హజ్రత్ ఇబ్రాహీం (అ) అతిథుల వాఖ్యమును ఈ విధముగా క్రోడీకరించడం జరిగింది. ఖాలూ అతఅజబీన మిన్ అమరిల్లాహి రహ్‌మతుల్లాహి వబరకాతహు అలైకుం అహలల్ బైతి ఇన్నహు హమీదున్ మజీద్ (హూద్: 74).

వారిట్లన్నారు: నీవు అల్లాహ్ నిర్ణయముపై ఆశ్చర్య పడుదువా? ఓ గృహనివాసులారా! మీకు అల్లాహ్ అనుగ్రహము, అతని శుభములు కల్గుగాక!, నిశ్చయముగా అతడు ప్రశంసించదగినవాడు, అత్యంత వైభవము గలవాడు.

(49) అల్ బాఇసు: మరల జీవితంను ప్రసాదించువాడు. ఈ ప్రపంచంలో ఆధ్యాత్మికత మృతి చెందిన తరువాత జీవితపు ఆత్మను పూరించువాడు. సందేశహరులను పంపువాడు, నిద్రపోతున్న వారిని మేల్కొల్పువాడు.

పవిత్ర ఖుర్‌ఆన్‌లో అల్లాహ్‌తాలా ఈవిధముగా తెల్పుచున్నాడు. హువల్లజి బఅస ఫిల్ ఉమ్మియ్యాన రసూలన్(జుమా: 3)

నిరక్షరాస్యులలో వారిలో నుండే ఒక గొప్ప ప్రవక్తను నియ మించిన వాడే అతడే.

(50) అష్షహీద్: ఉపస్థితుడు. పర్యవేక్షకుడు. సాక్ష్యం, పరిరక్షకుడు.

ఈ నామము షహూద్ లేదా షహాదత్ తో కలసియుండును. షహూద్ అర్థం ఉపస్థితి, షహాదత్ అర్థం సాక్ష్యం. మొత్తానికి షహీద్ అల్లాహ్ తాలా యొక్క బహిర్గత లక్షణం. అతడు ప్రాణుల ప్రతి కదలికను కనిపెట్టుటు ఉండును. పవిత్ర ఖుర్ఆన్‌లో హజ్రత్ ఈసా (అ) ఒక వాఖ్యమును ఈ విధముగా పొందుపర్చబడింది. వ కున్తు అలైహిం షహీదన్ మా దుమ్తు ఫీహిం ఫలమ్మా తవఫ్ఫయితని కున్త అన్త అర్రఖీబ అలైహిం వ అన్త అలా కుల్లి షైఇన్ షహీదు (మాయేదాహ్: 118).

నేను వారిలో ఉన్నంత వరకు వారిని కనిపెట్టుకుంటూ యుంటుని, నీవు నాకు మరణంను ఇచ్చిన తరువాత వారిని నీవే కనిపెట్టుచుంటివి. నీవే ప్రతి దానికి సాక్షివి.

(51) అల్ హఖ్ఖు: నిజం, సత్యమూలచెలిమ, తమ అస్థిత్వం ద్వారా నిరూపించబడిన వ్యక్తిత్వం. దానికి అంతం లేదు, దానిలో ఎలాంటి పరివర్తనం ఉండదు. అన్ని విశిష్టతలకు శాశ్వత అర్హుడు. పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ నామమును ఈ విధముగా పేర్కొనడం జరిగింది:

సుమ్మ రుద్దూ ఇలల్లాహి మౌలాహుముల్ హఖ్ఖి (అల్ అనామ్: 63). అనగా తరువాత వారు వారి నిజమైన ప్రభువుఅల్లాహ్ వైపు తిరిగి పంపబడుదురు.

(52) అల్ వకీల్: సంరక్షకుడు. పొదుపు చేయువాడు.

ఒకరికి మన పనులన్నింటిని అప్పగించిన తరువాత పూర్తి ఆ పనులకు తగిన అధికారాలన్నియు ఉన్న వ్యక్తిని వకీల్ అంటారు. దేవుడు కూడ తన దయాదాక్షణ్యాలతో తన వినమ్రులైన దాసుల బాధ్యతల పూర్తి హక్కులను తన చేతులో ఉంచుకుంటాడు కావున అందుకే దేవుడిని వకీల్ అని ఎంతో మంచి సంరక్షకుడని అంటారు. కావున ఈ నామము పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధముగా గలదు: వఖాలూ హస్‌బునాల్లహు వ నిఅమల్ వకీల్ (ఆలే ఇమ్రాన్: 174) అనగా వారిట్లన్నారు: " మాకు అల్లాహ్ చాలును. అతడు ఎంతో మంచి సంరక్షకుడు."

(53) అల్ ఖవియ్యు: శక్తి వంతుడు, బలవంతుడు, సమానుడు.

ఈ నామమును గూర్చి పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధముగా తెలుపడం జరిగింది: అల్లాహు లతీఫున్ బి ఇబాదిహి యర్‌జుఖు మన్ యషాఉ వహువల్ ఖవియ్యుల్ అజీజ్ (అష్షోరా: 20).

అల్లాహ్ తన దాసులతో సున్నితముగా వ్యవహరించును, అతడు తాను కోరిన వానికి అహారమును ప్రసాదించును. అతడే బలవంతుడు , శక్తి మంతుడు.

(54) అల్ మతీన్: అనన్య గుణవంతుడు. శక్తి వంతుడు. స

ఈ నామమును గూర్చి పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధముగా గలదు: ఇన్నల్లాహా హువర్రజ్జాఖు జుల్ ఖువ్వతిల్ మతీన్ (అజ్జారియాత్:59)

నిశ్చయముగా విస్తృత ఆహారమిచ్చువాడే అల్లాహ్. శక్తి మంతుడు, అనన్య గుణవంతుడు.

(55) అల్ వలియ్యు: ప్రేమికుడు, సాహాయకుడు, మంచి చెడులు చూసువాడు, సామీప్యం.

అల్లాహ్ తాలా నిష్టాపరులకు, సన్మార్గులకు సహాయకుడు. వారికి సహాయంను అందిస్తాడు. ముతవల్లిని కూడ వలి అంటారు. అల్లాహ్‌తాలా సత్పుర్షుల సంరక్షకుడు, పర్యవేక్షకుడు. అనగా అల్లాహ్ తాలా సత్పుర్షులకు సమీపంలో ఉంటాడు.

(56) అల్ హమీద్: అన్ని రకాల సంకీర్తనలకు అర్హుడు.

హమీద్ నామము పవిత్ర ఖుర్ఆన్‌లో అనేక చోట్ల ప్రస్తావించబడింది. అష్షోఅరా అధ్యాయంలో వలియ్యు మరియు హమీద్ రెండు నామములు ఒకేసారి ప్రస్తావించబడ్డాయి. వయన్‌షురు రహ్మతహు వహువల్ వలియ్యుల్ హమీద్ (అష్షోఅరా: 29) అనగా అనగా (దేవుడు) తన అనుగ్రహమును విస్తరింపజేయును. అతడే సంరక్షకుడు, సంకీర్తనలకర్హుడు.

(57) అల్ ముహ్సి: ప్రతి వస్తువును తన పరిదిలోకి తీసుకోవడం, గణన చేయడం.

అల్లాహ్ తాలాకు ప్రతి వస్తువు యొక్క వాస్తవికత, నిజస్వరూపం తెలియును. ఈ ప్రపంచంలోని అణువణువును గూర్చి అతనికి తెలియును. అందుకే అల్లాహ్ తాలాకు ముహ్సి అనే నామం గలదు: కావున పవిత్ర ఖుర్ఆన్‌లో వ అహాత బిమా లదయిహిం వ అహ్సా కుల్ల షైయిన్ అదద (అల్ జిన్ను: 29) అనగా వారి వద్ద నున్నదానిని అతడు పర్యవేక్షించుచుండును. అతడు ప్రతీ దానిని సంఖ్యా పరముగా గణన చేసియున్నాడు.

(58) అల్ ముబ్దిఉ: మొదటి సారి పుట్టించువాడు, ప్రారంభం చేయువాడు.

(59) అల్ ముఇయీద్: రెండవ సారి పుట్టించువాడు, మరల ప్రారంభించేవాడు.

పై రెండు నామములు ఖుర్ఆన్ మజీద్‌లోని బురూజ్ అధ్యాయంలో కలసి ఉండడం గలదు. ఇన్నహు హువ యుబ్‌దిఉ వ యుఇయీద్ (బురూజ్: 14) అనగా నిశ్చయముగా అతడు (దేవుడు) ప్రారంభించును, తరువాత కాలంలో మరల పున: ప్రారంభించును.

(60) అల్ ముహీ: ప్రాణులకు జీవితాన్ని ప్రసాదించువాడు.

రోమ్ అధ్యాయంలో ఈ విధముగా గలదు: ఇన్న జాలిక ల ముహీల్ మౌతా వ హువ అలా కుల్లి షఅయిన్ ఖదీర్ (రోమ్: 51) అనగా నిశ్చయముగా శవములకు ప్రాణం పోయువాడు అతడే, అతడు కోరు ప్రతి దానిపై శాశ్వత అధికారము గలవాడు.

(61) అల్ ముమీతు: మరణం నిచ్చువాడు, చంపువాడు.

పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ నామము ఈ విధముగా ప్రస్తావించ బడింది. వల్లాహు యుహి వ యుమీతు (ఆలే ఇమ్రాన్: 157) అనగా అల్లాహ్ తాలాయే జీవం పోస్తాడు, అల్లాహ్ తాలాయే మరణంనిస్తాడు.

(62) అల్ హయ్యు: స్వయంగా సజీవంగా ఉంటూ ఇతరులకు జీవితాన్ని ప్రసాదించుటకు కారకుడగును. ఎల్లప్పుడు జీవించి యుండువాడు.

(63) అల్ ఖయ్యూమ్: తన అస్థిత్వంతో స్థిరముగా ఉండేవాడు. స్వయముగా స్థిరముగా ఉంటూ ఇతరులకు కూడ నిజమైన స్థిరత్వమును కల్పించును.

ఖయ్యూమ్ ఖయ్యమ యొక్క పరివర్తన నామము. ఏదేని విషయంలో స్థిరంగా ఉండడం, అటు ఇటు కదలక పోవడంను ఖయ్యమ అంటారు.

ఆలే ఇమ్రాన్ అధ్యాయంలో (ఆయతుల్ కుర్సీ) ప్రారంభంలో పైన పేర్కొనబడిన రెండు పేర్ల ప్రస్తావన గలదు. కావున అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. అల్లాహు లా ఇలాహా ఇల్లాహువల్ హయ్యుల్ ఖయ్యూమ్ (ఆలే ఇమ్రాన్: 3) అల్లాహ్! అతడు కాకుండా మరో ఆరాధ్య దైవం లేదు. ఎల్లప్పుడు సజీవంగా ఉండేవాడు, స్థిర అస్థిత్వం గలవాడు.

(64) అల్ వాజిద్: స్వయంభువు. ఎలాంటి సమస్యలేని అస్థిత్వం. లక్ష్యములో విజయం సాధించువాడు, పొందువాడు.

(65) అల్ మాజిద్: మహాత్ముడు.

(66) అల్ వాహిద్: ఒంటరి, ఏకాంతుడు, ఒక్కడు.

వాహిద్ అనగా భాగములు లేనివాడు, శాఖలు లేనివాడు. ఖుర్ఆన్ మజీద్‌లో ఈ విధముగా గలదు: వ్వమా మిన్ ఇలాహిన్ ఇల్లల్లాహుల్ వాహిదుల్ ఖహ్హార్ (స్వాద్: 66) నీవిట్లనుము: నేను కేవలం భయపెట్టువాడను

### ప్రత్యేక ప్రార్థనల విజ్ఞాపణ

అసత్య కేసులలో చిక్కింపబడి సంవత్సరముల కొలది ఖైదీలుగా ఉన్న జమాఅత్ సభ్యులందరిని అల్లాహ్ తాలా త్వరగా విడిపించు గాకా ! (ఆమీన్)

జమాఅత్ సభ్యులందరు ఇందు కొరకు ప్రత్యేక దుఆలు చేయగలరు,

***"అల్లాహుమ్మ ఇన్నా నజ్అలుక ఫీ నుహూరిహిం వనవూజుబిక మిన్ షురూరిహిం"***

| **ఇమామ్ వాఖ్యము.** | **క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందు కనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించ బడలేదు.** |
|---|---|

**SUFI AHMAD, Penugonda,**
**Dist: West Godawari (Andhra Pradesh)**

మాత్రమే. అల్లాహ్ కాకుండా మరే ఆరాధ్యుడు లేడు. అతడు ఒంటరివాడు, శక్తి మంతుడు.

(67) అల్ అహదు: ఒక్కడు, అతడి వలే మరొకరు లేరు.

ఇఖ్లాస్ అధ్యాయంలో అల్లాహ్ తాలా తన గురించి ఇలా తెల్పినాడు: ఖుల్ హువ అల్లాహు అహద్ (ఇఖ్లాస్: 2) నీవిట్లనుము: అల్లాహ్ ఒక్కడే. ఇక్కడ స్పష్టము చేయవలసిన మరో విషయమేమనగా, అహద్ మరియు వాహిద్‌లో తేడా ఉన్నది. మన భాషలో ఒకటి మరియు ఒక్కడులో ఉన్నటు వంటి తేడా ఉన్నది.

(68) అస్సమద్: ఏ అవసరం లేనివాడు. స్వయంభువు. అన్ని ఉన్నవాడు. మానవ లక్ష్యయానికి మూలం.

సమద్ యొక్క అసలైన అర్థం ఖసద్. మానవుడు తన అన్ని ఆకాంక్షలలో, లక్ష్యయాలలో అల్లాహ్ తాలా కొరకు ఎదురు చూస్తుంటాడు. కావున అల్లాహ్ తాలా ఈ రకంగా తన పేరును సమద్ అని ప్రకటించుకున్నాడు. ఖుర్‌ఆన్ కరీంలోని ఇఖ్లాస్ అధ్యాయంలో ఈ నామమును గుర్చి ఈ విధముగా గలదు: అల్లాహు స్సమద్: (ఇఖ్లాస్:3) అనగా అల్లాహ్ స్వయంభువు.

(69) అల్ ఖాదిరు: అధికారం గలవాడు.

ఖుర్‌ఆన్ కరీంలోని అన్‌ఆమ్ అధ్యాయంలో ఈ నామమును ఈ విధముగా పేర్కొనడం జరిగింది. ఖుల్ హువల్ ఖాదిరు అలా అన్ యబ్‌అస అలైకుం అజాబన్ మిన్ ఫౌఖికుం అవ్ మిన్ తహతి అర్‌జులికుం (అన్‌ఆమ్: 66). నీవిట్లనుము: మీకు మీ పైనుండి గాని, మీ పాదాల క్రింది నుండి గాని, శిక్షను పంపవచ్చును. లేదా మిమ్ములను అనుమానంలో పడవేసి వర్గములుగా విభజించవచ్చును. మీలో కొందరికి కొన్ని రకాల శిక్షలను రుచిచూపించుటకు కూడ అతడు అధికారమును కల్గియున్నాడు.

(70) అల్ ముఖ్తదిరు: సర్వాధికారములు గలవాడు. సర్వంను శాసించువాడు.

ముఖ్తదిరు మరియు ఖాదిరు అర్థాలు ఒకే విధముగా పోలి యుండును. కాని ముఖ్తదిరులో వైభవం బహిర్గతమవుతుంది. కావున ఖుర్‌ఆన్ మజీద్‌లో ఈ విధముగా పేర్కొనబడింది.

ఇన్నల్ ముత్తఖీన ఫి జన్నాతిన్ వ నహరిన్

ఫి ముఖ్అది సిద్‌ఖిన్ ఇంద మలీకిన్ ముఖ్తదిరిన్

(అల్ ఖమర్: 55-56) అనగా నిశ్చయముగా నిష్ఠాపరులు స్వర్గములో ఉన్నత స్థితిలో ఉంటారు. సత్యపు సింహాసనం పై ఒక సర్వాధికారములు గలరాజు సన్నిధిలో.

(71) అల్ ముఖద్దిము: ముందుకు వెళ్ళువాడు, (తన మిత్రులను గౌరవ ప్రదమైన మార్గంలో నడుపించువాడు).

(72) అల్ ముఅఖ్ఖిర్: వెనుకకు జరుపువాడు.

(శత్రువులను తన ప్రతాపంతో వెనుకకు జరుపువాడు)

(73) అల్ అవ్వలు: ముందువాడు.

దేవుని కొరకు వస్తుంది. హువల్ అవ్వల్ లైస ఖబ్‌లిహి షైయిఉన్ అనగా అందరి కంటే ముందు వాడు. అతని కంటే ముందు ఎవ్వరు లేరు. ప్రాణులలో గాని మరే విషయంలోగాని అల్లాహ్ తాలా కంటే ముందు ఏమియును లేదు.

(74) అల్ ఆఖిరు: చివరివాడు.

దేవుడి కొరకు మరల ఇలా వస్తుంది. హువల్ ఆఖిరు లైస బఅదహు షైయిఉన్ అనగా ప్రతిది అంతరించి పోవలసిందే, అంతరించి పోయినా కూడ అతని పవిత్ర అస్థిత్వం మిగిలి యుండును.

(75) అజ్జాహిరు: బహిర్గతం, కనిపించునది.

దేవుని కొరకు ఈ విధముగా కూడ వస్తుంది. హువజ్జాహిరు లైస ఫౌఖహు షైయిఉన్ అనగా ప్రతి ఒక్కదానిపై అతని ఆధిపత్యం కనిపిస్తుంది. కావున అతడే ఉన్నాడు. అతనిపై మరెలాంటి వస్తువు కనిపించడం లేదు.

(76) అల్ బాతిన్: అంతర్గతం, దాచి పెట్టిన, గోప్యం.

దేవుని కొరకు ఈ పదాలు కూడ ఉచ్చరించబడ్డాయి. హువల్ బాతిను లైస దూనహు షయిఉన్ అనగా అతడు దాచిపెట్టబడిన రహస్యం, అతడు తప్ప మరెవరు కూడ ఇలాంటి రహస్యములను కల్గిలేడు. ఈ నాలుగు నామములు హదీద్ అధ్యాయంలో మనకు లభించును.

హువల్ అవ్వలు వల్ ఆఖిరు వ జ్జాహిరు వల్ బాతిను వహువ బికుల్లి షైయిన్ అలీమ్ (హదీద్: 4) అనగా అతడే మొదలు, అతడే అంతం, ప్రత్యక్షమతడే, పరోక్షమతడే. అతడు ప్రతి దానిని సదా కొరకు ఎరుగును.

(77) అల్ వాలి: అన్ని వ్యవహారములను చక్కదిద్దువాడు అందరి యజమాని. ఖుర్‌ఆన్ మజీద్‌లో ఈ నామము ఈ విధముగా ప్రస్తావించబడింది. వ ఇరాదల్లాహు బిఖౌమిన్ సూఅన్ ఫలా మరద్దలహు వమా లహుం మిన్ దూనిహి మిన్ వ్వాలిన్: (అ్రాద్: 12) అనగా: ఒక జాతి దురాంతమును అల్లాహ్ నిర్ణయించినచో ఏ రూపంలో కూడ దానిని తప్పించుటసాధ్యము కాదు. అతడు తప్ప ఎవడు వారికి సహాయపడు వాడు లేడు.

(78) అల్ ముత ఆలి: ఉన్నతమైన స్థానం, ప్రతిష్ట గలవాడు.

పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ నామము ఈ విధముగా ప్రస్తావించ బడింది. ఆలిముల్ ఘైయిబి వ షహాదతిల్‌కబీరుల్ ముతఆలి (అ్రాద్: 10) అతడు ప్రత్యక్ష పరోక్షములను ఎరుగువాడు. చాలా గొప్ప ఉన్నతమైన స్థానం గలవాడు.

(79) అల్ బర్రు: తన సున్నిత స్వభావ దాసులతో మంచిగా వ్యవహరించడం. మంచివారిని గౌరవించడం.

ఈ నామమును అత్తూరు అధ్యాయంలో ఈ రహీం నామముతో కలపి ఈ విధముగా ప్రస్తావించడం జరిగింది. ఇన్నా కున్నా మిన్ ఖబ్‌లు నద్ఊహు ఇన్నహు హువల్ బర్రు ర్రహీమ్ (అత్తూర్: 29)

నిశ్చయముగా మేము ముందు కూడ అతనినే పిలుచువారము. నిస్సందేహముగా అతడే చాలా మంచిగా వ్యవహరించువాడు.

(80) అత్తవ్వాబ్: దాసుల పాపాల ప్రాయశ్చిత్తంను స్వీకరించు వాడు. దయాగుణంతో వారిని క్షమించువాడు.

అత్తవ్వాబ్ విశిష్టతను తెల్పుపదం. వాస్తవానికి అది తౌబహ్ పదం నుండి వచ్చింది. తౌబహ్ యొక్క అసలు అర్థం ఏమనగా, మరల సంప్రదించుట. ఏదేని చెడు నుండి ప్రాయశ్చిత్తం చేసుకోవడం అనగా ఆ చెడును పూర్తిగా వదిలి అందుకు భిన్నముగా మంచిని ఎంచుకోవడం. ఈ నామము పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ విధముగా గలదు:

ఇల్లల్లజీన తాబూ వ అస్‌లహూ వ బయ్యనూ ఫ ఉలాయిక అతూబు అలైహిం వ అనా త్తవ్వాబు ర్రహీమ్ (బఖ్రహ్: 161). అనగా పాశ్చత్తప్తులై తప్పును దిద్దకొని (అల్లాహ్ సంకేతములను)సృష్టీకరించిన వారినే నేను క్షమింతును. నేను బహు వర ప్రదాతను, కారుణ్యమూర్తిని.

(81) అవిధేయులతో ప్రతికారం తీర్చుకొనువాడు, అవిధేయులను శిక్షించువాడు.

పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ నామము ఈ విధముగా పేర్కొనబడింది. వమన్ అజ్‌లము మిమ్మన్ జుక్కిర బిఆయాతి రబ్బిహి సుమ్మ అఅరజ అన్‌హా ఇన్నా మినల్ ముజ్‌రిమీన మున్‌తఖిమూన్ (సజ్దాహ్: 23) అనగా, తమ ప్రభువు సూక్తుల ద్వారా మంచిగా ఉపదేశించబడినను వాటితో వెను తిరుగు వాని కంటేఎక్కువ అన్యాయుడు ఎవడుండ గలడు?. నిశ్చయముగా మేము అపరాధులతో ప్రతీకారము తీసుకోను న్నాము.

(82) అల్ అఫువ్వు: క్షమాగుణ ప్రపూర్ణుడు, పాపములను తుడ్చి వేయువాడు, పాపాములను చూసి చూడనట్లుగా వదిలివేయు వాడు.

అఫూ అనే పదం ఎల్లప్పుడు ఘఫర్ అనే పదానికన్న ఎక్కువ స్థాయిని కల్గి ఉంటుంది. ఎందుకనగా ఘఫర్ అనగా కేవలం పాపాలను కప్పిపుచ్చడం మరియు దాచడం అనే అర్థాలు మాత్రమే వస్తుంటాయి. కాని అఫూలో మాత్రం పాపాలను తుడిచివేయబడుతాయి. కావున ఈ నామము పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ విధముగా పేర్కొనబడింది. వ కాన ల్లాహు అఫువ్వన్ ఘఫూర (నిసా: 100). అనగా అల్లాహ్ క్షమాగుణ ప్రపూర్ణుడు, సర్వవర ప్రదాత.

(83) అర్రఊఫు : సున్నితముగా వ్యవహరించువాడు, చాలా ఆప్యాయతను కురిపించువాడు.

అర్రఊఫు రఅఫతు నుండి వచ్చినది. దీని అర్థం ఎక్కువగా ఆప్యాయతను చూపడం. ఈ కారణం చేతనే పవిత్ర ఖుర్‌ఆన్‌లో అనేక చోట్ల ఈ నామము అర్రహీం అనే నామముతో కలిసి ప్రస్తావించబడింది. వలౌలా ఫజ్‌లుల్లాహి అలైకుం వ రహ్మతుహు వ అన్నల్లాహా రవూఫున్ రహీం (అన్నూర్: 21) అనగా అల్లాహ్ దయానుగ్రహం, అతని కనికరమే మీపై లేనిచో (మీలో అశ్లీలత వ్యాపించి యుండేది) నిశ్చయముగా అల్లాహ్ అపార దయామయుడు, పరమ కారుణ్యమూర్తి.

(84) మాలికుల్ ముల్‌కి: సామ్రాజ్యానికి అధికారి, దేశాలకు

రారాజు, చక్రవర్తులకు చక్రవర్తి.

ఖుర్ఆన్ కరీంలో ఈ నామము ఈ విధముగా పేర్కొనబడింది. ఖులిల్లాహుమ్మ మాలికల్ ముల్కి తుఉతిల్ ముల్క మన్ తషాఉ వ తన్‌జిఉల్ ముల్క మిమ్మన్ తషాఉ (ఆలే ఇమ్రాన్: 27).

అనగా : నీవిట్లనుము: ఓ నా అల్లాహ్! సార్వభౌమా! ఆధినాధ! నీకు ప్రీతి పాత్రుడైన వానికి నీవు సార్వభౌమత్వమును ప్రసాదింతువు. కోరిన వారి నుండి సార్వభౌమత్వమును లాక్కొందువు.

(85) జుల్ జలాలి వల్ ఇక్రామ్: శక్తి మంతుడు, సంపూర్ణ వర ప్రదాత.

ఈ నామమును గూర్చి అర్రహ్మాన్ అధ్యాయంలో ఈ విధముగా గలదు: తబారకస్‌ము రబ్బిక జిల్ జలాలి వల్ ఇక్రామ్ (అర్రహ్మాన్ :79) అనగా నీ ప్రభువు నామమే శుభములు గలవని, అతడు శక్తి మంతుడు, సంపూర్ణ వర ప్రదాత అని ఋజువైనది.

(86) అల్ ముఖ్‌సితు: న్యాయం చేయువాడు, ధర్మబద్ధుడు, నిజాయితి పరుడు.

దౌర్జన్యం, దాడుల నుండి కాపాడబడుటకు కూడ ముఖ్‌సిత్ అర్థం వస్తుంది. ఖుర్ఆన్ కరీంలో ఇమ్రాన్ అధ్యాయంలో ఈ నామము ఈ విధముగా ప్రస్తావించబడింది. షహిదల్లాహు అన్నహు లా ఇలాహా ఇల్లా హువ వల్ మలాఇకతు వ ఉలుల్ ఇల్మి ఖాయిమన్ బిల్‌ఖిస్తి లా ఇలాహా ఇల్లా హువల్ అజీజుల్ హకీమ్ (ఆలే ఇమ్రాన్ :19) అనగా అల్లాహ్ తప్ప మరే ఆరాధ్య దైవము లేదనుటకు అతడే సాక్షి, దేవ దూతలు, జ్ఞానధనులు కూడ అల్లాహ్ తప్ప మరే ఆరాధ్య లేదని సాక్ష్యము నిత్తురు. న్యాయ పరిరక్షకుడు, శక్తి మంతుడు. వివేక వంతుడు తప్ప మరెవడును కాదు.

(87) అల్ జామిఉ: ప్రాణులన్నింటిని ఏకం చేయువాడు. అన్ని మహాద్భుతల మూలం, ప్రోగు చేయువాడు.

ఈ నామము ఆలే ఇమ్రాన్ అధ్యాయంలో ఈ విధముగా ప్రస్తావించబడింది: రబ్బనా ఇన్నక జామిఉన్నాసి లి యౌమిన్ ల్లా రైయిబ ఫీహి (నిసా: 10) అనగా : ఓ మా ప్రభువు! నిశ్చయముగా నీవు మానవులను ధర్మ నిర్ణయ దినమున సమావేశ పరుతువు. ఇందులో సందేహము లేదు.

(88) అల్ ఘనియ్యు: అన్ని రకాల అవసరాలు తీర్చుకునే వాడు, ఎవరి అవసరం లేనివాడు,

ఘని ఘినా నుండి వచ్చింది. ఘినా అనగా ఎవరి అవసరం లేనివాడు, అనగా అల్లాహ్ తాలాకు ఎవరి అవసరం లేదు. ధనవంతులకు కూడ ఘినా అనే పదాన్ని వాడుతుంటారు. ఇది కూడ ఇతరుల సహాయంను ఆశించని వాడు. ఈ నామమును గూర్చి హజ్ అధ్యాయంలో ఈ విధహుగా గలదు: ల్లహు మాఫి స్సమావాతి వమా ఫిల్ అర్‌జి వ ఇన్నల్లాహ లహువల్ ఘనియ్యుల్ హమీద్ (హజ&: 65) అనగా ఆకాశంలలో, భూమిలో ఉన్నదంతయు అతనిదే, నిశ్చయముగా అల్లాహ్‌యే స్వయం సమృద్ధుడు, ప్రశంసలకు అర్హుడు.

(89) అల్ ముఘ్ని: ధనవంతున్ని చేయువాడు, ఇతరులను సహాయం ఆశించకుండా చేయువాడు, స్వయం ప్రతిపత్తిని కల్పించువాడు.

అన్నూర్ అధ్యాయంలో వివాహ సామర్థ్యం లేనివారి కొరకు ఈ విధముగా ప్రస్తావించబడింది: వల్ యస్తఅఫిఫిల్లజీనా లా యజి దూన నికాహన్ హత్తా యుఘ్‌నియహిముల్లాహు మిన్ ఫజ్‌లిహి (అన్నూర్:34) అనగా : వివాహామునకు స్థోమత లేనివారు అల్లాహ్ వారిని తమ అనుగ్రహముతో అర్హులను చేయునంత వరకు తమను తాము కాపాడుకోవలెను.

(90) అల్ మానిఉ: అడ్డుకునేవాడు, తన దాసుల బాధలను దూరం చేయువాడు.

(91) అజ్జారు: చెడు పనులకు చెడు ఫలితములిచ్చువాడు, నష్టంను చేకూర్చువాడు.

(92) అన్నాఫిఉ: ప్రయోజనం, శ్రేయస్సును చేకూర్చువాడు.

(93) అన్నూర్: తేజస్సుకు మూలం, వెలుగునిచ్చువాడు. తేజోమయుడు, తేజస్సుతో ప్రకాశించువాడు.

అన్నూర్ అధ్యాయంలో ఎంతో మృదువుగా ఈ నామమును గూర్చి ప్రస్తావించడం జరిగింది. అల్లాహు నూరు స్సమావాతి వల్ అర్‌జి (అన్నూర్: 36) అల్లాహు భూమ్యాకాశములకు జ్యోతిర్మయుడు.

(94) అల్ హాది: మార్గదర్శకం చూపువాడు. దిశా నిర్దేశం చేయువాడు, విజయ మార్గమును సూచించువాడు.

పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ నామమును ఈ విధముగా ప్రస్తావి ంచడం జరిగింది. వల్లాహు యహ్‌దీ మన్‌య్యషాఉ ఇలా సిరాతిన్ ముస్తఖీమ్ (అన్నూర్: 47) అనగా: అల్లాహ్ కోరిన వానికి సత్పథము వైపు మ్గాదర్శనము చూపును.

(95) అల్ బదీఉ: అధునాత అన్వేషణలు చేయువాడు, సృష్టిని ప్రారంభించువాడు.

ఆ నామము బఖ్రహ్ అధ్యాయంలో అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు: బదీఉ స్సమావాతి వల్ అర్‌జి, వ ఇజా ఖజా అమ్‌రన్ ఫ ఇన్నమా యఖూలు లహు కున్ ఫయకూన్ (బఖ్రహ్: 118) అనగా ఆకాశములను, భూమిని సృష్టించిన వాడతడు. ఏదేని అంశమును అతడు సృష్టించ దలచినప్పుడు పుట్టుము అని మాత్రమే అనును . అది పుట్టును. పుట్టితీరును.

(96) అల్ బాఖీ: జీవితాన్ని ప్రసాదించువాడు, జీవంతో ఉండేవాడు, ఏనాడు అంతరించి పోనివాడు.

అర్రహ్మాన్ అధ్యాయంలో ఈ విధముగా గలదు: వ యబ్‌ఖా వజ్‌హు రబ్బిక జుల్ జలాలి వల్ ఇక్రామ్ (అర్రహ్మాన్:28) అనగా శక్తి మంతుడు, సర్వవర ప్రదాత అయినా నీ ప్రభువు వైభమము మిగిలియుండును.

(97) అల్ వారిసు: అసలైన యజమాని, వారసుడు. ప్రస్తుతం ఉన్నవి నశించిన తరువాత కూడ మిగిలి యుండువాడు.

అల్ హిజర్ అధ్యాయంలో ఈ నామము ఈ విధముగా ప్రస్తావించబడింది. వ ఇన్నా అనహ్‌ను నుహీ వ నుమీతు వ నహ్‌నుల్ వారిసూన్ (అల్ హిజర్: 24) అనగా: నిశ్చయముగా బ్రతించుకునది, చంపునది కూడ మేమే. (ప్రతిదానికి) వారసులము కూడ మేమే.

(98) అర్రషీదు: మంచిని నేర్పువాడు, మార్గదర్శకుడు. అన్ని విశిష్టతలు పరిపూర్ణముగా గలవాడు.

రషీద్ రుష్‌దు నుండి వచ్చినది. ఖుర్ఆన్‌లో హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం గూర్చి ఇలా గలదు: వలఖద్ ఆతయినా ఇబ్‌రాహీమ రుష్‌దహు మిన్ ఖబ్‌లు వ కున్నా బిహి ఆలీమీన్ (అన్బియా: 52) అనగా: నిశ్చయముగా మేము ముందు నుండే ఇబ్రాహీమ్‌నకు దాని మార్గదర్శనమును ప్రసాదించి యుంటిమి. మేము అతనిని గూర్చి బాగుగా ఎరుగువారము.

(99) అస్సబూరు: చాలా సహనశీలుడు. శిక్షించుటలో ఆలస్యం చేయువాడు.

వాస్తవానికి సబర్ యొక్క అర్థం, ఓర్పు, భరించుట. కాని అల్లాహ్ తాలా తన దాసుల హెచ్చులను, అవిధేయతను భరిస్తుంటాడు, పైగా వారిని శిక్షించుటలో తొందరపడడు. అందుకే అల్లాహ్‌కు ఈ స్సబూర్ అనే నామము గలదు.


| హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఉప దేశములు | "మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 216) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat Ahmadiyya Vizag (A.P)*

| ఇమామ్ వాఖ్యము. | **"ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)** |
|---|---|

దుఆ ఆశించువారు : *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

# అల్లాహ్ తాలా ఉనికి:
## (దైవ ఏకత్వము- ప్రపంచ మతాలు)

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

కాంతుల ప్రత్యక్ష కేంద్రమైన అతని కాంతి ఎంత స్పష్టమైనది.
ప్రపంచమంతయు ఆ కాంతులకు దర్పణమగుచున్నది.
నిన్న చంద్రున్ని చూచి నేను చాలా ఆశ్చర్యపడ్డాను.
ఎందుకనగా అందులో స్నేహితుని సౌందర్య చిహ్నముండెను.
ఓ ప్రియతమా! నలు వైపుల నీ శక్తి మహిమ విచిత్రముగా యున్నది.
ఎటు చూచినా నిన్ను తిలకించే దారియే కనిపించుచున్నది.
(దుర్రె సమీన్)

అల్లాహ్ తఆలా మానవున్ని సర్వోన్నత ప్రాణిగా సృష్టించి అతని జన్మ ఉద్దేశము వమా ఖలఖ్‌తుల్ జిన్నా వల్ ఇన్‌సా ఇల్లా లి యఅబుదూన్ అని సూచించెను. అనగా నేను మానవుని వివిధ దశలను నా ప్రార్థన కొరకు మాత్రమే, సంపూర్ణ దాసుడగుటకే పుట్టించినాను.

అల్లాహ్ తఆలాను సరియైన రీతిలో ప్రార్థించు, అతని సంపూర్ణ, విధేయ దాసునిగా అగుటకు మొదట అతన్ని గుర్తించి, అతని ఉనికి, లక్షణముల జ్ఞానము కొంత మేరకు పొందవలసిన అవసరమున్నది. ఇందుకు ప్రతి కాలములో, ప్రతి దేశము, జాతిలో సమయానుసారము తమ ప్రవక్తలను పంపు ఏర్పాటు అతడు స్వయముగా చేసినాడు. తద్వారా మానవుడు అతని జ్ఞానమును పొంది, అతనితో సంబంధమును ఏర్పరచుకోవచ్చును.

దీని గురించి అల్లాహ్ తఆలా ఇట్లనెను. అనగా నిశ్చయముగా ప్రతి పక్షములో ఒక ప్రవక్తను మేము పంపితిమి. అల్లాహ్‌ను ఆరాధించుము, విగ్రహాల దరి చేరకుము. (అని వారు ఉపదేశించు చుండిరి) (అన్నహ్ల్:37)

ఈ రకంగా వివిధ ప్రాంతములు, వివిధ కాలములు, వివిధ ప్రజలలో అవతరించిన ఋషి, ముని, అవతారులు, సందేశహరుల సంయుక్త బోధన దైవ ఏకత్వమును కలిగియుండెను. ఫలితముగా దైవ ఏకత్వమే సర్వ మతాలకు పునాది, వాటి బోధనల సారాంశమైనది.

దైవ ఏకత్వమనగా ఏమిటో మొదట మనము చూడవలసిన అవసరమున్నది. ఈ కాలపు అవతారుడు, దైవ జ్ఞాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దైవ ఏకత్వమును వర్ణించుచు ఇట్లనిరి.

"ఏ అంగీకారముతో మోక్షము ముడిపడియున్నదో, మనతో అల్లాహ్ తఆలా ఆశించు నిజమైన దైవ ఏకత్వ అంగీకారము ఏమనగా అల్లాహ్ తఆలాను అతని ఉనికిపరంగా ఏ వస్తువును కూడ అనగా విగ్రహము కావచ్చును, మానవుడు కావచ్చును, సూర్యుడు కావచ్చును, చంద్రుడు కావచ్చును లేదా తన మనసు కావచ్చును లేదా తన ప్రణాళిక, కుట్ర, మోసము నుండి పవిత్రునిగా భావించుట. అతనకెదురుగా ఏ శక్తివంతున్ని భావించకూడదు, ఏ ఆహార సౌసంగున్ని నమ్మకూడదు, ఏ గౌరవమిచ్చువానిని, అవమానించువానిని ఆలోచించకూడదు, ఏ సహాయకున్ని, ఏ సానుభూతిపరున్ని అంగీకరించక పోవడం. రెండవదేమనగా తన ప్రేమను అతనికి ప్రత్యేకించడం, తన ప్రార్థనను అతనికే కేటాయించడం, తన నిరాడంబరతను అతనికే కేటాయించడం, తన ఆశలను అతనితోనే జోడించడం, తన భయమును అతనికే పరిమితం చేయడం. ఏ దైవ ఏకత్వము కూడ ఈ మూడు రకాల విశిష్టత లేనిదే సంపూర్ణము కాదు. ఒకటి ఉనికి పరంగా దైవ ఏకత్వము. అనగా అతని ఉనికికి పోటీగా సకల వస్తువులను శూన్యముగా భావించడం, మిగతా వాటన్నిటిని నాశనమగు, వాస్తవరహితమైనవిగా భావించడం. రెండవది లక్షణముల పరంగా దైవ ఏకత్వము. అనగా సంరక్షణ, దైవత్వ లక్షణాలు అల్లాహ్‌కు తప్ప మరెవ్వరికి అంగీకరించకూడదు, బాహ్యములో వివిధ సంరక్షకులు, ప్రయోజకులుగా కనిపించే వారందరు అతనిచే కొనసాగుచున్న వ్యవస్థ అని నమ్మడం. మూడవది తన ప్రేమ, స్వచ్ఛత పరంగా దైవ ఏకత్వము. అనగా ప్రేమ మొ॥ వంటి ప్రార్థన విషయాలలో మరెవ్వరిని చేర్చకపోవడం, అతనిలోనే లీనమవడం".

(సిరాజుద్దీన్ ఈసాయి కె చార్ సవాలోంకా జవాబ్ - రూహానీ ఖజాయిన్ 12/349,350)

ఇంతకు మించి దైవ ఏకత్వ సంపూర్ణ, స్పష్టమైన పరిచయం చేయరాదు.

మనము వివిధ ధర్మములను పరిశీలించినప్పుడు ప్రతి ధర్మపు ప్రాథమిక బోధన దైవ ఏకత్వముపై యున్నదని స్పష్టముగానే తెలుస్తున్నది. అల్లాహ్ తఆలా ఇట్లు నుడివెను.

అనగా మేము నీ కంటే ముందు తమ ప్రవక్తలలో నుండి పంపినవారిని ఇట్లడుగుము. మేము దయామయునికి తప్ప మరో ఆరాధ్య దైవములను చేసివుంటిమా ? వారి ఆరాధనా చేయబడు చుండెనా ?. (జుఖ్‌రుఫ్:46)

అల్లాహ్ తఆలా అనుగ్రహముతో నేనిప్పుడు సమయానుసారము హిందు మతము, క్రైస్తవ, సిక్కు, ఇస్లాం మతాల బోధనలను మాత్రమే వివరింతును.

హిందు మతము:

అన్నిటి కంటే ముందు నేను శ్రీ కృష్ణ మహారాజ్ బోధన వైపు ప్రజల దృష్టిని మరల్చదలచితిని. శ్రీ కృష్ణ తన శిష్యుడు అర్జున్ ద్వార దైవ ఏకత్వ బోధనను ఇట్లు తెలిపిరి.

అనగా విశ్వవ్యాప్తముగా ఈశ్వరుడే యున్నాడు. అతడే ఆత్మలను శరీరములలో ప్రవేశింపజేసి విశ్వవమునంతటిని తన శక్తితో నిడిపించును. ఓ అర్జునా! అతనిని పూర్తిగా శరణు పొందుము. అతని అనుగ్రహముచే నీవు దివ్యమైన శాంతిని, దివ్యము, శాశ్వతమైన స్థానమును పొందుదువు. (భగవత్ గీతా అధ్యా:18, శ్లో॥61,62)

పవిత్ర ఖుర్‌ఆన్ కూడ ఇదే బోధనను ఇచ్చెను. అనగా అల్లాహ్ తఆలాను పూర్తిగా నమ్మి, విశ్వసించి అతని శరణములో వచ్చునో అతనికి ఆ ఉనికియే సరి పోవును. అల్లాహ్ ఇట్లనెను. అనగా ఓ సంతృప్తి ఆత్మా! సంతోషించుచు, సంతోషమును పొందుచు తమ ప్రభువు వైపు తిరిగి పొమ్ము, నుక నా దాసులలో చేరిపొమ్ము, నా స్వర్గములో చేరిపొమ్ము. (అల్ ఫజర్:28-31)

మరొక ప్రఖ్యాత శ్లోకము గలదు. అనగా దేవుని ఉనికి ఒక్కటే. కాని విభిన్న నామములతో అతన్ని పిలుస్తారు.

అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఇట్లనెను. అనగా అల్లాహ్ అతనికి తప్ప మరో ఆరాధ్య దైవము లేదు. అందమైన నామములన్ని అతనివే. (తాహా:9)

భగవత్ గీతాలో ఏకైక దేవుని ఏ లక్షణములు ప్రస్తావించబడినవో అవే పవిత్ర ఖుర్‌ఆన్‌లో గలవు. అనగా మానవ జీవిత ఉద్దేశము దేవుడే, అతడు సంరక్షకుడు, అతడు అధినేత, అతడు

సాక్షి. అతడే ఆశ్రమము, శరణము, అతడే నిజమైన మిత్రుడు, అతడే మొదలు, అతడే అంతము. అతడే నిధి, అతడే స్వయంభువు, సర్వ స్థితికి కారణడు.

అనగా గీతాలో ప్రస్తావించబడిన లక్షణములన్నియు పవిత్ర ఖుర్ఆన్‌లో ప్రస్తావించబడినవే. శ్రీ కృష్ణ మహరాజ్ వలె శ్రీ రాంచందర్ జీ మహరాజ్ కూడ అల్లాహ్ తఆలా అవతారులు, సందేశహరులు, భారత దేశ వాసులను పాపముల నుండి పవిత్రులుగా చేయుటకు అల్లాహ్ తఆలా తరపున అవతరించబడిన అవతారులే. కాని వారిని విశ్వసించేవారు కూడ శ్రీ కృష్ణ వలె దేవునిగా నిర్ణయించి వారిని పూజించడం మొదలు పెట్టినారు. వాస్తవానికి వీరిద్దరు ఎన్నడు దేవునిగా ప్రకటించుకోలేదు. తమను తాము మానవులుగా పేర్కొన్నారు. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ దైవాదేశానుసారము ఇట్లు ప్రకటించుకొనిరి. అనగా నేను మీ వలె ఒక మానవున్నే.

శ్రీ రాంచదర్ మహరాజ్ కూడ ఇట్లనిరి. అనగా నేను తనను తాను కేవలం ఒక మానవునిగా, దశరథ్ కుమారునిగా మాత్రమే ఎరుగుదును. (యుద్ధ కాండము: 11:117)

ఇంకా శ్రీ రాంచదర్ మహరాజ్ స్వయముగా తనను తాను ఏకైక దేవుని సేవలో సమర్పించుచు ఇట్లనిరి. అనగా ప్రపంచమంతా ఆశ్రయము, కేంద్రము ఆ ఏకైక, సాటి లేని దేవుని శరణములో గలదు. నన్ను నేను సమర్పించుచున్నాను. అల్లాహ్ కొరకు నేను నా బంధువులను, నగదును, ధనమును వీడుచున్నాను. నా జీవితమంతయు, నా విశ్రాంతి మొత్తము దేవునికి అప్పగించుచున్నాను. (యుద్ధ కాండము:19:5-7)

శ్రీ కృష్ణ మహరాజ్ అల్లాహ్ తఆలా సందేశహరుడు, అవతారుడు, దైవ ఏకత్వవాదిగా యున్నట్లే శ్రీ రాంచందర్ మహరాజ్ కూడ అల్లాహ్ తఆలాపై నమ్మకము కలిగియుండిరి. వారు ఎన్నడు తనను తాను దేవునిగా ప్రకటించుకోలేదు. ఒక మానవునిగా పేర్కొని దైవ ఏకత్వ వాదిగా తనను ఏకైక దేవునికి అప్పగించిరి. అనగా వారు స్వయముగా ఒక సంపూర్ణ మానవులుగా యుండిరి.

క్రైస్తవ మతము:

ఇదే విధముగా హజ్రత్ మూసా అలైహిస్సలాంపైన అవతరించిన శాసన పుస్తకము తౌరాత్ కూడ దైవ ఏకత్వమును బోధించును. వారి తరువాత వచ్చిన అనేక సందేశహరులు అలైహిముస్సలాం కూడ మూసా బోధనలను వ్యాపించుచు దైవ ఏకత్వమును బోధించెను. తుదకు మూసా పరంపరలో చివరి ప్రవక్త హజ్రత్ ఈసా అలైహిస్సలాం కూడ దైవ ఏకత్వమును బోధించిరి. కనుక ఇంజీల్‌లో పదే పదే దైవ ఏకత్వమును బోధించిరి. కేవలం కొన్ని సూచనలను మాత్రమే మీ ముందు ప్రవేశపెట్టుచున్నాను.

యుహన్నా ఇంజల్‌లో ఇట్లు వ్రాసి యున్నది. ఏకైక సత్యమైన దేవుడవైన నిన్ను, నీవు పంపిన యుసు మసీహ్‌ని గుర్తించగడమే శాశ్వతమైన జీవితము. (యుహన్నా 3:17) అనగా దేవుడు ఒక్కడే. ఆకాశము భూమిలో అనేకులు దేవుళ్లు అనబడతారు. చాలా దేవుళు గా పేర్కొనబడినారు. కాని మా దృష్టిలో దేవుడు ఒక్కడే యున్నాడు. (గ్రంథియో 6, 4:8)

ఇంకా ఇట్లు వ్రాసియున్నది. ప్రపంచమును, దాని వస్తువులన్నిటిని పుట్టించిన ఆకాశము, భూమికి అధినేత అయిన దేవుడు చేతులతో సిద్ధమైన మందిరములలో యుండడు. (ఆమాల్ 17:24)

హజ్రత్ యుసు మసీహ్ దైవ ఏకత్వ బోధనకు విరుద్ధముగా ప్రస్తుత క్రైస్తవ మతములో కొనసాగుచున్న అన్యారాధన విశ్వాసము తస్లీస్ (త్రిమూర్తి) ను తరువాత క్రైస్తవులు మొదలు పెట్టినారు. పోలూస్ రసూల్ దీనికి బాధ్యుడు. క్రైస్తవ మతములో అన్యారాధన విశ్వాసమును చేర్చినాడు. కనుక ప్రపంచ ప్రఖ్యాత శాస్త్ర వేత్త ఇస్‌హాఖ్ న్యూటన్ గురించి ఇట్లు అంటుంటారు. వారు మొదట వారసత్వములో లభించిన క్రైస్తవ విశ్వాసములకు కట్టుబడి యుండిరి. కాని తరువాత వారు తమ విశ్వాసమును తెలివి, నిదర్శనముతో పరీక్షించి, వివేకముతో విజ్ఞానముతో పరిశీలించగా తస్లీస్ విశ్వాసము బూటకమని నిరూపితమైనది. దానిని వారు బహిరంగంగా వ్యక్తపరచడం మొదలు పెట్టిరి. అప్పుడు ఇస్‌హాఖ్ న్యూటన్ కేంబ్రిడ్జ్ యూనివర్సిటీలో ఫెలో గా ఎన్నికైరి. కాని వారు తస్లీస్‌నకు విరుద్ధముగా తమ అభిప్రాయమును ప్రస్థావించడం మొదలు పెట్టినప్పుడు వారు తమ విశ్వాసమును వీడాలని లేదా తమ అభిప్రాయాలను వీడి తాను బద్ధ క్రైస్తవుడనని ప్రమాణము చేయాలని బలవంతము చేయబడిరి. కాని వారు ఫెలోషిప్‌ను వదిలి పెట్టుటకే ప్రాధాన్యతనిచ్చిరి. దాని ఫలితముగా వారికి లభించే భారీ వార్షిక ఉపకార వేతనమును పోగొట్టుకోవలసి వచ్చినది. వాస్తవమేమనగా క్రైస్తవ మత తస్లీస్ విశ్వాసమునకు హజ్రత్ యుసు మసీహ్ దైవ ఏకత్వ బోధనతో ఎలాంటి సంబంధము లేనే లేదు.

బాబా నానక్ దైవ ఏకత్వ బోధన:

ఈ కాలములో బాబా నానక్ గారు కూడ ఇదే దోధనను అందించిరి. గురు గ్రంథ్ సాహెబ్‌లో ఒక చోట ఇట్లు వ్రాసి యున్నది.

అనగా దైవుని ఉనికి ప్రథమం. అతని కాంతి, శక్తితోనే మానవులందరున్నారు. ఒకే కాంతితో ప్రపంచమంతా పుట్టినది. కనుక ఒకరిని మంచి, మరొకరిని చెడు అని అనుట సమంజసము కాదు. అందరిని ప్రేమించుటయే దేవున్ని ప్రేమించుట అనబడును.

(గురు గ్రంథ్ సాహెబ్:1349)

పవిత్ర ఖుర్ఆన్‌లో అనేక చోట్ల ఈ అంశము విభిన్న రకాలుగా ప్రస్తావించబడెను. ఒక చోట అల్లాహ్ తఆలా ఇట్లనెను. اَللّٰہُ نُوۡرُ السَّمٰوٰتِ وَالۡاَرۡضِ (అన్నూర్) అనగా అల్లాహ్‌యే ఆకాశముల, భూమి కాంతి. అనగా ప్రతి చోట ఆ వాహె గురు అల్లాహ్ తఆలా మహిమ గలదు. గురు గ్రంథ్ సాహెబ్‌లో 188వ పుట పూడి ముహల్ల ఐదులో వ్రాసి యున్నదాని అనువాదమిట్లు గలదు. ఎవరైతే తన వాహె గురు అల్లాహ్‌ను ఆరాధించరో వారి జీవితము పనికిరానిది. వారు స్వయముగా మరణింతురు. గురుగ్రంథ్ సాహెబ్‌లో మరో చోట ఇట్లు వ్రాసియున్నది. తనను తాను త్యాగము చేసినప్పుడే దేవుడు భేటి అగును. దీనిని మించిన వివేకవంతమైన విషయము మరేమి యుండును. (పుట 722)

తరువాత గురు గ్రంథ్ సాహెబ్ పుట 9లో ఆసా ముహల్ల ఒకటిలో ఇట్లు వ్రాసి యున్నది. నిజమైన దేవుని నామ ఆకలి నాకు కలుగుతుంది. నా బాధలు, కష్టములన్నియు దేవుని నామ ఆకలితో దూరమగును. ఇంకను ఇట్లనెను.

తనలో గర్వమును నశింపజేయుము. అనంతరం దేవున్ని గుర్తించుము. తద్వారా దేవుని ప్రియులుగా మారుతారు. (గురు గ్రంథ్ సాహెబ్ ఆసా ముహల్లహ్ పుట 377)

పవిత్ర ఖుర్ఆన్ కూడ ఇదే. అనగా నా ఆరాధన చేయుటకు తమను అతీతులని భావించువారు తప్పక అవమానమునకు గురి అయి నరకములో ప్రవేశింతురు. (అల్ ముమిన్ :61)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.
మట్టిలో కలిసినవానికే ఆ మిత్రుడు లభించును.
ఓ పరీక్షించువాడా! ఈ చిట్కాను కూడ పరీక్షించుము.

గర్వము, అహంకారమును వీడుము.
ఇందులోనే దైవ భీతి గలదు.
మట్టి అగుము. ఇందులో దేవుని ప్రీతి గలదు.

దైవ ఏకత్వము - ఇస్లాం:

ఇస్లాం ఎంత గొప్ప రీతిలో అల్లాహ్ తఆలా సంపూర్ణ, స్వచ్ఛమైన దైవ ఏకత్వమును స్పష్టముగా ప్రవేశపెట్టినదో పరిశీలించుటకు ప్రయత్నించుదాం రండి!

పవిత్ర ఖుర్ఆన్‌లోని ఒక అతి సంక్షిప్త గొప్ప అధ్యాయము అనగా అల్ ఇఖ్లాస్‌లో ఎంతో స్పష్టముగా దైవ ఏకత్వ బోధన ఇవ్వబడినది. ఇట్లనెను.

అనగా నీవు ప్రపంచమంతటా ఇట్లు ప్రకటించుము. అల్లాహ్ ఉనికి ఎటువంటిదనగా ఉనికిపరంగా అతడు ఒక్కడే. అతడు దేనికి ఆరంభము కాదు, అంతము కాదు. ఎవరిని పోల్చి లేదు. అతని వలె మరేదియును లేదు. అల్లాహ్‌కు ఎవరి అవసరము లేదు. అందరికి అతని అవసరమున్నది. అల్లాహ్ స్వయంభువు. అతడు ఎవడిని ప్రసవించలేదు. అతడు ప్రసవించబడలేదు. అతనికి ఎన్నడు ఎవ్వడు సమానుడు కాలేదు.

అల్లాహ్ తఆలా ఒక్కడు, సాటి లేని వాడనుటకు ఒక అద్భుతమైన నిదర్శనమును పవిత్ర ఖుర్ఆన్ ఇట్లు తెలిపెను. అనగా ఆకాశము, భూమిలో అల్లాహ్ తప్ప మరో ఆరాధ్య దైవము యున్నచో రెండు అనగా ఆకాశము, భూమి వ్యవస్థ పరంగా నాశనమై యుండేవి. (అన్బియా:23)

దేవుళ్లు ఇద్దరు యున్నచో రెండు సమాన చట్టములు ప్రపంచములో నడిచేవి. ఫలితముగా ప్రపంచములోని ఒక భాగము ఒక వైపు పోవును రెండవ భాగము మరో వైపు పోవును. కాని ఇలా లేదు. ప్రపంచమంతటా ఒకే చట్టము కొనసాగుచున్నట్లు కనిపించుచున్నదని విజ్ఞాన శాస్త్రము తెలుపుతుంది. అల్లాహ్ తఆలా స్వయముగా తాను ఒక్కడినే, సాటి లేని వాడనని సాక్ష్యమిచ్చెను. అతడిట్లు తెలిపెను.

అనగా అల్లాహ్ తప్ప మరే ఆరాధ్య దైవము లేదనుటకు అతడే సాక్షి. దేవదూతలు, జ్ఞానధనులు కూడ అల్లాహ్ తప్ప మరే ఆరాధ్య దైవము లేదను సాక్ష్యమును ఇత్తురు. న్యాయ పరిరక్షకుడు, శక్తిమంతుడు, వివేకవంతుడు తప్ప మరెవడును కాడు. (ఆలె ఇమ్రాన్:19)

మరో చోట అల్లాహ్ తఆలా ఇట్లు నుడివెను. మీ పితరులను స్తుతించినట్లే అంత కంటే అధికముగా అల్లాహ్‌ను స్తుతింపుము.

(అల్ బఖరహ్:126)

అల్లాహ్ తఆలా ఇక్కడ తన ఏకత్వము గురించి ఒక స్వభావిక బోధన ఇచ్చెను. అనగా ప్రపంచములో ఒక స్వాభిమానము, వివేకి అయిన మానవుడు ఒకరి కంటే ఎక్కువ తండ్రుల వైపు తనను అంకితం చేయుటకు ఇష్ట పడడు. మానవుని ఈ స్వభావిక స్వాభిమానమును ఉద్రేకించుచు ఇట్లు నుడివెను. నీ తండ్రి ఒక్కడేనని నీవు గర్వ పడినట్లే ఒకరి కంటే ఎక్కువ తండ్రులు యుండడం మీకు ప్రకోపము కలిగించునట్లే మీరు కూడ తమను తమ సృష్టికర్త, అధినేత అయిన ఏకైక దేవుని వైపున అంకితము చేసుకొనుము.

దేవుడు ఒక్కడే అని నమ్ముటలో దాగియున్న మరో గొప్ప వివేకమేమనగా ప్రపంచములో స్థిర, నిజమైన శాంతి ఏర్పడి పరస్పర జగడములు, ద్వేషములు ముగిసిపోవును.

ఉదా॥ ఒక కుటుంబములో పిల్లలు పరస్పరం జగడమాడుచు, కొట్టుకుంటున్నప్పుడు తండ్రి అక్కడికి అకస్మాత్తుగా రాగానే వివాదము లన్నియు సమసిపోవును. పిల్లలందరు భయపడి మౌనముగా యుందురు. ఇదే విధముగా హజ్రత్ రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అల్ ఖల్‌ఖు అయాలుల్లాహ్ అభిప్రాయమును వెల్లడించుచు దేవుని సృష్టిని మొత్తం హిందువులైనను, ముస్లిములైనను, బౌద్ధులైనను, సిక్కులైనను క్రైస్తవులైనను తుదకు దేవున్ని నిరాకరించు నాస్తికులైనను అందరు దేవుని కుటుంబమని పేర్కొనిరి. ఇదే విధముగా మానవజాతి మొత్తం ఒకే కుటుంబమునకు చెందినవారని నిర్ణయించి ఎలాంటి హెచ్చు తగ్గుదలను, పేద ధనిక, కుల మతాలకతీతంగా, ఒకరికి ఒకరిపై ప్రాధాన్యతనివ్వకుండా అల్లాహ్ తఆలాను అందరికి తండ్రిగా పేర్కొనిరి. తద్వారా హద్దులు దాటి హింస, క్రూర మార్గమును అవలంభించిన వారిని అల్లాహ్ తఆలా తప్పక శిక్షించునని, క్రూరుని నుండి పీడితునికి హక్కు ఇప్పించును ఫలితముగా ప్రపంచము శాంతి నిలయమగునని హృదయములలో నమ్మకము కలుగును. ఈ వివేకము వల్లనే ఇస్లాం సకల మతాల ప్రజలను ప్రతి ధార్మిక ప్రాథమిక బోధన అనగా దైవ ఏకత్వము వైపు ఆహ్వానించుచు ఇట్లనెను.

అనగా నీవిట్లనుము. ఓ గ్రంథము పొందిన ప్రజలారా! మనము అల్లాహ్‌ను తప్ప మరెవరిని ఆరాధింపము. దేనిని కూడ అతనికి భాగస్వామిగా జత చేయము. మనలో ఎవ్వడు ఎవడిని అల్లాహ్‌కు తప్ప ప్రభువుగా ఎన్నుకొనడు. ఈ విధముగా మీకును, మాకును సమానముగా వర్తించు కట్టుబాటు చేసికొందుము రండు. వారు కాదన్నచో నీవు ఇట్లనుము. నిశ్చయముగా మేము విశ్వాసులము. మీరు దీనికి సాక్షులు. (ఆలె ఇమ్రాన్:65)

ఈ పవిత్ర సూక్తిలో ఎంతో మనోహరమైన పద్ధతిలో మానవ జాతి ఐక్యత కొరకు ఒక కేంద్ర సూత్రమును సూచించెను. అది సమస్త మతాల సంయుక్త బోధన ప్రకారమే యున్నది.

నేడు మానవ హృదయములలో దైవ ఏకత్వ లేమితనము వలన పరస్పర సంబంధములు, సోదరభావ బంధుత్వము ఘోరంగా పడిపోయినది. నేడు దైవ ఏకత్వము, మానవజాతి ఐక్యత లేక పోవడం వలన మానవుడు మతము, ధర్మము పేరున వర్గము, పక్షము పేరున పరస్పరం జగడమాడడమే కాక ఒకరు మరొకరి ప్రాణ శత్రువులుగా మారి కూరగాయల వలె కోయబడుచున్నారు. ఈ విధముగా ప్రపంచ శాంతికి ప్రమాదము ఏర్పడుచున్నది. యదార్థమేమనగా దైవ ఏకత్వమును అంగీకరించనిదే మానవ మెదడు చిక్కులు, ఇబ్బందుల నుండి మోక్షము పొందలేదు. దేవుని ఉనికిని ఒప్పుకొననిదే అతని ఆస్థానములో పడనిదే ఎన్నడు నిజమైన శాంతి, ఆత్మ శాంతి ప్రాప్తి కాదు. నేను ఆరంభములో చెప్పినట్లు దైవ ఏకత్వముతో మానవ సమానతలు గట్టిగా ముడిపడియున్నవి.

దీని గురించి శ్రీ కృష్ణ మహరాజ్ ఇట్లనిరి.

అనగా ఓ అర్జునా! విభేదము లేకుండా మానవులందరిని ఒకేలా భావించే మానవుడు, వారి సుఃఖమును తన సుఃఖము, వారి బాధను తన బాధగా భావించువాడు అందరి కంటే గొప్ప జ్ఞానిగా పరిగణించబడును. (భగవత్ గీతా - 6:32)

హజ్రత్ రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం కూడ ఇలాగే బోధించిరి. అనగా తన కొరకు కోరినదే తన సోదరుని కొరకు కోరనంత వరకు మీలో ఒక వ్యక్తి విశ్వాసిగా పరిగణించబడలేదు.

విచారమేమనగా మనము మన ధర్మముల ప్రియమైన బోధనలను విస్మరించినాము. మన హృదయముల నుండి దైవ ఏకత్వ కాంతి ఆరిపోయినందున పరస్పరం సోదరభావ బంధమును కోల్పోయినాము.

ఈ గాఢాంధకార, అతి భయానక కాలములో అల్లాహ్ మానవునికి మానవత్వమును బోధించుటకు, దైవ ఏకత్వ, మానవజాతి సమానత్వ పాఠము నేర్పించుటకు తమ అవతారుడు, సందేశహరుడైన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను పంపెను. వారు తమ ఆగమన ఉద్దేశమును తెలుపుచు ఇట్లనిరి.

"దేవుడు అతని సృష్టి మధ్య గల బంధములో ఏర్పడిన అంతరమును దూరము చేసి ప్రేమ, వినమ్రత బంధమును మరల స్థాపించుటకు, సత్యమును వ్యక్తపరచి మత యుద్ధములను అంతము చేసి సంధికి పునాది వేయాలని, ప్రపంచము నుండి కనుమరుగైన ధార్మిక సత్యములను వ్యక్తపరచి మానసిక అంధకారముల క్రింద నలిగిన ఆధ్యాత్మిక ఉదాహరణను చూపాలనే ఉద్దేశముతో అల్లాహ్ తఆలా నన్ను పంపెను". (లెక్చర్ ఇస్లాం పుట 34)

మరో చోట వారిట్లనిరి.

"మనమందరము ముస్లిములైనను, హిందువులైనను వందలాది విభేదములున్నను ప్రపంచ సృష్టికర్త, అధినేత అయిన దేవున్ని విశ్వసించుటలో ఏకాభిప్రాయము కలిగియున్నాము. మానవ నామములో కూడ మనము ఒకేలా యున్నాము. అనగా మనమందరము మానవులనబడతాము. ఒకే దేశ నివాసులైనందున మనము పరస్పరం పోరుగవారము. కనుక నిష్కల్మషంగా సదుద్దేశముతో ఒకరు మరొకరి స్నేహితులుగా మారి ధార్మిక, ప్రాపంచిక కష్టములలో పరస్పరం సహకరించు కొనవలెను, ఒకరు మరొకరి అవయవములుగా మారి సహాయము చేయవలెను". (పైఘామె సులహ్)

ప్రేమ, అనురాగము, మానవ సహానుభూతిలో లీనమై ఈ బాధాకర పిలుపు వైపు ఎవరు దృష్టి సారించలేదు. ప్రజలు తమ స్వార్థము, రాజకీయ లబ్ధి, బూటకపు నాయకత్వము వలన సన్మార్గమును పొందలేక పోయిరి. దీని ఫలితముగా ద్వేషము, పరస్పర అవమాన బీజనమును వారు నాటిన పంటలను కోయుటకు వారే స్వయముగా అర్హులైరి.

అల్లాహ్ తఆలా ఖిలాఫత్ సూక్తిలో ఖిలాఫత్ శుభములను ప్రస్తావించిన తరువాత ఫలితమిట్లు వెల్లడించెను. అనగా వారు నన్ను మాత్రమే ఆరాధింతురు. నాతో సమానముగా ఎవ్వరిని చేర్చరు. అనగా ఖిలాఫత్‌నకు దైవ ఏకత్వముతో గట్టి, తెగని సంబంధము యుండును.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె రహిమహుల్లాహు తఆలా ఇట్లనిరి.

"మీ ఐక్యత ఖిలాఫత్‌పై ఆధారపడియున్నది. ఒకే సమాజమును సిద్ధము చేయు కార్యము అహ్మదియ్య ఖిలాఫత్‌నకు అప్పగించబడినదని గుర్తుంచుకొనుము. నేను ఈ మస్జిద్‌లో అల్లాహ్ తఆలా ప్రమాణము చేసి ప్రకటించుచున్నాను ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బానిన సమాజమును ఒకే సాంప్రదాయముగా చేయు కార్యమును ఈ కాలములో అల్లాహ్ తఆలా అహ్మదియ్య ఖిలాఫత్‌నకు అప్పగించెను. దీని నుండి తన బంధమును తెంచుకున్న వ్యక్తి ఒకే సమాజము నుండి తన బంధమును తెంచుకొనును. దీనిని గట్టిగా పట్టుకొనుము. ఇందులో ఎలాంటి ప్రమాదము లేదు. ఈ విశ్వసనీయతలో దేవునితో మీ విశ్వసనీయత గలదు. హజ్రత్ రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లంతో విశ్వసనీయత గలదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో విశ్వసనీయత గలదు. ఎందుకనగా వర్తమాన ఖలీఫా తన ఉనికి పరంగా ఎలాంటి స్థాయి కలిగి లేదు. ... కాని అతడు ఏ స్థాయిలో నియమించబడెనో అల్లాహ్ తఆలా ఆ స్థాయి పట్ల స్వాభిమానము కలిగియున్నాడని అతనికి తెలుసు. ఈ అంశమును అర్థము చేసుకొని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక పారసీక పంక్తి వాఙ్ఞనము మరింత లభించును. దాని అనువాదమిట్లు గలదు.

అనగా ఓ అవివేకి నీవే ఏ శాఖపై కత్తితో దాడి చేయుచున్నావో అది ఫలములు గల నా శాఖ. తోట మాలి దానిని భరించలేడు.

ఖిలాఫతె అహ్మదియ్య ఫలములు గల శాఖ. దైవ ఏకత్వ ఫలములు కల్పించుటకు అల్లాహ్ తఆలా దానిని ప్రపంచములో మరల సశ్యశ్యామలు చేసి స్థాపించెను. దానిపై దురుద్దేశముతో, అపోహతో మీరు దాడి చేసినచో తమను తాము నాశనం చేసుకొందురు. ఎందుకనగా దీని వెనుక నిలబడి యున్న దేవుడు ప్రపంచములో ఇస్లాం అను ఏకైక ధర్మము మిగిలేంత వరకు, దైవ ఏకత్వము ప్రపంచమంతటా వ్యాపించి, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చివరి శాశ్వత ప్రవక్తగా విశ్వవ్యాప్తముగా స్వీకరించబడేంత వరకు ప్రపంచము నుండి ఖిలాఫత్‌ను అంతమొందించు విషయమును ఎన్నడు భరించలేడు. అల్లాహ్ ఇలాగే చేయుగాక"!

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"శాంతిని ప్రసాదించువాడు, తన విశిష్టతలు, ఏకత్వముపై నిదర్శనములను స్థాపించువాడు దేవుడే. నిజమైన దేవున్ని విశ్వసించే వ్యక్తి ఏ సమావేశములో కూడ సిగ్గుపడాల్సిన అవసరం లేదనుటకు ఇదొక సంజ్ఞ. దేవుని ముందు కూడ సిగ్గుపడడు. ఎందుకనగా అతని వద్ద అద్భుతమైన నిదర్శనములుండును. కాని కృత్రిమ దేవున్ని విశ్వసించేవాడు ఆపదలో చిక్కుకొనును. అవమానపడ కూడదని, నిరూపితమైన పొరపాట్లను గుప్తముగా యుంచుకొనుటకు అతడు నిదర్శములను ప్రస్తావించే బదులు ప్రతి అవివేకమైన విషయమును రహస్యములో చేర్చును".

(ఇస్లామి ఉసూల్‌కి ఫిలాసఫీ, రూహానీ ఖజాయిన్ సంపుటి 10 పుట 375)

ఈ పంక్తిని వినిపించుచు సయ్యద్నా హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించిరి.

"ఈ శాంతిని ప్రసాదించు దేవునిపై గట్టి విశ్వాసమున్నచో ప్రతి వ్యతిరేకునికి పోటీగా ధైర్యము కలుగును. ... విశ్వాసాన్ని చూడదలచినచో నేడు అహ్మదీయులలో చూడుము. (దైవ ఏకత్వ) కలిమను తన యద నుండి జారనివ్వడు.

చివరలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక ప్రకటనను వినిపించి నా ఉపన్యాసమును ముగింతును. వారిట్లు ఉపదేశించిరి.

"మా దేవుడే మా స్వర్గము. మా గొప్ప అభిరుచులు మా దేవునిలోనే గలవు. ఎందుకనగా మేము అతన్ని చూచినాము. ప్రతి అందమును అతనిలో పొందినాము. ప్రాణమివ్వవలసి వచ్చినను ఈ నిధి తీసుకోదగినది. సర్వమును కోల్పోవలసివచ్చినను ఈ వజ్రము కొనదగినది.

ఓ దౌర్భాగ్యులారా! ఈ చెలిమ వైపు పరుగెత్తుము. అతడు మీ దాహమును తీర్చును. మిమ్ములను రక్షించు చెలిమ ఇదే. నేనేమి చేయుదును, ఎలా ఈ శుభవార్తను హృదయములలో నాటెదను. ప్రజలు వినుటకు ఏ డప్పుతో నేను వీధులలో ప్రకటించగలను. వినుటకు ప్రజల చెవులు తెరుచుకునేందుకు ఏ ఔషధముతో చికిత్స చేయుదును. మీరు దేవుని వారైనచో దేవుడు మీ వాడే అని మీరు నమ్మగలరు".

(కష్తి నూహ్ పుట 19,20)

ప్రపంచములో శాంతి, సంతృప్తి ఏర్పడుటకు ఈ కాలపు అవతారుని ఈ హృదయపూర్వక పిలుపును వినే అనుగ్రహము ప్రపంచానికి అల్లాహ్ తఆలా కల్పించుగాక!

ఆమీన్.

# అల్లాహ్ తాలా ఉనికి:
# (దుఆల ఆమోదంలో)

అల్లాహ్ తలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధముగా తెల్పుచున్నాడు:

వ ఇజా సఅలక ఇబాది అన్ని ఫ ఇన్ని ఖరీబున్ ఉజీబు దఅవత ద్దాయి ఇజా ద ఆని ఫల్ యస్తజీబూలి వల్ యూమినూ బి లఅల్లహుం యర్‌షుదూన్ (బఖ్రాహ్: 187)

అనువాదం: నన్ను గూర్చి నా దాసులు నిన్ను ప్రశ్నించినప్పుడు నిశ్చయముగా నేను సమీపంలోనే ఉన్నాను. నన్ను పిలుచుతూ ప్రార్థించు వారి ప్రార్థనకు నేను సమాధానమిత్తును. కనుక వారు సన్మార్గమునవల ంభించుటకు సావాధానులై నా ఆదేశమును వినవలయును. నా యందు విశ్వాసముంచ వలెయును. అల్లాహ్ తాలాకు ముజీబ్ అనే మరొక నామము గలదు. ఆ నామమును అనుసరించియే అతడు తన దాసుల విన్నపాలను ఆలకిస్తుంటాడు. వాటిని స్వీకరిస్తూ తన ఉనికికి నిదర్శ నాన్ని ఇస్తూ ఉంటాడు. ఒకవైపు అల్లాహ్ తాలా నిరాశ్రయుల, నిర్భాగ్యుల, అనాథల, బాధతప్తుల దుఆలను ఆలకిస్తూ వారి సమస్యలను దూరం చేస్తూనే మరోవైపు తన ప్రత్యేక అనుగ్రహం ద్వారా అవతార పురుషులకు దుఆల ఆమోధయోగ్య అద్భుత సంకేతమును ప్రసాదిస్తాడు.

ఈ భవదీయుడు అల్లాహ్ తాలా ఉనికి అనే అంశంలో మన ప్రియతమ నాయకులు, దైవజనులు హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారు ఆధ్యాత్మిక కుమారుడైన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మరియు ఖలీఫాల వైభవోపేతమైన దుఆల ఆమోద ఘటనలను మీ ముందు ప్రస్తావించదలిచాను. ఇన్షా అల్లాహ్!.

ప్రియమైన పాఠక మహాశైలారా! మనం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర జీవితమును మరియు అహ్‌దీస్‌ల ఆధ్యాయనం చేసినచో దుఆల ఆమోద అధ్భుత ఘట్టాలు మనం ఆశ్చర్యపోవు విధముగా మన ముందుకు వస్తాయి. కాని ఈ భవదీయుడు వాటిలో ఒకటి రెండింటి మాత్రమే మీ ముందు ప్రస్తావించగలడు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి దుఆల ఆమోద కారణంగానే తమ తల్లిగారు ఇస్లాంను స్వీకరించారనే విషయాన్ని హజ్రత్ అబూ హురైరహ్ రజి ఈ విధముగా తెల్పుచున్నారు. నా తల్లి విగ్రహారాధకురాలు. నేను వారికి ఇస్లాం సందేశాన్ని అందిస్తూనే ఉన్నాను. ఒక రోజు నేను వారికి మరల సందేశాన్ని అందిచాను. అందుకు నా తల్లి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి కొన్ని చెడు వాఖ్యములు చేసినది. అందుకు నేను ఏడుస్తూ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకుకొని ఇలా విన్నవించుకున్నాను. ఓ రసూలుల్లాహ్! నేను నా తల్లికి ఇస్లాం సందేశాన్ని అందించాను. అందుకు ఆమే తిరిస్కరిస్తూ ఉండేది. కాని ఈ రోజు నేను మరల వారికి సందేశాన్ని అందించగా, నా తల్లి మీ గురించి చెడుగా మాట్లాడింది. అవి నా మనస్సును బాధించాయి. కావున అల్లాహ్ తాలా అబూ హురైరహ్ తల్లికి సన్మార్గం చూపించమని దుఆ చేయండి. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహుమ్మ ఇహ్‌ది ఉమ్మి అబి హురైరహ్ అనగా ఓ అల్లాహ్ అబూ హురైరహ్ తల్లికి సన్మార్గం చూపించుము అని దుఆ చేశారు.

హజ్రత్ అబూ హురైరహ్ రజి మరల ఇలా తెలిపారు: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దుఆ వలన నేను సంతోషంతో ఇంటికి వెళ్ళాను. నేను ఇంటికి చేరుకొని చూడగా ఇంటి తలుపులు మూసి ఉన్నాయి. నా తల్లి నా నడక శబ్ధంను విని ఓ అబూ హురైరహ్! నీవు అక్కడే నిలబడుము. ఆ సమయంలో నీళ్ళు క్రింద పోతున్న చప్పుడును విన్నాను. మరల వారు ఇలా తెలిపారు: నా తల్లి స్నానం చేసింది, బట్టలు మార్చుకున్నది. దుపట్ట తలపై వేసుకొని తలుపులు తెరిచింది. ఆపై ఇలా అన్నది. ఓ అబూ హురైరహ్! అష్ హదు అన్ ల్లా ఇలాహా ఇల్లల్లాహు వ అష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్దుహు వ రసూలుహు అని పఠించారు. హజ్రత్ అబూ హురైరహ్ రజి మరల ఇలా తెలిపారు: నేను వెంటనే సంతోషంతో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఏడుస్తూ వెళ్ళాను. ఆపై ఇలా విన్నవించు కున్నాను. ఓ రసూలుల్లాహ్! మీకు శుభములు కల్గును గాకా! అల్లాహ్ తాలా మీ దుఆను ఆమోదించాడు. అబూ హురైరహ్ తల్లికి సన్మార్గమును చూపాడు. అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెల్పుచూ, అతనిని స్తుతించుచూ మంచి జరిగినది అని పలికారు. అప్పుడు నేను మరల ఇలా విన్నవించు కున్నాను. ఓ రసూలుల్లాహ్! నన్ను నా తల్లిని విశ్వాసులకు ప్రియమైన వారిగా, మాకు వారిని ప్రియమైన వారిగా మార్చుమని మా కొరకు దుఆ చేయగలరు అని విన్నవించుకున్నాను. మరల హజ్రత్ అబూ హురైరహ్ రజి ఇలా తెలిపారు: నన్ను చూడని, నన్ను కలువని విశ్వాసులు నన్ను అభిమానించ సాగారు. (సహి ముస్లిం, కితాబుల్ ఫజాయిలు స్సహాబ, బాబ్ మన్ ఫజాయిలు అబూ హురైరహ్)

హజ్రత్ అనస్ రజి ఇలా తెల్పుచున్నారు: “ ఒకసారి ఒక వ్యక్తి మస్జిద్-ఏ -నబ్వీలోని మెంబర్‌కు సమీపంలో ఉన్నటు వంటి ద్వారం గుండా మస్జిద్‌లోకి ప్రవేశించాడు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ సమయంలో నిలబడి ఖుత్బా ప్రసంగించుచున్నారు. ఆ వ్యక్తి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం శ్రద్దను తనవైపు మరల్చుటకు ప్రయత్నిస్తూ ఇలా అన్నాడు. ఓ రసూలుల్లాహ్! జంతువులు మరణిస్తున్నాయి. దారులు దుమ్ములేస్తున్నాయి. మనకు వర్షం కురిపించమని మీరు అల్లాహ్ తాలాతో దుఆ చేయండి అని విన్నవించుకున్నాడు. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం చేతులు పై ఎత్తి అల్లాహుమ్మ అస్‌ఖినా అని దుఆ చేశారు. మరల కథకుడు ఇలా తెలిపారు: ఆ సమయంలో ఆకాశంలో ఎలాంటి మబ్బులు గాని, వర్షపు ఆనావాళ్ళుగాని ఎక్కడ కనిపించలేదు. కాని ఒక్కసారిగా సల్‌అ పర్వతాల శ్రేణి వెనుక భాగంలో ఒక చిన్న పాటి మబ్బు ముక్క ఆకాశంలో కనిపించసాగింది. అలా అది ఆకాశం మధ్యలో చేరుకొని నలువైపుల వ్యాపించసాగింది. అలా చూస్తుండగానే వర్షం కురవడం ప్రారంభమైనది. అలా ఎంతగా వర్షం కురిసిందనగా నిరంతరం ఆరు రోజుల వరకు మాకు సూర్యుడే కనిపించలేదు. మరల ఆ వ్యక్తియే తరువాత జుమా రోజు మస్జిద్‌లోకి ప్రవేశించి హుజూర్ (స)తో ఓ రసూలుల్లాహ్ ! వర్షం ఆగిపోవడానికి దుఆ చేయగలరు అని విన్న వించుకున్నారు. అందుకు హుజూర్ (స) మరల చేతులు ఎత్తి దుఆ చేశారు. కథకుడు మరల ఇలా తెలిపారు: హుజూర్ (స) దుఆ చేయడంతోనే వర్షం ఆగిపోయింది. అలా మేము జుమా నమాజ్ చదువుకొని బయటికి వచ్చిచూడగా సూర్యుడు కనిపించసాగాడు. (బుఖారి, కితాబుల్ జుమా, బాబ్ అల్ ఇస్తస్‌ఖా ఫిల్ మస్జిద్ అల్ జామిఅ).

సుబ్‌హానల్లహ్ ఈ దుఆల ఆమోదం అల్లాహ్ తాలా ఉనికికి అద్భుతమైన నిదర్శనం కాదా?. అవును. నిశ్చయముగా నిదర్శనమే. కాని వివేక వంతులే వీటి ద్వారా వాస్తవాన్ని గ్రహిస్తారు. ఇప్పుడు ఈ భవదీయుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ మహ్దీ మౌవూద్ అలైహిస్సలాం గారి దుఆల ఆమోద ఒకటి రెండు వాఖ్యములను మీ ముందు ప్రస్తావించెదను. వాటిని చదివినచో మనస్సు పరవళ్ళు తొక్కుతుంది.

ఇదే విధముగా హుజూర్ ఇట్లనిరి. హైద్రాబాద్ నివాసి అయిన అబ్దుల్ కరీమ్ నామము గల బాలుడు మా పాఠశాలలో విద్యార్థి. దైవ నిర్ణయము వలన అతన్ని పిచ్చి కుక్క కరిచెను. చికిత్స కొరకు మేము అతన్ని కసోలి పంపితిమి. కొన్ని రోజుల వరకు అతడు కసోలిలో చికిత్స పొందెను. తరువాత ఖాదియాన్ తిరిగి వచ్చెను. కొన్ని రోజుల తరువాత పిచ్చి కుక్క కరిసినందుకు వెలువడే పిచ్చితనపు లక్షణములు బహిర్గతం కావడం మొదలైనవి. నీరుతో భయపడడం మొదలు పెట్టెను. స్థితి భయంకరంగా

మారినది. అప్పుడు స్వదేశము నుండి దూరమున్న అతని కొరకు నాలో తీవ్ర వ్యాకులత మొదలయ్యెను. దుఆ కొరకు ఒక ప్రత్యేక దృష్టి కలిగెను. ఆ వ్యక్తి కొన్ని గంటలలోనే మరణించునని ప్రతి ఒక్కరు భావించుచుండెను. విధి లేక అతన్ని బోర్డింగ్ నుండి తీసి బయట విడిగా ఒక గృహములో ఇతరుల కంటే దూరముగా జాగ్రత్తగా వుంచబడెను. కసోలి ఆంగ్ల వైద్యులకు ఒక టెలిగ్రామ్ పంపబడెను. ఈ స్థితిలో ఇతని కొరకు ఏదైనా చికిత్స యున్నదా అని విచారించబడెను. అక్కడి నుండి టెలిగ్రామ్ ద్వారా ఇట్లు సమాధానము వచ్చెను. "నథింగ్ కేన్ బి డన్ అబౌట్ అబ్దుల్ కరీం" అనగా ఈ స్థితిలో అతనికి ఎలాంటి చికిత్స చేయలేము. కాని ఆ నిరుపేద, దూర ప్రాంత వాసి కొరకు నా హృదయములో చాలా శ్రద్ధ కలిగినది. ఇతడు చనిపోయినచో చాలా పెద్ద ఎత్తున శత్రువులు అవహేళన చేయుదురని నా మిత్రులు కూడ అతని కొరకు దుఆలు చేయాలని చాలా పట్టు పట్టిరి. అప్పుడు నా హృదయము అతని కొరకు తీవ్ర బాధ, వ్యాకులతకు గురయ్యెను. అసాధారణ శ్రద్ధ ఏర్పడినది. అది తన ప్రయత్నముతో కలుగలేదు. కేవలం అల్లాహ్ తఆలా తరపున ఏర్పడినది. ఇది ఏర్పడినచో అల్లాహ్ తఆలా అనుమతితో అది ప్రభావము చూపును. దానితో మృత్యువు కూడ జీవించే అవకాశముండును. సారాంశమేమనగా అతని కొరకు అల్లాహ్ ఆమోద స్థితి ఏర్పడినది. ఆ శ్రద్ధ ఉన్నత స్థితికి చేరినప్పుడు ఆ మృతునిలో జీవించే లక్షణములు మొదలైనవి. ఒకప్పుడు అతడు నీరుతో భయపడుచుండెను. వెలుతురుతో దూరము పారిపోవుచుండెను. ఒక్క సారిగా ఆరోగ్యము మెరుగు పడడం మొదలయ్యెను. నిర్భయముగా నీరు త్రాగి, నీటితో వజూ చేసుకొని నమాజ్ కూడ చదివెను. రాత్రంతా నిద్ర పోయెను. భయపడే, పశువు స్థితి దూరమయ్యెను. చివరకు కొన్ని రోజులలో అతడు ఆరోగ్యవంతుడయ్యెను. అతనిలో బహిర్గతమైన పిచ్చితనము అతన్ని చంపుటకు కాక అల్లాహ్ తఆలా సంకేతము బహిర్గతమగుటకేనని నా హృదయములో వెంటనే ఆలోచన వేయబడెను. ఒకరిని పిచ్చి కుక్క కరిచిన తరువాత పిచ్చితనపు లక్షణములు బహిర్గతమైనచో బ్రతికిన సంఘటన లేదని అనుభవజ్ఞులు అభిప్రాయపడుచున్నారు.

నేను నా మిత్రులకు తెలుపునదేమనగా బాగుగా గుర్తుంచుకొనుము. హృదయపూర్వకముగా వినుము. హృదయములో భద్రపరచుకొనుము. అల్లాహ్ తఆలా తన అంతిమ పుస్తకము పవిత్ర ఖుర్ఆన్‌లో తన ఉనికి, దైవ ఏకత్వమును గట్టి నిదర్శనములతో, నిరూపించెను. ఒక గొప్ప ఉనికి, కాంతి గలదు. ఆ శక్తివంతమైన ఉనికి శక్తులు, విచిత్రములను చూచి కూడ అతని ఉనికిలో సందేహములు, అనుమానాలను వ్యక్తపరచు దురదృష్టవంతులని నిజముగా గుర్తుంచుకొనుము. అల్లాహ్ తఆలా తన శక్తివంతమైన ఉనికి, విధేయతార్హత గల ఉనికి సాక్ష్యము గురించియే ఇట్లనెను. --- (ఇబ్రాహీమ్) భూమ్యాకాశములను పుట్టించితిని అల్లాహ్ తఆలా ఉనికిలో కూడ అనుమానము కలుగవచ్చునా ? ( హఖీఖతుల్ వహీ పుట 46,47)

**ఇప్పుడు నేను అహ్మదియ్య జమాఅత్ ఖలీఫాల దుఆల ఆమోద విశ్వాసభరిత సంఘటనలను ప్రస్తావింతును.**

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజియల్లాహు అన్‌హు తమ ఒక దర్స్‌లో ఇఖ్లాస్ అధ్యాయ విశ్లేషణలో ఇట్లు తెలిపిరి. "హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మహిమలలో ఒకటి వారి దుఆల ఆమోదము. ఇందులో పోటీకి ప్రపంచ వ్యాప్త క్రైస్తవులు, ఆర్యులు, మొ॥ వారికి పదే పదే సవాలు విసరడమైనది. కాని వారికి పోటీగా నిలిచే అర్హత ఎవరికి లేదు. (జమీమా అఖ్బారె బదర్ : పుట 39)

గౌ॥ ఖాజీ గారు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ దుఆ ఆమోద సంఘటనల పరంపరలో ఒక సంఘటన ఇట్లు వ్రాసిరి. "లఖ్నౌ నివాసి షేఖ్ ముహమ్మద్ ఉమర్ గారు లాహోర్ మెడికల్ (కళాశాల)లో చదివేవారు. (తదనంతరం అహ్మదియ్య జమాఅత్‌లో వీరు డా॥ ముహమ్మద్ ఉమర్‌గా, వినమ్రములుగా, బాబూ అబ్దుల్ హమీద్ రైల్వే ఆడిటర్ గారి అల్లునిగా పేరు పొందిరి. ఆరంభము నుండే స్వతంత్ర స్వభావము కలిగి యుండిరి. ఎవరి ఎదుట మోకరిల్లే వారు కాదు. నమాజ్, ఉపవాసములలో క్రమం తప్పేవారు కాదు. తహజ్జుద్ కూడ చదివేవారు. అతిథి మర్యాదలు చేసేవారు, పేద రోగుల పాలిట సహానుభూతి చూపేవారు. దుఆ కొరకు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ సేవలో హాజరయ్యేవారు. మెడికల్, ఉపాధ్యాయులు, పెద్దలతో వారికి పడేదికాదు. ఏదో ఒక సాకుతో నన్ను ఫేయిల్ చేస్తారని వారు భావించేవారు. రెండు సం॥లు వరుసగా ఫెయిల్ చెయ్యగా ఉద్దేశపూర్వకముగానే హజ్రత్ ఖలీఫా అవ్వల్ భావాలను ఉద్రేకింపజేయుచు వారి సమావేశములో నన్ను ఉద్దేశించి స్పష్టమైన గట్టి పదములలో అవిశ్వాస తరహాలో ఇట్లనిరి. 'దేవుడు లేనే లేడు, వున్నా అతని శక్తి మెడికల్ పర్యవేక్షకుల ముందు నడవడం లేదు.'

హజ్రత్ మౌల్వీ గారు విని కనులు పైకి లేపి ఇట్లనిరి. "సరే". అనంతరం తమకు సంబంధించిన పనిలో నిమగ్నమైరి. అదే సం॥ ముహమ్మద్ ఉమర్ గారు ఉత్తీర్ణులై, డా॥ అయిరి. తరువాత ఏదో ఒక విధముగా ఈ విషయము నాకు చెప్పుటకు, ఏ ముఖముతో హాజరు కావాలని నా వద్దకు వచ్చిరి. సరే వేల్దాం పదా అని నేనన్నాను. కూర్చొనగానే ముహమ్మద్ ఉమర్ ఉత్తీర్ణులైనాడని అన్నాను. వారు రజియల్లాహు అన్‌హు వారినుద్దేశించి 'చూడుము నా శక్తిమంతుడైన దేవుని శక్తి ప్రదర్శనను' అని అనిరి. *(హయాతె నూరుద్దీన్ పుట 432, 433)*

హజ్రత్ సయ్యదహ్ మెహెర్ ఆపా రజియల్లాహు అన్‌హు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ దుఆకు సంబంధించిన ఒక సంఘటనను ఇట్లు వ్రాసిరి. "ఈ దుఆల ఆమోద వ్యక్తి వైభవమును నిరూపించు మరో సంఘటన ఇదే కాలమునకు చెందినది. దేశ విభజన తరువాత క్లిష్ట పరిస్థితులు ఎదురైనవి. ఇస్లాం శత్రుత్వములో పట్టా పొందిన వారు విడిచిపెట్టేవారు కాదు. కేవలము అహ్మదియ్యత్ శత్రుత్వము వలన చి॥ గౌ॥ మియా నాసిర్ అహ్మద్ (రహ్మ), మిర్జా షరీఫ్ అహ్మద్ రజియల్లాహు అన్‌హును బంధించనైనది. వారు వ్యాకులతకు గురి కావడం సహజమైన విషయము. నా కుమారుడు, నా సోదరుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను నమ్మినందుకే బంధించబడినారను విషయములో వారు తృప్తి కలిగి యున్నారనుటలో సందేహము లేకుండెను. ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ధార్మిక నాయకులు. ధార్మిక మార్గములో పరీక్ష కూడ అనివార్యమే. ఇది ప్రవక్తృత్వ సాంప్రదాయము కూడ.

వేసవి రోజులలో, రబ్వా వేడి వాతావరణములో ఇషా సమయమున మేము రోజువారిగా వరండాలో కూర్చొనియుంటిమి. పై అంతస్తు అయినను వేడిలో తగ్గుదల లేకుండెను. రాత్రి భోజనము మేము కలిసే భుజించుచుంటిమి. అప్పుడు వారు వేడి ప్రతాపం, దాని వలన వ్యాకులతను వ్యక్తపరిచిరి. అనుకోకుండా నా నోట ఇట్లు వెలువడెను. 'మియా నాసిర్ గారు (హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ రహ్మహుల్లాహ్), మియా గారు (హజ్రత్ మిర్జా షరీఫ్ అహ్మద్ గారు రజియల్లాహు అన్‌హు) ఈ వేడిలో ఎలా యున్నారో ?అక్కడ (కారాగారములో) ఏ వసతులు యున్నాయో దేవునికే తెలుసు. సమాధానముగా వారిట్లనిరి. "అల్లాహ్ తఆలా వారిని కరుణించుగాక! వారి నేరము లేక పోవడమనే నేరములోనే బంధీలైరి. నా దేవునిపై నాకు పూర్తిగా నమ్మకము, విశ్వాసమున్నది. అతడు త్వరలోనే వారిని విడుదల చేయును."

ఆ తరువాత నేను చూచినదేమనగా వారి ముఖ రంగు మారిపోయినది. వారు ఇషా ప్రార్థన కొరకు నిలబడిరి. రోధనతో కూడిన ఆ దృశ్యమును నేను మరచిపోలేను. అప్పుడు నా కనులు చూచిన దాని స్థితిని వ్రాయలేను. ఆ రోధనలో బాధ, వ్యాకులత కూడ యుండెను. అందులో విశ్వాసము, సంపూర్ణ నమ్మక బహిర్గతము కూడ యుండెను. అందులో ప్రేమ, ఆప్యాయత స్థితులు కూడ యుండెను. ఇదే దృశ్యమును నేను తహజ్జుద్ సమయములో కూడ చూచినాను. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు దుఆలను గట్టి శబ్దముతో, ఎంతో నిరాడంబరత, రోధనతో యాచించుచుండిరి. వారి దుఆల రాత్రి మౌనములో ఎంత గట్టిగా యుండెననగా ఈ శబ్దమును మా ఇంటి చుట్టు ప్రక్కల పిల్లల గృహాలకు తప్పక చేరినది కావచ్చు.

పొద్దెక్కిన తరువాత తపాలా సమయము కాగానే అందినమొదటి

టెలిగ్రామ్ హజ్రత్ మయా గారు, చి॥ నాసిర్ అహ్మద్ గారు విడుదలైనారను శుభవార్తతో వచ్చెను. ఎంత తొందరగా నా దేవుడు దుఆ ఆమోద సంకేతమును చూపెను. అల్‌హందులిల్లాహ్."

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ బహాయిలను ఉద్దేశించి ఇట్లనిరి. "బహాయిల నాయకుడు పవిత్ర ఖుర్‌ఆన్‌ను రద్దు చేసినచో నాతో దుఆల ఆమోద పోటీలో పాల్గొనుటకు సిద్ధముగా యున్నచో మైదానములో రావచ్చును. ఈ పోటీలో అల్లాహ్ తఆలా నా దుఆను వినునని అల్లాహ్ తఆలా నిరూపించును. ఎందుకనగా నేను నిజమైన, సజీవమైన ఇస్లాం ధర్మమును పాటించుచున్నాను." (అల్‌ఫుర్ఖాన్ రబ్వా మార్చి 1968 పుట 2)

కాని నేటి వరకు బహాయి నాయకునికి మైదానములో వచ్చే ధైర్యము కలుగలేదు.

**హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబె రహ్మహుల్లాహు తఆలా దుఆల ఆమోద సంఘటనలు.**

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబె రహ్మహుల్లాహు తఆలా 20 జూలై 1986 ఖుత్బా జుమాలో దుఆ ఆమోద ఫలితముగా ఒక మిత్రునికి మహిమాన్వితముగా కనుల ఆరోగ్యమును ప్రస్తావించుచు ఇట్లనిరి.

"ఢాకాకు చెందిన ఒక అహ్మదీ తన అహ్మదియేతర మిత్రుని గురించి ఇట్లు వ్రాసిరి. నేను వరుసగా లిటరేచర్ ఇచ్చుచుంటిని. క్యాసెట్లు కూడ వినిపించుచుంటిని. తద్వారా వారి హృదయము మారిపోయినది. జమాఅత్ లిటరేచర్‌తో వారికి అనుబంధము ఏర్పడినది. వారు ఉత్సాహముతో లిటరేచర్ అడిగి చదవడం మొదలు పెట్టిరి. ఇంతలోనే వారి కనులకు ఒక రకమైన వ్యాధి సోకినది. మీ కంటి చూపు పోవునని వైద్యులు సూచించిరి. ప్రపంచ వ్యాప్త విద్యానుసారము మీ కంటి చూపును రక్షించుటకు మాకెలాంటి సాధనము లభించడం లేదనిరి. ఈ అహ్మదియేతరుని విషయము ప్రజలకు తెలియగా ఇంకా అహ్మదియ్య జమాఅత్ పుస్తకములు తెప్పించి చదువమని అనసాగిరి. అహ్మదియ్య జమాఅత్ పుస్తకములు చదివినందున నీ కనులలో నరకము ప్రవేశించి నీ చూపును నాశనము చేసినది. అందుకు శిక్షగా నీకిది లభిస్తున్నది. వారీ విషయమును ఎంతో వ్యాకులతతో తన అహ్మదీ మిత్రునితో చేసెను. వారిట్లు సమాధానమిచ్చిరి. నీవు పూర్తి సంతృప్తితో యుండుము. నీవు కూడ దుఆ చేయుము, నేను కూడ దుఆ చేయుదును. మా ఇమామ్‌నకు కూడ దుఆ కొరకు వ్రాయుదును. అప్పుడు అల్లాహ్ తఆలా ఎలా శుభము కలిగించునో చూడుము. ఈ సంఘటన తరువాత కొన్ని రోజులలో వారి కనుల స్థితి మారిపోవడం మొదలైనది. చూస్తుండగానే పూర్తి చూపు తిరిగి వచ్చినది. రెండవ సారి వారు పరీక్ష నిమిత్తం వైద్యుల వద్దకు వెళ్లగా ఆ భయంకర వ్యాధి లక్షణము అసలు కనిపించడం లేదని అనిరి."

(జమీమా మాస పత్రిక ఖాలిద్ రబ్వా జూలై 1987)

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబె రహ్మహుల్లాహు తఆలా 25 జూలై 1986 ఖుత్బా జుమాలో ఇట్లనిరి.

"ఈరాన్ నుండి డా॥ ఫాతిమతుజ్జుహ్‌రా ఇట్లు వ్రాసిరి. నా ఏకైక కుమారుని కాలు బలహీనత వలన వ్యాధికి గురయ్యెను. రోజు రోజు స్థితి పడిపోయినది. తుదకు అతడు కుంటుకుంటూ నడవడం మొదలు పెట్టెను. వ్యాధుల నిపుణులకు చూపించబడెను. కాని నిర్ధారణ కాలేదు. వారు అతని ఆరోగ్యము గురించి నిరాశను వ్యక్తపరచిరి. నాకు అనుకోకుండా దుఆ గురించి ఆలోచన వచ్చెను. ఈ ఆలోచనతో నేను దుఆ చేసినాను. దుఆ కొరకు మీకు కూడ ఉత్తరము వ్రాసినాను. అల్లాహ్ తఆలా గొప్పతనము! వైద్యులు చికిత్స లేదని చెప్పిన రోగి అదే రోజు నుండి ఆరోగ్యము పొందడం ప్రారంభమయ్యెను. వైద్యులకు ఇతని వ్యాధి గురించి ఏమియును తెలియకపోయినందున వారు చికిత్స చేయలేక పోయిరి. ఆ రోజు నుండి చూస్తుండగానే చికిత్స చేయకున్నను మెరుగు కావడం మొదలైనది. ఈ ఉత్తరము వ్రాయుచున్న సమయమున అతడు పూర్తిగా ఆరోగ్యముగా యున్నాడు."(జమీమా మాస పత్రిక ఖాలిద్ రబ్వా జూలై 1987)

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబె రహ్మహుల్లాహు తఆలా తమ ఒక ఉపన్యాసములో దుఆ ఆమోదమునకు చెందిన అత్యంత విశ్వాస భరిత, స్ఫూర్తిదాయక, మహిమాన్విత సంకేతము గల సంఘటనను ఇట్లు ప్రస్తావించిరి.

"ఘానాకు నేను చేరినప్పుడు క్రైస్తవ ధర్మమునకు చెందిన అక్కడి ఒక చీఫ్ నానా ఏజేఫో గారు మొదటి రాత్రి నన్ను కలవడానికి వచ్చిరి. నమాజ్ తరువాత సమావేశములో నేను ప్రత్యక్షముగా మీ చేతిపై బైఅత్ చేయాలని కోరిరి. నేను మురబ్బి గారితో కారణము అడగగా వారు వినిపించిన విషయము నేను మీకు తెలిపెదను. వీరొక ప్రత్యేకమైన అగ్ని పూజ చేసే కుటుంబమునకు చెందినవారు. వీరిలో చాలా ఆచారాములు, ఘోర అనుమానములు యున్నవి. వీరి భార్య గర్భము ప్రతి సారి వృధా అయ్యేది. ఎప్పుడు కూడ గుడువు పూర్తి అయ్యేది కాదు. ఈ బాధను వారు క్రైస్తవ పాద్రీలకు చెప్పిరి. మంత్ర తంత్రము చేయువారి వద్దకు పోయిరి. కాని ఫలితము దక్కలేదు. ఒక సారి ఇట్లనిరి. నేను క్రైస్తవుడను. కాని దుఆల పరంగా క్రైస్తవ మతం మీద నమ్మకం సడలిపోయినది. మీరు దుఆ చేయుదురు, దేవుడు ఆమోదిస్తాడని మీ గురించి నేను విన్నాను. మీ ఇమామ్ గారికి ఇదంతా వ్రాసి పంపి, మేము ఆపదలో చిక్కుకున్నాము, ఆమె కొరకు దుఆ చేయగలరని తెలుపగలరు. వారు వారి దుఆ ఉత్తరము నాకు తెలిపినారు. ఇలా ఎందుకు జరిగినదో నాకు తెలియదు. మీకు బాలుడు కలుగునని నేను వారికి సమాధానము వ్రాసినాను. చాలా అందమైన, సుదీర్ఘ ఆయువు పొందు బాలుడు పుట్టును. అనంతరం భార్య గర్భము దాల్చినప్పుడు బాలుడే కాదు భార్య కూడ మరణించునని వైద్యులు చెప్పిరి. బాలుడు ఇప్పుడు యున్న స్థితి వలన మీ భార్య ప్రాణానికే ముప్పు యున్నది. కనుక ఈ గర్భము వృధా చేయమని అనిరి. ఇది అసంభవం. అహ్మదియ్య జమాఅత్ ఇమామ్ ఉత్తరము వచ్చినది. నా భార్యకు ఎలాంటి నష్టము కలుగదు. నా కుమారునికి కూడ ఎలాంటి నష్టము జరగదు. వారు ప్రతి వారం వచ్చి దుఆ కొరకు గుర్తు చేయించేవారు. ఈ విధముగా అల్లాహ్ తఆలా వారికి అందమైన, ఆరోగ్యకరమైన బాలున్ని ప్రసాదించెను. వారి భార్య కూడ మంచి ఆరోగ్యముతో యున్నారు. నాకు గుర్తున్నంత వరకు వారికెలాంటి బాధ కలుగలేదు. వారి టెలిగ్రామ్ ఇక్కడికి ఇట్లు వచ్చెను. --- అనగా దేవుడు నాకు గంతులు వేయుచున్న బాలున్ని పుట్టించెను. నా హస్తము పైన బైఅత్ చేయాలని వారు కోరుచుండిరి. అందుకే ఆలస్యము చేసిరి."

(జమీమా మాసపత్రిక ఖాలిద్ రబ్వా 1988)

**హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా దుఆ ఆమోద విశ్వాసపూరిత సంఘటనలు**

మనము పవిత్రమైన 5వ ఖిలాఫత్ కాలములో నుండి జరుగుచున్నందున ఇది అల్లాహ్ తఆలా శుభము, ఉపకారము మాత్రమే. వారి ఉద్రేకపూరితమైన నాయకత్వములో అహ్మదియ్య బృందము విద్యుత్తు వేగముతో మైదానము తరువాత మైదానమును దాటుచు, గొప్ప గొప్ప లక్ష్యములను దాటుచుపోవుచున్నట్లు మనము స్వయముగా దర్శించుచున్నాము. వారితో దైవ వాగ్దానము --- యున్నది. అనగా ఓ మస్రూర్ నేను నీ వెంట యున్నాను. దేవుడు వారి వెంట యుండడమే అల్లాహ్ తఆలా అసాధారణ రీతిలో వారి బాధాతప్త, దుఃఖకర దుఆలను ఆమోదించుచున్నాడని తెలియుటకు సరిపడ నిదర్శనము. ఇందుకు అహ్మదియ్య జమాఅత్ మొత్తం సాక్ష్యముగా యున్నది. హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖిలాఫత్ ఆరంభము నుండే జమాఅత్ సభ్యులకు దుఆల వైపు సూచించుచున్నారని బాలునికి, వృద్ధునికి, యువకునికి తెలుసు.

నేడు అహ్మదియ్య జమాఅత్ ప్రతి సభ్యుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ పదముల సత్యమునకు సాక్షి. దైవ సాక్ష్యము! నేడు మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఖలీఫాకు సహాయముగా మరొక నాలుక మాట్లాడుచుండగా మనము స్వయముగా మన కనులతో చూచితిమి. తమ చెవులతో వింటిమి. ఖలీఫతుల్ మసీహ్ చేతుల శక్తికి మరొక హస్తము నడుచుచుండగా ప్రపంచము మొత్తం చూచుచున్నది. ప్రపంచములోని పెద్ద పెద్ద పార్లమెంట్ భవనములు ఈ పవిత్ర ఉనికి వెనుక దేవుని హస్తమున్నదని, దేవుని ద్వారా సహాయము పొందుచున్నారని సాక్ష్యమిచ్చుచున్నవి.

కావున అల్లాహ్ తఆలా మనందరికి ఖిలాఫత్‌తో అనుసంధానమై జీవితాన్ని కొనసాగించుటకు అనుగ్రహించుగాక! ఆమీన్.





ఇంగ్లాండ్‌కు చెందిన మస్జిద్ దారున్సలాము,
దక్షిణ ప్రాంగణపు ఒక మనోహరమైన దృశ్యం.

దివి: ఫిబ్రవరి 23, 2020 నాడు హుజూర్ అన్వర్
మస్జిద్ దారున్సలామును ప్రారంభిస్తున్న దృశ్యం.





మస్జిద్ దారున్సలాము దక్షిణ ప్రాంగణమును ప్రారంభిస్తున్న సందర్భములో సయ్యదినా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్
మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అతిథులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న దృశ్యం.





మస్జిద్ దారున్సలాము దక్షిణ ప్రాంగణము ప్రారంభోత్సవ సందర్భమున వివిధ మతాల ప్రముఖులు హుజూర్ అన్వర్ అయ్యద
హుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారితో మర్యాద పూర్వకముగా భేటి అయ్యి హుజూర్‌ను సత్కరిస్తున్న దృశ్యం.






దివి: డిసెంబర్ 22, 2019 నాడు మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య ఇంగ్లాండ్ ఏర్పాటు చేసిన
ఖాయిదీన్ ఫోరమ్ సమావేశమును ఉద్దేశించి హుజూర్ అన్వర్ ప్రసంగిస్తున్న దృశ్యం.

بسم الله الرحمن الرحيم
نحمده و نصلی علی رسوله الکریم
وعلی عبده المسیح الموعود
خدا کے فضل اور رحم کے ساتھ
ھو الناصر

ఇస్లామాబాద్, ఇంగ్లాండ్
MA 30-11-2020

నేడు ప్రపంచమంతయు స్వర్థపరంగా మరిపోయింది. మతాచారాల నుండి దూరంగా వెళ్ళి తన సృష్టికర్తను పూర్తిగా మరిచి పోయింది. ఈ పరిస్థితులలో ప్రతి అహ్మదీయుడు అల్లాహ్ ఉనికికి చెందిన ఆధారాలను నేర్చుకోవాలి. అంతేగాక అల్లాహ్‌తో అనుబంధాన్ని పెంచుకోవాలి. జీవనాధరమైన ఈ నగ్న సత్యాన్ని ప్రపంచ మంతటికి తెలియఁజేయాలి. అల్లాహ్ తాలా మీ అందరికి ఇందుకు అవకాశంను కల్పించుగాకా! ఆమీన్.

## సందేశము హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్

ప్రియమైన బదర్ వార పత్రిక పాఠకులందరికి....

అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహివబర కాతుహు.

బదర్ వార పత్రిక "అల్లాహ్ ఉనికి" అనే శీర్షికతో ఒక ప్రత్యేక సంచికను ప్రచురించు భాగ్యమును పొందుతున్న విషయాన్ని తెలుసుకొని నేను చాలా ఆనందిస్తున్నాను. ఈ ప్రచురణను అల్లాహ్ తాలా అన్ని విధాలుగా శుభదాయకము చేయుగాకా! (ఆమీన్).

ఆ శుభ సందర్భమును పురస్కరించుకొని ఒక సందేశమును పంపగలరని నాతో మనవి చేసుకున్నారు. కావున నా సందేశమేమనగా,హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను విశ్వసించు భాగ్యమును అల్లాహ్ తాలా మనకు కల్పించినందున మనం ఎంతో అదృష్టవంతులము.హుజూర్(అ)తమ రచనలలో తమ సత్యత కొరకు అల్లాహ్ తాలా బహిర్గతము చేసిన సంకేతాలు, నిదర్శనాల ద్వారా అల్లాహ్ ఉనికిని నిరూపించి చూపారు. హుజూర్ (అ) తమ రచన " కిస్తియే నూహ్"లో అల్లాహ్‌ను గూర్చి ఈ విధముగా తెలిపారు:

"మన దైవమే మన స్వర్గం. మన సర్వానందములు మన దేవునిలోనే ఉన్నాయి. ఎందుకనగా మేము అతడిని చూశాము. అన్ని సౌందర్యములను మేము అతనిలో పొందాము.......... ఓ నిర్భాగ్యులారా! ఈ చెలిమ వైపు పరుగిడుము. ఇది మీ సేద తీర్చును. ఇది జీవితాన్నిచ్చు చెలిమ. ఇదియే మిమ్ము కాపాడును. నేను ఏమి చేయాలి?, ఏ విధముగా ఈ శుభవార్తను నేను వారి హృదయాలకు హత్తుకునేలా చేయాలి?. మీకంటూ ఒక దేవుడు ఉన్నాడని నేను ఏ విధముగా నలువీధులలో చాటింపు వేయాలి?. ఫలితముగా ప్రజలు ఆలకించెదరు. నేను ఏ మందుతో వారి చెవులకు చికిత్స చేయాలి?, తద్వారా వారి చెవులు ఆలకించుటకు తెరుచుకొనును."

(కిస్తియే నూహ్, రుహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 21-22).

మన జమాఅత్ లిటరేచర్‌లలో "అల్లాహ్ ఉనికి" శీర్షికపై అమితమైన వ్యాసాలు గలవు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు గారు కూడ "అల్లాహ్ ఉనికి " అనే శీర్షికతో ఒక పుస్తకాన్ని ప్రచురించారు. అదే విధముగా " అల్లాహ్ ఉనికికి పది నిదర్శనాలు" అనే శీర్షికతో మరొక పుస్తకాన్ని వారు (రజి) ప్రచురించారు. వాటిలో నుండి సంక్షిప్తముగా నేను మీ ముందు కొన్ని విషయాలను ప్రస్తావించెదను.

వారు (రజి) ఇలా తెల్పుచున్నారు: మానవుడు వివిధ వస్తువులను జ్ఞానేంద్రియాల ద్వారా వివిధ రకాలుగా గుర్తు పడుతుంటాడు. కొన్నింటిని చూపులతో, కొన్నింటిని పట్టుకొని, కొన్నింటిని వాసన, కొన్నింటిని రుచి, కొన్నింటిని వినికిడి ద్వారా తెలుసుకుంటాడు. ఇవియేగాకా మరి కొన్ని ప్రత్యక్షముగా ఈ ఐదు జ్ఞానేంద్రియాల పరిదిలోకి రానివి కూడ గలవు.వాటిని గూర్చి తెలుసుకోవడానికి ఇతర మార్గాలు గలవు.ఉదా॥ విజ్ఞత, వివేకం, మేధస్సు మొ॥నవి. ప్రపంచీకులలో ఎవరు కూడ వీ టిని తిరస్కరించలేరు. కాని ఎవరైన విజ్ఞతను కన్నులతో చూశారా?, వాసన చూశారా?, పట్టుకున్నారా?.

అల్లాహ్ తాలా చాలా సూక్ష్మవంతుడు. అతడు కనిపిస్తాడు, కాని అతడిని చూ సే అర్హత గల కన్నులు ఉండాలి. ఆc ఒకవేళ అతడిని చూడాలని ఎవరైన కోరికను కల్గి యున్నచో అతడు తన శక్తి సామర్థ్యముల ద్వారా ఈ ప్రపంచంలో కనిపిస్తున్నాడు. గోప్యముగా ఉన్నప్పటికి అందరికన్న ఎక్కువగా అతడు అందరి ముందు ప్రతక్ష్యముగా ఉన్నాడు. పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు: لَا تُدْرِكُهُ الْأَبْصَارُ وَهُوَ يُدْرِكُ الْأَبْصَارَ وَهُوَ اللَّطِيفُ الْخَبِيرُ (అనామ్: 104). అనగా కన్నులు అతడిని పొందలేవు, కాని అతడు స్వయముగా కన్నుల వరకు వచ్చును. అతడు సూక్ష్మదృష్టి గలవాడు,జాగరూకుడు.

ధార్మిక ప్రపంచంలో ఈ క్రింది సిద్ధాంతంను విశ్వసించడం కూడ అల్లాహ్ ఉనికికి మరొక ఆధారంగా చెప్పుకోవచ్చును. ఈ క్రమంలో మనకు కనిపించు సదేమనగా, సత్యము, సత్కార్యములను స్థిరపర్చుట కొరకు ఎందరో అవతార పురుషులు అవతరించారు. వారందరు తమ ఆచరణల ద్వారా ఈ ప్రపంచంలో తమ కంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్నారు. వారందరు ముక్త కంఠం తో ఈ ప్రపంచానికి ఒక సృష్టికర్త ఉన్నాడు, అతనిని వివిధ భాషలలో అల్లాహ్, దేవుడు, పరమేశ్వరుడు అనే పేర్లతో పిలుస్తారు అని సాక్ష్యానిచ్చారు. ఈ క్రమంలోనే భారతదేశంలో శ్రీరామ చంద్రుడు(అ),శ్రీ కృష్ణుడు(అ),ఈరాన్‌లో జర్తిష్ట్(అ),ఈజిప్ట్‌లో హజ్రత్ మూసా (అ), నాసిరాలో హజ్రత్ ఏసుక్రిస్తు(అ),పంజాబ్ రాష్ట్రములో హజ్రత్ బాబానానక్ (రహ్మ) వంటి ఎందరో సత్పుర్షులు అవతార పురుషులు అవతరించారు. చివరికి